సూర్య
18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 133

బుధవారం | 5 మార్చి 2025 | విజయవాడ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం శుద్ధ. షష్టి సా.5.48, భరణి ఉ.7.22, వర్జ్యం సా.6.37 నుంచి 8.07 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.48 నుంచి 12.34 వరకు

## ఆస్ట్రేలియాపై గ్రాండ్ విక్టరీ
# ఫైనల్‌కు టీమిండియా




- నాలుగు వికెట్ల తేడాతో విజయం ● టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఆసిస్
- 49.3 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 264 పరుగులు
- చక చకా వికెట్లు తీసిన భారత బౌలర్లు

7లో

## ట్రంప్ రష్యా గూఢచారి
# క్రస్నోవ్...?




- ప్రచారంలోకి వస్తున్న కుట్రకోణాలు..! ● రష్యాతో ఉక్రెయిన్ శాంతి ఒప్పందం చేసుకొనేలా ఒత్తిడి ● అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై పుతిన్ ఏజెంట్ అంటూ కథనాలు

6లో

## భారత పారిశ్రామిక వృద్ధికి
# ఎంఎస్ఎంఈ రంగం వెన్నెముక

- ప్రపంచం ప్రస్తుతం రాజకీయ అనిశ్చితిని ఎదుర్కొంటోంది ● 10 ఏళ్లలో సంస్కరణలు, ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకత, సమ్మిళిత వృద్ధికి నిబద్ధత
- స్థిరత్వం మరియు సంస్కరణల హామీ పరిశ్రమలో కొత్త విశ్వాసం ● బడ్జెట్ అనంతర వెబినార్లను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్సులో ప్రసంగించిన ప్రధానమంత్రి మోడీ




6లో

## రాష్ట్రాల వైఫల్యం వల్లే పెరిగిన
# ఔషధ ధరలు



అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీం ఆగ్రహం వ్యక్తంచేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే ప్రైవేటు ఆస్పత్రులకు ప్రోత్సాహకంగా మారిందని వ్యాఖ్యానించింది.

6లో

- సామాన్యులకు అందుబాటులో లేకుండాపోయాయి
- రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే ప్రైవేటు ఆస్పత్రులకు ప్రోత్సాహకం
- తమ ఫార్మసీల నుంచే ఔషధాలు కొనుగోలు చేయాలని వత్తిళ్లు
- సొంత బంధుగణంకు సంబంధించిన మందులే అమ్మకాలు
- తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసిన సుప్రీంకోర్టు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



- 96 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 36 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ ● 2.7 శాతం పతనమైన బజాజ్ ఫిన్ సర్వ్ షేరు విలువ

5లో

## ఉక్రెయిన్ తర్వాత ఐరోపానే



- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సరికొత్త వ్యూహం ● లాటిన్ అమెరికా దేశాలతో కూటమి ఏర్పాటుకు సన్నాహాలు
- ఈ నేపథ్యంలో ఐరోపాకు దూరంగా జరుగుతున్నారని ప్రచారం

6లో

## రక్షణ బడ్జెట్‌ను భారీగా పెంచనున్న చైనా..!

- గతేడాది 232 బిలియన్ డాలర్ల మేర రక్షణ బడ్జెట్ ప్రకటన ● ఈ సారి మరింత పెంచే ఆలోచన

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రూ. 1,891 కోట్ల బకాయిలు
# చెల్లించండి

- సీఎంఆర్ డెలివరి సమయం పొడిగించండి ● కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి

భారత ఆహార సంస్థకు (ఎఫ్సీఐ) 2014-15 ఖరీఫ్ కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పెట్టిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



3లో



## ఈవీఎం అయినా ... బ్యాలెట్ అయినా
# గెలుపు కూటమిదే

- ఈ విజయం ఒక చరిత్ర, ఇంతటి విజయాన్ని అందించిన గ్రాడ్యుయేట్లకు ధన్యవాదాలు ● గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలిపే దమ్ము, ధైర్యం కూడా వైసీపీకి లేవు ● టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్

బ్యాలెట్ అయినా గెలుపు కూటమిదే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘన విజయం నేపథ్యంలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో మంత్రి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే
# పరిష్కరిస్తాం

- హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజా సమస్యలపై ప్రత్యేక ఫోకస్ ● 7 మండలాల్లో వ్యక్తిగత సమస్యలు, గ్రామాల సమస్యల పై తక్షణ పరిష్కారానికి చొరవ ● సమస్యల పరిష్కారానికి క్యాంప్ ఆఫీస్ వేదికగా రోజంతా వినతుల స్వీకరణ
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండి ● సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు సేకరించండి ● మంత్రి పొన్నం ప్రభాకర్



3లో

## అంతా ఇంతే!




విపక్షానికి మళ్లీ ఝలక్ ఇచ్చాం సార్

## జీరో వేస్ట్ వాతావరణంలో
# ఆంధ్రప్రదేశ్



2లో

- మూడు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ సదస్సులో మంత్రితో పాటు అధికారులు ● వివిధ దేశాలలోని వేస్ట్ మేనేజ్ మెంట్ చర్యలను పరిశీలించిన బృందం
- ఆసియా పసిఫిక్ రీజనల్ త్రీ ఆర్ సర్కులర్ ఎకానమీ ఫోరంలో మంత్రి నారాయణ

## వచ్చే బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి
# 20 వేల కోట్లు కేటాయించాలి

- బీసీ కార్పొరేషన్‌కు సబ్సిడీ రుణాల కోసం 4000 కోట్లు కేటాయించాలి ● ఎంబీసీ కార్పొరేషన్‌కు 2000 కోట్లు కేటాయించాలి ● విదేశీ విద్య కోసం 60 నుండి 300 కోట్ల రూపాయలు ● హాస్టల్లో స్థితిగతులను మార్చాలి ● సొంతభవనాలు నిర్మించాలి
- విద్యార్థులకు రుచి, సూచితో కూడిన అవకాశాలు కల్పించాలి ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య సీఎం రేవంత్ రెడ్డికి లేఖ

రాబోయే బడ్జెట్ సమావేశాలలో తెలంగాణ రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి 20వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృాఎష్ణయ్య సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. బీసీలకు ఈ క్రింది పద్దులకు బడ్జెటు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఈ క్రింది బడ్జెట్ ప్రతిపాదనలు తమ దృావష్టికి తీసుకువస్తున్నాం. పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు.



3లో

## పురాతన దేవాలయాలు
# పునరుద్ధరించాలి

- సమ్మక్క సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలకు సరియైన ఏర్పాట్లు చేయాలి ● శాశ్వత ప్రాతిపదికన పనులు మొదలు పెట్టండి ● టైగర్ రిజర్వ్ ప్రాంతాలకు దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించాలి ● గిరిజన రైతులు, అటవీశాఖ, ఉద్యాన శాఖల అధికారుల మధ్య సమన్వయానికి సంబంధిత శాఖలతో సమావేశం ● ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండా సురేఖ

సమ్మక్క, సారలమ్మ జాతర గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండ సురేఖ అధికారులకు సూచించారు.



3లో



# సమన్వయంతో మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల ఎనిమిదో తేదీన ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని మంత్రులు ఎస్.సవిత, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరు కాబోతున్న నేపథ్యంలో క్రమశిక్షణతో పకడ్బందీగా మహిళా దినోత్సవం నిర్వహించాలని స్పష్టం చేశారు. వెలగపూడిలో రాష్ట్ర సచివాలయంలో పది శాఖలకు చెందని అధికారులతో మంత్రులు మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. స్త్రీ, శిశు, గిరిజన, బీసీ, చేనేత, హోం శాఖ తదితర శాఖలకు చెందిన డైరెక్టర్లు, ఇతర అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మందిపైకి మహిళలకు టైలరింగ్ లో శిక్షణ అందజేసి, కుట్టుమిషన్లు అందజేయాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక అభ్యున్నతికి ఈవెంట్ మేనేజ్ మెంట్ యూనిట్లు ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని కూడా సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన స్టాళ్లు ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాలు, హస్తకళలకు సంబంధించిన స్టాళ్లు కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేయాలని, వారికి సీఎం చేతుల మీదుగా యూనిట్లు మంజూరుకు సంబంధించిన మంజూరు పత్రాలు పంపిణీ చేయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

## నెలలో కనీసం రెండు సార్లు ఆర్థిక
# కమిటీలు సమావేశం కావాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శాసన సభా ఆర్థిక కమిటీలు నెలలో కనీసం రెండు సార్లు సమావేశం కావాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు. మంగళవారం రాష్ట్ర శాసన సభా భవనంలో శాసనసభ ప్రజాపద్దుల కమిటీ (పబ్లిక్ అకౌంట్స్ కమిటీ), శాసనసభ అంచనాల కమిటీ (ఎస్టిమేట్స్ కమిటీ) మరియు ప్రభుత్వ సంస్థల కమిటీ (పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ) ల ప్రాథమిక సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ కమిటీలు ఏర్పాటు చేయడంలో ఇప్పటికే చాలా ఆలస్యమైంది అన్నారు. కమిటీ మెంబర్లు చాలా చురుగ్గా ఉండాలని, తద్వారా అసెంబ్లీ ప్రొసీడింగ్స్ లో కానీ, అసెంబ్లీని నడిపించడం ఎంతో సులభౌమవుతుందన్నారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో బడ్జెట్ సమావేశాలు 60 రోజులు పాటు జరిగేవని, అవి అర్ధరాత్రి 12 గంటల వరకు కూడా జరిగేవన్నారు. అలాంటివి నేడు 15 రోజులకు తగ్గిందన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన అన్ని రాష్ట్రాల స్పీకర్ల సమావేశంలో పాల్గొన్నప్పుడు ఏ రాష్ట్రమైనా సరే అసెంబ్లీ సమావేశాలను సంవత్సరానికి కనీసం 60 రోజులపాటు జరపాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఇందుకు అన్ని రాష్ట్రాల సభాపతులు ఆమోదం తెలిపారన్నారు. కాబట్టి ఈ కమిటీలు నెలలో కనీసం రెండు సార్లు సమావేశాలు నిర్వహించుకోవాల న్నారు. ఏ ఉద్దేశంతో ఈ కమిటీలు ఏర్పాటు చేశారో ఆ లక్ష్యాల సాధనకు అనుగుణంగా సభ్యులందరూ సహకరించి సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి పబ్లిక్ ఆడిట్ జనరల్ వారి సలహాలు, సూచనలను కమిటీ సభ్యులు తప్పక పరిగణలోకి తీసుకోవాలన్నారు. తాము కూడా ఈ కమిటీలకు సంపూర్ణ సహకారాలను అందిస్తామన్నారు. డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ మూడు కమిటీలు ఎంతో ముఖ్యమైనవని, సంబంధించిన చైర్మన్లు, సభ్యులందరూ అర్థవంతంగా చర్చల్లో పాల్గొనాలని అన్నారు. అలాగే క్షేత్ర స్థాయి పర్యటనలు కూడా చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కమిటీలు తరచూ సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కమిటీల సమావేశాలను మినీ అసెంబ్లీలుగా భావించి పాల్గొనాలన్నారు. ఈ సమావేశాలు శాసనసభ సమావేశాలు అంత ముఖ్యమైనవిగా భావించాలన్నారు. ఈ సమావేశాలను గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్వహించి మంచి పేరును తీసుకురావాలన్నారు.

## ఈవీఎం అయినా ... బ్యాలెట్ అయినా
# గెలుపు కూటమిదే

- ఈ విజయం ఒక చరిత్ర, ఇంతటి విజయాన్ని అందించిన గ్రాడ్యుయేట్లకు ధన్యవాదాలు
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని నిలిపే దమ్ము, ధైర్యం కూడా వైసీపీకి లేవు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్

అమరావతిః ఈవీఎం అయినా.. బ్యాలెట్ అయినా గెలువు కూటమిదే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘన విజయం నేపథ్యంలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సంబరాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. 9 నెలల్లో అధికారంలోకి రావడమైనా, 9 నెలల్లో సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించినా ఒక్క టీడీపీకే సాధ్యం. 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత విశ్వ విఖ్యాత స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారిది. 9 నెలల్లో రాష్ట్రానికి అభివృద్ధి, సంక్షేమమేంటో చేసి చూపించిన పేదల నాయకుడు, మన ప్రియతమ నాయకుడు మన చంద్రన్న గారు. వేదికపై ఉన్న పెద్దలందరికీ నమస్కారాలు. ఈ విజయం ఒక చరిత్ర. పార్టీ ఆవిర్భావం తర్వాత మొదటి సారి ఐదుకు ఐదు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలకు గాను ఐదు ఎమ్మెల్సీలు టీడీపీ కైవసం చేసుకుంది. గౌరవ అధ్యక్షుల వారితో చర్చించినప్పుడు గెలువు కాదు.. భారీ మెజార్టీతో గెలిస్తేనే అదొక గెలుపని ఆనాడు చెప్పడం జరిగింది. కృష్ణా గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా 82వేల ఓట్ల మెజార్టీతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు గెలిచారు. తూర్పు – పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా 77,500 ఓట్ల భారీ మెజారిటీతో రాజశేఖర్ గారు విజయం సాధించారు. కౌన్సిల్ లో వులుల్లా మన ఎమ్మెల్సీలు పనిచేస్తున్నారు. మరో ఇద్దరు నాయకులు కౌన్సిల్ కు రాబోతుండటం చాలా ఆనందంగా ఉంది. ఇంతటి విజయాన్ని అందించిన గ్రాడ్యుయేట్లకు, గెలువు కోసం పనిచేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, జోనల్ కోఆర్డినేటర్లు, ప్రత్యేకంగా నాకు ప్రాణ సమానమైన కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు. ప్రజలు కొట్టిన దెబ్బకి వులివెందుల ఎమ్మెల్యే ఇంకా కోలుకోలేదు. ఆయనకు కొత్త పేరు పెట్టా. ఆయన ఒక రోజు ఎమ్మెల్యే. అసెంబ్లీ సమావేశాలు పెడితే ఒక్క రోజు మాత్రమే వస్తారు. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వకపోయినా అసెంబ్లీకి ఒక రోజు వచ్చి ప్రతిపక్ష హోదా కావాలని అడిగి బెంగుళూరు పారిపోతారు. అందుకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని పోటీకి పెడితే డిపాజిట్ రాదని, అందుకే అభ్యర్థిని నిలిపే దమ్ము, ధైర్యం లేక వెనక్కి వెళ్లారు. 2023 లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు గుర్తున్నాయా? అప్పుడు జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు గేమ్



ఛేంజర్ గా మారాయి. ఆ ఎన్నికలతో రాష్ట్ర ముఖ చిత్రం మారిపోయింది. పార్టీ ఆవిర్భావం తర్వాత మొదటిసారి 8 నెలల ముందే మనం అభ్యర్థులను ప్రకటించుకున్నాం. పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా రామ్ గోపాల్ రెడ్డి గారు, తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా శ్రీకాంత్ కంచర్ల గారు, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా వేపాడ చిరంజీవి రావు గారు... ఆ రోజు ఘన విజయం సాధించారు. ఆ ఎన్నికల దెబ్బకే వైసీపీకి దిమ్మతిరిగింది. ఆ రోజు నుంచే సీన్ రివర్స్ అయింది. కట్ చేస్తే 164 సీట్లతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఓ వైపు మోదీ మేనియా, మరోవైపు బాబు గారి బ్రాండ్, ఇంకోవైపు నాకు అన్న సమానులైన పవనన్న పవర్ దెబ్బకు వైకాపాకు దిమ్మతిరిగి దుకాణం బంద్ అయింది.

**దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది టీడీపీ**

అసలు దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్. వైసీపీ ఐదేళ్లలో చేయని సంక్షేమం మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి 9 నెలల్లో చేసి చూపించాం. చాలీచాలని రూ.200 పెన్షన్ ను ఐదురెట్లు చేసి వెయ్యి రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబు గారిది. వెయ్యిని రూ. 2000 చేసింది కూడా చంద్రబాబు గారే. ఇప్పుడు రూ.3000 పెన్షన్ ను రూ.4000 చేసిన ఘనత మన నాయకుడు చంద్రబాబు గారిది. దివ్యాంగుల పెన్షన్ రూ.3000 నుండి రూ.6000 చేశారు.

# అసలు మీ దిశకు చట్టబద్ధత ఉందా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ శాసనమండలిలో దిశాచట్టం, దిశా యాప్ పై అధికార ప్రతిపక్ష నేతల మధ్య మాటలు యుద్ధం జరిగింది. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గత (వైసీపీ ప్రభుత్వం హయాంలో) ఐదు సంవత్సరాల్లో దిశా యాప్‌ను మగవారితో కూడా బలవంతంగా ఫోన్‌లో ఎక్కించారని.. దిశా చట్టమంటూ చట్టబద్ధతలేని ఓ చట్టాన్ని తెచ్చారని తీవ్రస్థాయిలో విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ.. దిశా యాప్ ద్వారా ఎన్ని కేసులు నమోదయ్యాయో ఒకసారి లెక్కలు చూసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దిశా పోలీస్ స్టేషన్‌లను వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దిశా చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. దిశా యాప్ ఇప్పుడు ప్రభుత్వం వాడకపోతే దాని స్థానంలో కొత్త యాప్‌ని తీసుకొస్తున్నారా అని వరుదు కళ్యాణి ప్రశ్నించారు. దీనికి సమాధానం చెప్పిన అనిత దిశా యాప్ ద్వారా ఎంతమందికి రక్షణ కలిగిందో విపక్ష సభ్యులు చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు దిశా చట్టానికి చట్టబద్ధత ఉందా.. లేదా.. అనేది విపక్ష సభ్యులు చెప్పాలన్నారు. లేని చట్టాన్ని తీసుకొచ్చి మేం ఏదో చేశామ్ని గొప్పు చెప్పుకోవ్డం వైసీపీకి అల్వాటుగా మారిందంటూ మండిప్డారు.. దిశా యాప్ స్థానంలో శక్తి యాప్ తీసుకొస్తున్నామని హోంమంత్రి అనిత సభకు తెలిపారు. మహిళా దినోత్సవం రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ యాప్‌ను ప్రారంభిస్తున్నట్టు హోంమంత్రి తెలిపారు.

## వీసీల రాజీనామా లేఖల్లో
# బెదిరించినట్లు ఎక్కడా లేదు : లోకేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వీసీల రాజీనామా అంశంపై శాసనమండలిలో వాడివేడి చర్చ జరిగింది. వైసీపీ ఆరోపణలపై నిగ్గుతేల్చేందుకు ప్రివిలేజ్ కమిటీకి పంపాలని మంత్రి లోకేశ్.. స్పీకర్ ను కోరారు. వీసీల రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు అనే పదం ఎక్కడా లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వైసీపీ నియమించిన వీసీలకు బేసిక్ ఇంగ్లిష్ గ్రామర్ కూడా రాదని ఎద్దేవా చేశారు. వీసీల రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. రాజీనామా చేసిన ఒక వీసీ.. రాజారెడ్డి చెల్లెలి కోడలు. రాజీనామా చేసిన ప్రసాద్ రెడ్డి.. వైసీపీ కార్యకర్త. జగన్ పుట్టినరోజు వేడుకలు వర్సిటీలో చేసిన వ్యక్తి ఈ ప్రసాద్ రెడ్డి అని పేర్కొన్నారు. పార్టీ కోసం సర్వేలు చేయించిన ఘనత ఆనాటి వీసీలదని లోకేశ్ వ్యాఖ్యానించారు.

# నా బీసీలంటూ వారికి జగన్ శటగోపం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నా బీసీలు అంటూ గొప్పలు చెప్పిన వైఎస్ జగన్ ఐదేళ్లలో బీసీలకు ద్రోహం చేశారని మంత్రి సవిత ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 8 నెలల్లోనే రూ. 1977 కోట్లు స్వయం ఉపాధి పథకాలకే అమలు చేశామన్నారు. రూ. 200 కోట్లతో 1 లక్ష 2 వేల మందికి ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇస్తూ కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. బీసీల కోసం కార్పొరేషన్ల కింద సబ్సిడీపై రుణాలు అందిస్తున్నా మని, ఆదరణ పథకానికి రూ. వెయ్యి కోట్ల నిధులు కేటాయిస్తున్నామన్నారు. 26 జిల్లాల్లో బీసీ భవన్‌లు కట్టబోతున్నామని , బీసీ హాస్టళ్లు, గురుకులాలు మరమ్మతులు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

# ఏపీ గ్లోబల్ టూరిజం హబ్ : మంత్రి కందుల

- జర్మనీలో మంత్రి కందుల దుర్గేష్‌కు ఘన స్వాగతం పలికిన ఎన్ఆర్ఐలు, జనసైనికులు, వీరమహిళలు
- బెర్లిన్ మేయర్ కయ్ వేగ్నర్‌ని సత్కరించిన మంత్రి కందుల దుర్గేష్, ఏపీ టూరిజం ఎండీ ఆమ్రపాలి కాటా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జర్మనీలోని బెర్లిన్ ఎక్స్ పో సెంటర్ సిటీలో 4 మార్చి నుండి 6 మార్చి వరకు జరుగనున్న ఐటీబీ బెర్లిన్–2025 సదస్సు కు రాష్ట్ర ప్రభుత్వం తరవున ప్రతినిధిగా మంత్రి దుర్గేష్ వెళ్లారు. ఈ నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాటకు అక్కడి అధికార బృందం సాదర స్వాగతం పలికింది. అనంతరం బెర్లిన్ ఎక్స్ పో సెంటర్ సిటీలో ఐటీబీ–2025 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ జర్మనీలోని భారత రాయబారి హెచ్.ఈ అజిత్ గుప్తేతో కలిసి పాల్గొన్నారు. ఆ కార్యక్రమం తర్వాత బెర్లిన్ మేయర్ కయ్ వేగ్నర్ ని మంత్రి కందుల దుర్గేష్, ఏపీ టూరిజం ఎండీ ఆమ్రపాలి కాటా ఘనంగా సత్కరించారు.

ఏపీ పర్యాటక రంగానికి అంతర్జాతీయ పెట్టుబడులు తీసుకొచ్చేందుకు మంగళవారం ఉదయం బెర్లిన్ చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ అక్కడి జనసైనికులు, ప్రవాస భారతీయుల ఆత్మీయ స్వాగతంతో ఆనందం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా మార్చేందుకు తామంతా తోడుంటామని అక్కడి బృందం చెప్పడం గర్వంగా ఉందన్నారు. మార్చి 5,6వ తేదీల్లో మంత్రి కందుల దుర్గేష్ బెర్లిన్ వేదికగా ఏపీ పర్యాటక రంగంలో ఉన్న పెట్టుబడి అవకాశాలు, సుస్థిర, బాధ్యతాయుతమైన పర్యాటకం విధానాలు, టూరిజం కొత్త పాలసీ విధి విధానాలు, ఇన్వెస్టర్లకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, రాయితీల సహకారం, పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా తదితర విషయాలను వెల్లడించనున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే దిశగా మంత్రి కందుల దుర్గేష్ అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం జర్మనీ రాజధాని బెర్లిన్ చేరుకున్న మంత్రి దుర్గేష్ కు ఎన్ఆర్ఐలు, జనసైనికులు, వీరమహిళలు ఎయిర్ పోర్టులో ఘనస్వాగతం పలికారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి
# అభ్యర్థి ఘన విజయం



ఏలూరు, సూర్య బ్యూరో : తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం అవసరమైన కోటాకు మించి ఓట్లు సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. సోమ, మంగళ వారాల్లో స్థానిక సర్. సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎన్నికల పరిశీలకులు శ్రీధర్, రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్ అభ్యర్థులు వారి ఏజెంట్ల సమక్షంలో నిర్వహించారు. 28 టేబుళ్లపై సోమవారం ఉదయం 8.00 గంటల కు ప్రారంభించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటకు పూర్తయింది. ఈ ఎన్నికల్లో మొత్తం పోలైన 2,18,997 ఓట్ల లెక్కింపులో 19,789 చెల్లని ఓట్లు పోను మిగిలిన 1,99,208 వ్యాలీడ్ ఓట్లలో పేరా బత్తుల రాజశేఖరం కు 1,24,702 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో పోటీచేసిన పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులుకు 47,241 ఓట్లు, జి.వి. సుందర్ కు 16,183 ఓట్లు లభించాయి. మొత్తం 8 రౌండ్లలో 1,24,702 ఓట్లతో పేరాబత్తుల రాజశేఖరం సాధించారు. పేరాబత్తుల రాజశేఖరం డిటైల్ తొలి కౌంటింగ్ లోనే 1,24,702 ఓట్లు లభించడంతో ఎన్నికల కమీషన్ ఆమోదంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కు ధృవపత్రాన్ని అందజేశారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా ప్రశాంత వాతావరణంలో సాగేందుకు అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు,డిఎస్పీ శ్రావణ కుమార్ సమర్థవంతంగా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# జీరో వేస్ట్ వాతావరణంలో ఏపీ

- స్వచ్ఛాంధ్ర దిశగా అడుగులు
- మూడు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ సదస్సులో మంత్రితో పాటు అధికారులు
- వివిధ దేశాలలోని వేస్ట్ మేనేజ్ మెంట్ చర్యలను పరిశీలించిన బృందం
- ఆసియా పసిఫిక్ రీజినల్ త్రీ ఆర్ సర్క్యులర్ ఎకానమీ ఫోరంలో మంత్రి నారాయణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వచ్ఛభారత్ మిషన్ లక్ష్యంగా స్వచ్ఛాంధ్ర దిశగా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు మంత్రి నారాయణ..2047 నాటికి జీరో వేస్ట్ వాతావరణంలో నివసించేలా అవసరమైన లక్ష్యాలను పెట్టుకున్నామన్నారు...రాజస్థాన్ రాజధాని జైపూర్ లో జరుగుతున్న 12 వ ఆసియా పసిఫిక్ రీజినల్ త్రీ ఆర్ సర్క్యులర్ ఎకానమీ ఫోరం సదస్సులో మంత్రి నారాయణ పాల్గొన్నారు...మంత్రి తో పాటు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్,మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్,డైరెక్టర్ సంపత్ కుమార్,స్వచ్ఛాంధ్ర ఎండీ అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు...సమీకృత వ్యర్థాల నిర్వహణ,పర్యావరణ పరిరక్షణ,వాతావరణ సంస్కరణలపై మూడు రోజుల పాటు అంతర్జాతీయ సదస్సులో చర్చిస్తున్నారు...ఈ సదస్సుకు కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్,పలు దేశాల ప్రతినిధులు హాజరయ్యారు...కేంద్ర మంత్రితో కలిసి వివిధ దేశాల పెవిలియన్ లను మంత్రి ఆనారాయణ పరిశీలించారు...ఆ తర్వాత వ్యర్థాల నిర్వహణ,పర్యావరణ పరిరక్షణపైఏపీ విజన్ ను సదస్సులో వివరించారు మంత్రి. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధించాలనేది ఆంధ్రప్రదేశ్ లక్ష్యం అన్నారు మంత్రి...స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యంగా స్వచ్ఛాంధ్ర టార్గెట్ గా ముందుకెళ్తున్నామన్నారు...సీఎం చంద్రబాబు విడుదల చేసిన 2047 విజన్ డాక్యుమెంట్ లో స్వచ్ఛాంధ్ర అనేది కీలక భూమిక పోషిస్తుందన్నారు..పరిశుభ్రత,పర్యావరణ సమతుల్యత,సమగ్ర ఆర్థిక వ్యవస్థ స్వచ్ఛాంధ్ర లక్ష్యాలుగా పెట్టుకున్నామన్నారు.వేస్ట్ మేనేజ్ మెంట్,పొల్యూషన్ కంట్రోల్,వాతావరణ పరిస్థితులు సమతుల్యం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామన్నారు..దీంట్లో భాగంగా వ్యర్థాల నిర్వహణ ద్వారా ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి,బయో సీఎన్జీ ప్లాంట్స్ ఏర్పాటు,ద్రవ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ల ను నెలకొల్పుతున్నామన్నారు..2047 నాటికి జీరో వేస్ట్ క్లైమేట్ రెసిడెన్స్ సాధించేందుకు ఏపీ కట్టుబడి ఉందన్నారు మంత్రి నారాయణ.జాతీయ,అంతర్జాతీయ భాగస్వామ్యంతో వేస్ట్ వాల్యూ సొల్యూషన్స్,క్లైమేట్ అర్బన్ ప్లానింగ్ ద్వారా సమీకృత వృద్ధి సాధించేలా ముందుకెళ్తామన్నారు.అటు అమరావతి నిర్మాణంలో ఉత్తమ పద్ధతులతో ఆకట్టుకునేలా సర్క్యులర్ ఎకానమీ దిశగా సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.స్వచ్ఛాంధ్ర అనేది కేవలం పరిశుభ్రత మాత్రమే కాదని...భవిష్యత్తు తరాలకు నీరు,భూమిని పరిరక్షించాలనే ప్రతిజ్ఞతో పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సదస్సులో వివిధ దేశాలలో వేస్ట్ మేనేజ్ మెంట్ కోసం తీసుకుంటున్న చర్యలను మంత్రి అధికారులు పరిశీలించారు..ఆ తర్వాత జైపూర్ సమీపంలోని సేవాపుర గ్రామంలోని లెగసీ వేస్ట్ రెమెడియేషన్ ప్లాంట్ ను మంత్రి బృందం పరిశీలించింది...ప్రస్తుతం ఏపీలో 55 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ ఉంది...దీన్ని వివిధ పద్ధతుల ద్వారా తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది...రాజస్థాన్ లో ఉపయోగిస్తున్న టెక్నాలజీని లెగసీ వేస్ట్ మేనేజ్ మెంట్ కోసం ఉపయోగించుకునేందుకు అక్కడి విధానాన్ని మంత్రి బృందం పరిశీలించింది...నిన్న మొదటి రోజు సదస్సులో వ్యర్థాల నిర్వహణ,పర్యావరణ పరిరక్షణపై కేంద్రంతో కలిసి పనిచేసేందుకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ తో మున్సిపల్ శాఖ,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అధికారులు ఒప్పందం చేసుకున్నారు.

# విడుదల రజినీ అరెస్టుకు రంగం సిద్ధం?

- గవర్నర్ అనుమతి కోసం లేఖ రాసిన ప్రభుత్వం
- అప్పటి విజిలెన్స్ ఎస్పీపైనా ఫిర్యాదు
- విచారణ వేగవంతం చేసిన ఏసీబీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతీకార రాజకీయాలు, అరెస్టులు, జైళ్లు, బెయిళ్లతో రగిలి పోతున్న ఆంధ్రప్రదేశ్ లో ఈసారి వంతు గుంటూరు జిల్లా చిలకలూరిపేట వైసీపీ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి విడదల రజని కావొచ్చునంటున్నారు. బెదిరింపులు, అక్రమ వసూళ్ల కేసులో ఆమెను నిందితురాలిని చేసేలా ఫిర్యాదులు వస్తున్నాయి. ఆమెతో పాటు ఈ వ్యవహారంలో ఐపీఎస్ అధికారి పల్లె జాషువాపై కేసు పెట్టాలని ఓ స్టోన్ క్రషర్ ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.

పల్నాడు జిల్లా యడ్లపాడులోని శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్ యజమానులను బెదిరించి రూ.2.20 కోట్లు అక్రమంగా వసూలుచేశారన్న అభియోగాలతో వారిరువురిపై కేసు నమోదుకు రంగం సిద్ధమైంది. జాషువా పై విచారణ చేపట్టేందుకు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ ప్రకారం ఏసీబీ తాజాగా సీఎస్ అనుమతి తీసుకుంది. విడదల రజని పై విచారణకు అనుమతి కోసం గవర్నర్ కు లేఖ రాసింది. గవర్నర్ నుంచి అనుమతి రావడంతోనే కేసు నమోదు చేయవచ్చునని భావిస్తున్నారు.

**అసలేమిటీ కేసు..**

చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్ ఉంది. ఆమె ఆ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రివర్గంలో చేరినవుడు స్టోన్ క్రషర్ యజమానులను బెదిరించి, అక్రమ వసూళ్లకు పాల్పడ్డారన్నది ఫిర్యాదు.దీనిపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఇటీవల విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. మంత్రిగా ఉన్నప్పుడు రజనీ రూ.5 కోట్లు డిమాండు చేసి.. రూ.2.20 కోట్లు వసూలు చేశారని, అందులో రజనికి రూ.2 కోట్లు, జాషువాకు రూ.10 లక్షలు, రజని పీఏకు రూ.10 లక్షలు చెల్లించారని సమాచారం. విజిలెన్స్ విభాగం నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించింది. కేసు నమోదు కోసం అవసరమైన అనుమతుల్ని ఏసీబీ అధికారులు తీసుకుంటున్నారు. 2020 సెప్టెంబరు 4న విడదల రజని పీఏ రామకృష్ణ శ్రీ లక్ష్మీ బాలాజీ ఫోన్ క్రషర్ వద్దకు వెళ్లి ఎమ్మెల్యే పిలుస్తున్నారని యజమానులకు చెప్పారు. వారు ఆమెను కలిశారు. క్రషర్ కార్యకలాపాలు కొనసాగాలంటే పార్టీకి ఫండ్ ఇవ్వాలని అడిగారని, తక్షణమే ఇవ్వనందుకు గుంటూరు జిల్లా ఆర్వీఈవో (రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి)గా ఉన్న పల్లె జాషువా క్రషర్లో తనిఖీలు చేశారని, క్రషర్ లో అవకతవకలు ఉన్నాయని, రూ.50కోట్ల జరిమానా చెల్లించాలని యజమానులను బెదిరించారని స్టోన్ క్రషర్ యజమాన్యం ఫిర్యాదు చేసింది.

కొన్నాళ్ల తర్వాత జాషువా ఫోన్ చేసి విడదల రజిని చెప్పినట్లు చేస్తారా? లేదా రూ.50 కోట్ల జరిమానా విధించి... క్రషర్ సీజ్ చేసేయాలా? అని బెదిరించారు. జాషువా నుంచి ఒత్తిడి పెరగడంతో తప్పనిసరి పరిస్థితుల్లో స్టోన్ క్రషర్ యజమానులు డబ్బులు చెల్లించాల్సి వచ్చింది. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే క్రిమినల్ కేసులు పెడతామని, వ్యాపారం మూయించేస్తామని' హెచ్చరించినట్టు యాజమాన్యం ఆరోపించింది. ఈ విషయాన్నే విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ప్రభుత్వానికి నివేదించింది. దీని ఆధారంగానే ఇప్పుడు ఏసీబీ రంగంలోకి దిగింది.

**మరికొన్ని కేసుల్లోనూ రజనీ...**

ఆమెపై ఇప్పటికే పలువురు కేసులు పెట్టారు. 2019కి సంబంధించిన సోషల్ మీడియా పోస్ట్ ఆధారంగా పోలీసులు తనపై కేసు నమోదు చేశారని ఆమె వివరించారు. ఈ కేసు వ్యవహారంలో ముందస్తు బెయిల్ కోసం ఆమె ఏపీ హైకోర్టులో కేసు వేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కట్టు కథ అల్లి మళ్లీ తనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించాడంటూ ఆమె ఆరోపించారు. ఓ వడ్డీ వ్యాపారికి డబ్బులు ఎగ్గొట్టారనే ఆరోపణలను కూడా ఆమె ఎదుర్కొంటున్నారు.

## రంజాన్ మాసంలో ఉర్దూ
# పాఠశాలల పనివేళలు మార్పు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రంజాన్ మాసంలో రాష్ట్రంలోని ఉర్దూ పాఠశాలలకు పని వేళల మార్పు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ మేరకు అమరావతిలో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం గత నెలాఖరులోనే ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 3 తేదీ నుంచి 30 తేదీ వరకు ఉర్దూ విద్యాబోధన పాఠశాలల పని వేళలను మార్పు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు, తదితర సంస్థల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు మార్పు చేశామన్నారు. రాష్ట్రంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు,ఉర్దూ మీడియం సమాంతర విభాగం మరియు ఉర్దూ మీడియం డైట్ కళాశాలలకు పనివేళల్ల మార్పు వర్తిస్తుందని తెలిపారు. రంజాన్ మాసంలో ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులు మతపరమైన ఆచారాలు నిర్వహించుకోవడానికి ఒక గంట ముందుగా బయటకు వెళ్లేందుకు అనుమతించే నిర్ణయం మరియు ఉర్దూ పాఠశాలల పని వేళల మార్పు పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ముస్లిమ్ సమాజం మరియు తన తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.



# దేశంలో కార్పొరేట్ వ్యవస్థ రాజ్యమేలుతోంది

● ప్రభుత్వాన్ని, పాలకులను ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుంది ● కోటీశ్వరులు, సామాన్యులు ఒకే ట్యాక్స్ కడుతున్నారు.. ఈ విధానాలు మారాలి.. ● దేశంలో సామాన్యులకు, వారి నిర్ణయాలకు చోటు లేకుండా పోయింది ● మీనాక్షి నటరాజన్

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: ప్రజాస్వామ్యంలో ఎవరైనా తమ సమస్యల పైన ప్రభుత్వాలను, పాలకులను ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. ఇందుకోసం ప్రత్యేక అనుమతులు అవసరం లేదని తెలిపింది. పర్యావరణ, ఉద్యమకారురాలు మేధాపత్కర్ లాంటి వారు మూసీ నది పరివాహక ప్రాంతంలో పర్యటించడానికి వెళ్లారు.. అది గొప్ప విషయం.. ఉద్యమాల్లో నేను మీతో కలిసి పని చేస్తా అని ఆమె వెల్లడించింది. ప్రతి ఒక్కరికి ప్రశ్నలను లేవనితే హక్కులు ఉన్నాయన్నారు. ఇక, ప్రస్తుతం దేశంలో కార్పొరేట్ వ్యవస్థ రాజ్యమేలుతోంది అని కాంగ్రెస్ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఆరోపించింది. దేశంలో కోటీశ్వరులు, సామాన్యులు ఒకే టాక్స్ కడుతున్నారు.. అంబానీ, అదానీ, పాల పాకెట్ కొనుగోలు చేసే సామాన్యులు సమానంగా టాక్స్ లు కడుతున్నారు.. ఈ విధానాలు మారాలి అని పేర్కొన్నారు. అలాగే, దేశ ప్రజలు భారత్ మాతా జై అంటున్నారు కానీ.. సామాన్యులకు, వారి నిర్ణయాలకు చోటు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. కానీ, కేంద్ర ప్రభుత్వం కొందరు వ్యక్తుల నిర్ణయాల మేరకే పని చేస్తుంది.. ఆ విధానాలను మార్చాలని మీనాక్షి నటరాజన్ చెప్పుకొచ్చారు

# రూ. 1,891 కోట్ల బకాయిలు చెల్లించండి



● సీఎంఆర్ డెలివరి సమయం పొడిగించండి
● కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి

న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: భారత ఆహార సంస్థకు (ఎఫ్సీఐ) 2014-15 ఖరీఫ్ కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పెట్టిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం కలిశారు. నాడు అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రి దృష్టికి వారు తీసుకెళ్లారు. బకాయిలు పెట్టి పదేళ్లయినందున వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021, మే నుంచి 2022, మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్ నెలలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. 2021, జూన్ నుంచి 2022, ఏప్రిల్ వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఏ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని వారు కోరారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) గడువును నెల నెల రోజులు కాకుండా కనీసం నాలుగు నెలలు పొడిగించాలని, అప్పుడే సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని కేంద్ర మంత్రి జోషికి తెలియజేశారు.

4 వేల మెగావాట్ల మంజూరును పునరుద్ధరించండి...

తెలంగాణ రాష్ట్రానికి పీఎం కుసుమ్ కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుదుత్పత్తికి అనుమతులను పునరుద్ధరించాలని కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు గతంలో నాలుగు వేల మెగావాట్లకు అనుమతులు ఇచ్చిన కేంద్రం తర్వాత దానిని వెయ్యి మెగావాట్లకు కుదించిందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుదుత్పత్తిని తాము ప్రోత్సహిస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. పౌరసరఫరాల శాఖ బకాయిల విడుదల, 4 వేల మెగావాట్ల మంజూరు పునరుద్ధరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి మాణిక్రాజ్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# పురాతన దేవాలయాలు పునరుద్ధరించాలి

● సమ్మక్క, సారలమ్మ జాతర, గోదావరి పుష్కరాలకు సరియైన ఏర్పాట్లు చేయాలి ● శాశ్వత ప్రాతిపదికన పనులు మొదలు పెట్టండి
● ఎకో టూరిజం పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలి ● టైగర్ రిజర్వ్ ప్రాంతాలకు దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించాలి
● గిరిజన రైతులు, అటవీశాఖ, ఉద్యాన శాఖల అధికారుల మధ్య సమన్వయానికి సంబంధిత శాఖలతో సమావేశం
● సిఏంపిఏ పనులు పెద్ద ఎత్తున చేపట్టండి, ఉపాధి హామీ పథకాన్ని వినియోగించండి
● ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: సమ్మక్క, సారలమ్మ జాతర గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కొండ సురేఖ అధికారులకు సూచించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రీ బడ్జెట్ సమావేశంలో భాగంగా దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖల సమావేశం నిర్వహించారు. వందల కోట్ల రూపాయల తో చేపడుతున్న పనులు భవిష్యత్తులోనూ ఉపయోగపడేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలంటే ఇప్పటినుంచే అధికారులు అందుకు సంబంధించిన కసరత్తు ప్రారంభించాలని తెలిపారు. రాష్ట్రంలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలు ఉన్నందున దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం, మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అర్బన్ పార్కును అభివృద్ధి చేయడం ద్వారా ఐటీ ఉద్యోగులు వారాంతాల్లో సేద తీరేందుకు ఉపకరిస్తాయని తెలిపారు. టైగర్ రిజర్వ్ ప్రాంతాలు, అర్బన్ పార్కులు అభివృద్ధి చేసుకోవడం ద్వారా శాఖలకు ఆలయం సమకూరుతుందని తెలిపారు. పురాతన దేవాలయాలను పునరుద్ధరించే పనులను ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. దేవాలయాల ద్వారా ప్రజల్లో భక్తి భావన పెరుగుతుంది, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చేయూతగా ఉంటుందని తెలిపారు. ప్రజల్లో భక్తి భావన పెంపొందితే క్రమశిక్షణకు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ల రూపకల్పనపై మంత్రులు చర్చించారు. అటవీ హక్కు చట్టం ద్వారా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చాం వారు సాగు చేసుకుంటున్నా నేపథ్యంలో అటవీ శాఖ తో సమన్వయం లేకపోవడం మూలంగా కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నట్టు గుర్తించాం. గిరిజన రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు, వివిధ పంటల సాగుతో అటవీ విస్తీర్ణాన్ని పెంచుకోవడం, సోలార్ విద్యుత్ ద్వారా గిరిజన రైతులు పంపుసెట్ల వినియోగం వంటి కార్యక్రమాల పై చర్చించేందుకు కొద్దిరోజుల్లోనే అటవీ, గిరిజన, ఉద్యాన, వ్యవసాయ, ఇంధన శాఖల అధికారులతో ఒక సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. పనులు పెద్ద సంఖ్యలో చేపట్టి పచ్చదనాన్ని కాపాడాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకొని చెక్ డ్యాములు, ఇతర పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. హైదరాబాద్ మహానగరం తో పాటు పరిసరాల్లో 59 అర్బన్ పార్కులు ఉన్నాయి, ఒత్తిడిలో జీవించే నగర ప్రజలు ఉపశమనం పొందేందుకు వీటిని అభివృద్ధి చేయాలని.. అర్బన్ పార్క్ ల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలి, విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. చిన్న చిన్న మొక్కలు కాకుండా రెండున్నర అడుగుల ఎత్తుకు తగ్గకుండా ఉన్న మొక్కలను నాటడం ద్వారా ఎక్కువ సంఖ్యలో బతికే అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీం, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రమా అయ్యర్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

● హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజా సమస్యల పై ప్రత్యేక ఫోకస్ ● 7 మండలాల్లో వ్యక్తిగత సమస్యలు, గ్రామాల సమస్యల పై తక్షణ పరిష్కారానికి చొరవ ● సమస్యల పరిష్కారానికి క్యాంప్ ఆఫీస్ వేదికగా రోజంతా వినతుల స్వీకరణ ● ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండి ● సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు సేకరించండి ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: హుస్నాబాద్ నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా గెలిచిన తరువాత మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన మార్కు చూపుతున్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుండగా అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఒక రోజు మొత్తం మండలాల వారీగా ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి ఉన్న వ్యక్తిగత సమస్యలు ఆయా గ్రామాలు, మండలాల వారీగా ఉన్న సమస్యల పై హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వినతులు స్వీకరించారు. అక్కడే పలు అంశాలతో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. మరిన్ని సమస్యల పై పరిష్కారానికి మార్గాలు చూపుతూ తానున్నంటూ భరోసానిచ్చారు. ప్రధానంగా సమస్యల్లో తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చదువుకున్న యువకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. విద్య ,వైద్యం,ఉపాధి కల్పన, సాగునీరు అందించడమే తమ ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి రేపు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే గతంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ద్వారా 5 వేల మంది నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించారు. దాంతో పాటు వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపారు. వేసవి కాలం ప్రారంభమైందని గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అటు అధికారులకు ఇటు గ్రామశాఖ అధ్యక్షులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న పార్టీ ముఖ్య నేతలకు పలు అంశాల పై సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య అన్న తమ దృష్టికి తీసుకురావాలని తమ కార్యాలయంలో నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతుందని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని , గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా జరుగుతుందని త్వరలోనే ఈ ప్రాజెక్టు ల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఇంకా గ్రామాల్లో రోడ్లు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. పలు గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీభవనాలు , కమ్యూనిటీ హాల్ లు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మంత్రి వద్దకు తీసుకొచ్చారు. గ్రామాల్లో పాత కొత్త నేతలు సమన్వయం చేసుకొని పని చేయాలని పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ మంచి అవకాశాలు వస్తాయని సూచించారు. గ్రామాల్లో ప్రజల చేత నేతలు మంచి పేరు తెచ్చుకోవాలని, గ్రామాల్లో పార్టీ మరింత బలోపేతం దిశగా తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా అన్ని మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు పని చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్,సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ అమలు చేస్తున్నామని గ్రామాల్లో ఇవి రాని వారు వెంటనే అధికారుల వద్ద పిర్యాదు చేయాలని సూచించారు. ఇందుకు పార్టీ నేతలు వారికి అండగా ఉండాలన్నారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని ఇంకా ఎవరికైనా రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి కాకపోతే వెంటనే వ్యవసాయ అధికారులను కలిసి వివరాలు ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని ఇల్లు లేని వారికే మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తున్నామని ఎన్నికల కోడ్ అయిపోయిన తరవాత కొత్త రేషన్ కార్డులు వస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే భూమి లేని ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల అయ్యాయని ఎవరికైనా భూమిలేని ఉపాధి కూలీలకు డబ్బులు జమ కాకపోతే తెలిపాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎవరెంతో వారికంత న్యాయం చేయడానికి కుల గణన చేశామని ఈనెల 6 న జరిగే కేబినెట్ లో 42 శాతం రిజర్వేషన్ ల చట్టబద్ధత పై కేబినెట్ ఆమోదించుకుంటుందని తెలిపారు.

# మొదటి విడతలో మండల మహిళా సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయింపు

● ఒక్కో బస్సు విలువ రూ.36 లక్షలు ● ఒక్కో మండల సమఖ్య, ఒక్కో బస్సును కొనుగోలు చేసి ఆర్టీసికి అద్దె ఇవ్వనుంది
● పరేడ్ గ్రౌండ్ వేదికగా మార్చి 8న మహిళా బస్సులను ప్రారంభించనున్న ప్రభుత్వం ● మంత్రి మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహిళల అభ్యున్నతి ద్వారానే తెలంగాణ ప్రగతి సాధ్యం అవుతుందని మా ప్రజా ప్రభుత్వం విశ్వసిస్తోంది. అందుకే 17 రకాల వ్యాపారాల్లో మహిళాలను ప్రోత్సహిస్తున్నం. ఇప్పటి వరకు దేశంలో ఎక్కడ లేని విధంగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసి అద్దె బస్సులను నడప బోతున్నాం. మొదటి విడతలో 150, దశల వారిగా మరిన్ని బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయించి ఆర్టీసికి అద్దెకు ఇచ్చే విధంగా ప్రతిపాధనలు సిద్దం చేశాం అని తెలిపారు. నెలకు అద్దె రూపంలో మండల సమఖ్యకు ఆర్టీసి రూ. 77, 220 చెల్లించనుంది. మొత్తం 150 అద్దె బస్సులను ఆర్టీసికి అప్ప జెప్పనున్న మండల సమఖ్యలు డిమాండ్కు అనుగుణంగా ఆయా డిపోలకు ఆయా బస్సులను ఆర్టీసి వినియోగించనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో ఉమ్మడి మహబూబ్నగర్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల మహిళా సమాఖ్యలకు అవకాశం కల్పించిన ప్రభుత్వం. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఆర్థికంగా పరిపుష్టిగా ఉన్న 150 మండల సమఖ్యలను ఎంపిక చేసిన ప్రభుత్వం. పరేడ్ గ్రౌండ్ వేదికగా మార్చి 8న మహిళా బస్సులను ప్రారంభించనున్న ప్రభుత్వం.ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న మహిళా బస్సులు. ఇందిరా మహిళా శక్తి ప్రధాన్యతను చాటి చెప్పేలా బస్సుపై డిజైన్లు భవిష్యత్తులో అన్ని ఆర్టీసి అద్దె బస్సులు మహిళలకు కేటాయించే విధంగా విధి విధానాలు రూపొందిస్తున్నాం. దీంతో పాటు మరిన్ని వ్యాపారాల్లోకి మహిళలను ప్రోత్సహించేలా మా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది. మార్చి 8న పరేడ్ గ్రౌండ్లో ఇందిరా మహిళా శక్తి-2025 ద్వారా మా కార్యాచరణను ప్రకటిస్తాం.

# వచ్చే బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి 20 వేల కోట్లు కేటాయించాలి

● బీసీ కార్పొరేషన్ కు సబ్సిడీ రుణాల కోసం 4000 కోట్లు కేటాయించాలి ● ఎంబీసీ కార్పొరేషన్ కు 2000 కోట్లు కేటాయించాలి ● విదేశీ విద్య కోసం 60 నుండి 300 కోట్ల రూపాయల కేటాయించాలి ● బీసీ హాస్టల్లో స్థితిగతులను మార్చాలి ● సొంతభవనాలు నిర్మించాలి ● విద్యార్థులకు రుచి, సుచితో ఆహారం అందించాలి ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాబోయే బడ్జెట్ సమావేశాలలో తెలంగాణ రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి 20వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. బీసీలకు ఈ క్రింది పద్దులకు బడ్జెటు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఈ క్రింది బడ్జెట్ ప్రతిపాదనలు తమ దృష్టికి తీసుకువస్తున్నాం. పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంకు బి.సి బడ్జెటును 20వేల కోట్లకు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రక్క రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్ లో బి.సి.లకు 38వేల కోట్లు కేటాయించారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో 20 వేల కోట్లకు పెందాలని విజ్ఞప్తి చేశారు. బిసి కార్పొరేషన్ కు సబ్సిడీ రుణాల కోసం రూ.4 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలనీ, ఎంబీసీ కార్పొరేషన్ కు 2 వేల కోట్లు కేటాయించాలనీ కోరారు. 12 బి.సి కులాల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో ఒక్కొక్క ఫెడరేషన్ కు 2 వేల కోట్లు కేటాయించాలి. ఇంజనీరింగ్/ ఎంబీఏ/ఎంసీఏ/పీజీ/ డిగ్రీ/ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును కాంగ్రెస్ ఎన్నికల మనిపిస్టో ప్రకారం పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్.టి./ఎస్.సి/ మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని కోరారు. ఈ సంవత్సరంలో అదనంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కు ఒక బి.సీ గురుకుల కుల పాటశాలలు మంజూరు చేయాలన్నారు. 7 290 బీసీ గురుకుల పాఠశాలలు అన్నీ అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. భవనాలు, సరైన వసతి సౌక సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆశించిన విద్యా ప్రమాణాలు- లక్ష్యాలు నెరవేరడం లేదు. కేంద్ర ప్రభుత్వం 80 శాతం నిధులు ఈ పద్దు క్రింద భవనాల నిర్మాణం కోసం ఇస్తుంది. కావున దశలవారిగా గురుకుల పాఠశాలల భవనాల నిర్మాణం చేయడానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం క్రింద 400 కోట్లు బడ్జెట్ కేటాయించాలని కోరాడు. మిగతా 80 శాతం కేంద్రం నుంచి తీసుకోవాలన్నారు. 8. రాష్ట్రంలో 320 కాలేజీ హాస్టళ్ళు కొనసాగుతున్నాయి. అన్ని కాలేజీ హాస్టళ్ళు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. అద్దె భవనాలకు ఏటా కోట్ల రూపాయల అద్దెలు చెల్లిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 80 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం మ్యాచింగ్ గ్రాంటు క్రింద దశలవారీగా సొంత భవనాలు నిర్మించడానికి ఈ బడ్జెట్లో 200 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. విదేశ విద్య స్టైఫండ్ స్కీమ్ క్రింద అర్హులందరికి స్టై పండు ఇవ్వడానికి దీని బడ్జెట్ 60 కోట్ల నుంచి 300 కోట్లకు పెంచాలని, బి.సి అడ్వకేట్లకు ఇచ్చే స్టై ఫండ్ నెలకు రూ. 1000 నుంచి 10 వేలకు పెంచాలనీ కోరారు. ఐ.ఐ.టి - ఐ.ఐ.ఎం - ఎన్.ఐ.టి తదితర కోర్సులకు కూడా పూర్తి ఫీజులు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఫీజులు కట్టలేక చాలామంది బిసిల సీట్లు వదులు కుంటున్నారు. బి.సి స్టడీ సర్కిల్ కు 200 కోట్లు కేటాయించాలి. కోచింగ్ పద్ధతులు మార్చాలి. అర్హులందరికీ డీఎస్సీ పోలీస్, , గ్రూప్-1,2,3,4 సివిల్స్, బ్యాంకింగ్, రైల్వే ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వాలి. బి.సి కాలేజీ హాస్టల్ విద్యార్థులకు పాకెట్ మని నెలకు 500 మంజూరు చేయాలి. విద్యార్థులకు ఇస్తు బి.సి విద్యార్థులకు ఇవ్వకపోవడం న్యాయమా అని ప్రశ్నించారు. కులాంతర వివాహాలు చేసుకొనే బి.సి కులాల వారికి ప్రోత్సాహక పారితోషికం 2 లక్షల 50 వేలకు పెంచాలి. ఎస్సీ ఎస్టీ లకు కు పెంచారు. కాని బి.సి లకు పెంచలేదు.
రాష్ట్రంలో బి.సిల జనాభా 56 శాతం ఉన్నట్లు సమగ్ర సర్వేలో తేలింది. గతంలో 2014కు పూర్వం కాంగ్రెస్ హయాంలో బి.సీల బడ్జెట్ మొత్తం బడ్జెట్ కేటాయింపులో 3.5 శాతం వరకు ఉండేది. గత ప్రభుత్వం తగ్గించింది. కావున తమరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బి.సి.లకు మొత్తం బడ్జెట్ లో బి.సిలకు 20 వేల కోట్లు కేటాయింపులు చేయాలని ముఖ్యమంత్రి కి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# విద్యతోనే కురుమల బతుకుల్లో వెలుగు

హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చదువుతోనే కురుమల జీవితాల్లో వెలుగులు నిండుతాయని బండారు దత్తాత్రేయ హర్యాన గవర్నర్ అన్నారు కురుమ రిజర్వేషన్ పోరాట సమితి కొండపోచమ్మ దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదవాలి ప్రతి ఒక్కరు ఎదగాలని చదివే అందరికీ లక్ష్యంగా మారాలన్నారు. కష్టజీవులుగా ఉన్నా మనము కష్టమైనా చదువును వదలొద్దని అదే మనల్ని సరైన లక్ష్యానికి చేరవేస్తుందన్నారు. అందుకు కొమరవెల్లి మల్లికార్జున స్వామి దర్శించుకున్న ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి శాలువాతో సన్మానం అనంతరం కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తన పూర్వీకుల నుండి కొండపోచమ్మ అమ్మవారిని ఇంటిదేవునిగా పిలుస్తున్నామని గతంలో తెలంగాణ కొరకు ఇక్కడ మొక్కుకున్న మొక్కులను ఆయన గుర్తు చేశారు.కొండపోచమ్మ అమ్మవారి వద్ద టీటీడీ బోర్డు ద్వారా ఫంక్షన్ హాలు గెస్ట్ హౌస్ మంజూరు చేపించాలని స్థానిక నేతల విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించారు.మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ కురుమలకు కేంద్ర ప్రభుత్వం సహాయంతో గొంగడి పరిశ్రమలు మిషన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉండ పోచమ్మ అమ్మవారి ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు తన ఎంపీ నిధులతో ఏర్పాటు చేస్తామన్నారు. ఆలయ అభివృద్ధిలో తాను ముందుండి పని చేస్తామన్నారు. ఉన్ని తో తయారు చేసే వస్త్రాలను కేంద్ర బలగాలకు హాస్పటల్ కు రైల్వే లకు ఇచ్చే వస్త్రాలను గొంగళ్ళ పరిశ్రమలు ఏర్పాటు చేసి వారికి ఉపాధి చూపించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు మాట్లాడుతూ కొండపోచమ్మ అమ్మవారు చాలా మహిమగల అమ్మవారు అని ఇక్కడ కోరిన కోర్కెలు తీర్చే ఇంటి ఇలవేల్పుగా లక్షలాదిమంది భక్తిప్రపత్తులతో దర్శించుకునే తెలంగాణలో అతి ముఖ్యమైన దేవాలయం కొండ పోచమ్మ అని టీటీడీ ద్వారా ఫంక్షన్ హాల్స్ దేవాలయ అభివృద్ధి కొరకు ఎంపీ నిధులు కేంద్ర నిధులు తో దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని చెప్పి ఒక్క రూపాయి ఇవ్వకుండా అమ్మవారిని మోసం చేశారన్నారు. కెసిఆర్ మనసుల్ని కాదు దేవుళ్లను మోసం చేసిన వారిలో నిలిచిపోతారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ కురుమ సంఘం నాయకులు పెద్దపురం నరసింహ, మాజీ సర్పంచ్ రమేష్ వులి బాలచంద్రం, కుల బీరయ్య సిద్దల రవి ,సంఘవు అనిల్, కామల్ల భూమయ్య, రాజు, బింగి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 6న తెలంగాణ కేబినెట్ భేటీ

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: ఈ నెల 6వ తేదీన తెలంగాణ కేబినెట్ భేటీ జరగనుంది. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి మంత్రులు, పలువురు అధికారులు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాలపై కూడా చర్చించనున్నట్లు సమాచారం.

# టన్నెల్లో భయానకమైన పరిస్థితి

పరిస్థితులను సమీక్షించిన ఫైర్ డీజీ నాగిరెడ్డి

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్లో చోటు చేసుకున్న విషాదకర ఘటన నేపథ్యంలో రెస్క్యూ ఆపరేషన్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ టన్నెల్లో ఇటీవల నీటి ప్రవాహం కారణంగా కొందరు 8 మంది కార్మికులు చిక్కుకొని చనిపోవడంతో.. ఈ ప్రమాదం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇక ప్రమాదంలో చనిపోయిన వారి డెడ్ బాడీస్ ను తొలిగించిన తర్వాత.. ఫైర్ డీజీ నాగిరెడ్డి స్వయంగా టన్నెల్లోకి వెళ్లి పరిస్థితులను సమీక్షించారు. టన్నెల్ లో ఉన్న భయానక పరిస్థితులను చూసిన ఆయన, రెస్క్యూ బృందాలు అత్యంత సాహసోపేతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. జీరో పాయింట్ నుంచి 12 కిలోమీటర్ల వరకు టన్నెల్ లో నీరు నిలిచిపోయిందని, డీ వాటరింగ్ ఇంకా పెద్దెత్తున చేపట్టాల్సిన అవసరం ఉందని నాగిరెడ్డి తెలిపారు. రెస్క్యూ బృందాలు ఎటువంటి ప్రమాదాన్నీ లెక్కచేయకుండా ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయని వివరించారు. టన్నెల్ లోని నీటిని తొలగించడంలో, చిక్కుకుపోయిన వారిని రక్షించడంలో ఫైర్, ఎన్ ఐడీఆర్ఎఫ్, ఇతర సంబంధిత బృందాలు రాత్రింబవళ్ళు కృషి చేస్తున్నాయి. అధికారులు త్వరలోనే సహాయక చర్యలు పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

DBS

## వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్‌లు మా రిమైండర్‌లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్‌ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం. పూర్తి రుణ మొత్తాన్ని **11.03.2025**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **11.03.2025న ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫామ్‌లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 28930265 | అలిబిల్లి రమేష్ | GOVERNERPET, VIJAYAWADA | 38.90 | 37.90 |
| 28930195 | షేక్ వసీం | GOVERNERPET, VIJAYAWADA | 104.80 | 100.20 |
| 27334182 | ఉన్నగారి శ్రీనివాస రావు | GURUNANAK COLONY, VIJAYAWADA | 38.30 | 34.30 |
| 48237824 | అద్దంకి సరిత | NANDIGAMA | 24.00 | 24.00 |
| 48237657 | అంగిరేకుల గోపాలరావు | NANDIGAMA | 17.60 | 16.80 |
| 69637426 | దాసి రమేష్ బాబు | SULTANNAGARAM GOLLAPALEM | 399.45 | 375.60 |
| 69637648 | జుజ్జవరపు మోహన కృష్ణ | SULTANNAGARAM GOLLAPALEM | 139.85 | 130.10 |
| 69637462 | మట్టా రాంబాబు | SULTANNAGARAM GOLLAPALEM | 197.60 | 182.60 |
| 69637523 | వెంకటేశ్వర రావు లంకె | SULTANNAGARAM GOLLAPALEM | 56.60 | 48.00 |
| 79530991 | జాలాది అశోక్ కుమార్ | VIJAYAWADA | 48.60 | 43.70 |
| 79531024 | నగోతి పూర్ణ గంగ రత్నం | VIJAYAWADA | 26.10 | 24.50 |
| 79531006 | నగోతి సురేష్ | VIJAYAWADA | 32.60 | 26.30 |

తేదీ : 01.03.2025
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్

* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

# సంపాదకీయం

editpage@suryaa.com

## పర్యావరణ, వన్యప్రాణుల సంరక్షణ కొత్త అధ్యాయంతో భారత్!

భారత దేశ ఇతర ప్రధానులకు, మోదికి మధ్య అన్ని విషయాల్లోనూ వ్యత్యాసం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. ఎందరు ఎన్ని విషయాల్లో విమర్శించినా, డిజిటల్ శకంలోకి భారతదేశాన్ని నడిపించిన ఘనత మాత్రం మోదికే దక్కుతుంది. కేవలం ప్రతిపాదనలు,అమలుతో మాత్రమే మోది ఆగిపోలేదు, భారతీయ సమాజంలోని తన తరం వారికి,ముందు తరం వారికి, ఇంకా ముందు ఉన్న జెన్ జెడ్ వారికి అందరికి కనక్ట్ అయ్యేలా ప్రతి చర్యను ఒక ప్రణాళిక బద్ధంగా రూపొందించుకుని ముందుకు సాగడం ఆయన స్టైల్. నిన్న అంటే మార్చ్ రెండున ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని జునాఘడ్ జిల్లాలోని గిర్ వన్యప్రాణుల అభయారణ్యంలో పర్యటించారు ఏదో ఒక అధికారిక పర్యటనలా కాకుండా చేతిలో కెమెరా, తలకు టోపీతో తనకు ఎంతో ఇష్టమైన పనిని ఆస్వాదిస్తూ చేస్తున్నట్టే కనిపించారు. మార్చ్ ఒకటి అంటే ఆదివారం రాత్రి గిర్ జాతీయ ఉద్యానవనంలో ఉన్న రాష్ట్ర అటవీ శాఖ అతిథి గృహం సింగ్ సదన్ కు చేరుకున్నారు, తర్వాత సోమవారం ఉదయం గిర్ వన్యప్రాణుల అభయారణ్యంకి వెళ్ళారు. ఆ అభయారణ్యంలో ఉన్న సింహాలను చూస్తూ, వాటిని కెమెరాలో బంధిస్తూ, మధ్యలో ఒక చోట జీపు ఆపి వసంతకాలంలో మాత్రమే పూసే పలాష్ పువ్వులు కోసుకుని, ఈ విశేషాలన్ని తన సోషల్ మీడియా వేదికగా అందరితో పంచుకుని,ఆ సందర్భంగా వన్యప్రాణుల సంరక్షణ గురించి, వాటిని కాపాడుకోవడానికి తాము చేస్తున్న కృషి గురించి,అలాగే ప్రతి ఒక్కరూ వన్యప్రాణుల సంరక్షణలో భాగం కావాల్సిన అవసరం గురించి చెప్పారు. లయన్ సఫారీ తర్వాత జాతీయ వన్యప్రాణి బోర్డు ఏడవ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. జాతీయ వన్యప్రాణి బోర్డులో సిడిఎస్ , వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వన్యప్రాణి అధికారులు, రాష్ట్ర కార్యదర్శులు సహా 47 మంది సభ్యులు ఉన్నారు. సమావేశం తర్వాత, ప్రధాని మోదీ గిర్ జాతీయ ఉద్యానవన మహిళా ఉద్యోగులతో కూడా సమావేశమయ్యారు.

ప్రస్తుతం ఆసియా సింహాలు కేవలం గుజరాత్లోనే ఉన్నాయి. ఇవి 9 జిల్లాల్లోని 53 తాలూకాల్లో దాదాపు 30 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నివసిస్తున్నాయి. జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాలియాలో వన్యప్రాణుల కోసం 'జాతీయ రిఫెరల్ సెంటర్' కూడా నిర్మిస్తున్నారు. అలాగే, వన్యప్రాణులను ట్రాక్ చేయడానికి గిర్ నేషనల్ పార్క్లో ఒక పర్యవేక్షణ కేంద్రం, ఆసుపత్రిని నిర్మించారు. ఆసియాటిక్ సింహాల సంరక్షణ, నివాస ప్రాంతాల విస్తరణ, మరియు స్థానిక సమాజాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రాజెక్ట్ లయన్ ను ప్రధాన మంత్రి మోది 2020 లో ప్రకటించారు. ప్రాజెక్ట్ లయన్ ద్వారా గిర్ అడవుల్లో సింహాల నివాస ప్రాంతాలను విస్తరించడం, సురక్షిత మార్గాలను ఏర్పాటు చేయడం, మరియు సింహాల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటారు. ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 2,900 కోట్లను కేటాయించింది.

ఈ ప్రాజెక్ట్ లయన్ ద్వారా సింహాలను పరిరక్షించడం,వాటి సంఖ్య పెరిగేలా చూడటం చేస్తారు. నిజానికి ప్రాజెక్ట్ లయన్ ద్వారా సింహాల సంఖ్య గణనీయంగా పెరిగింది కూడా. ఈ ప్రాజెక్ట్ ద్వారా సింహాల నివాస ప్రాంతాలను విస్తరించడం ద్వారా, వాటికి మరింత సురక్షిత మరియు విస్తృత నివాస స్థలాలు అందించబడుతున్నాయి. ప్రాజెక్ట్ లయన్ ద్వారా స్థానిక సమాజాలను సంరక్షణ చర్యల్లో భాగస్వామ్యం చేయడం, వారి జీవనోపాధిని మెరుగుపరచడం జరిగింది. ఇదంతా మంచి పరిణామమే కాని ఈ ప్రాజెక్టుకి ఇప్పటికి కొన్ని అడ్డంకులు ఉన్నాయి. ఆసియాటిక్ సింహాల నివాసాల సంఖ్య ఊహించిన స్థాయిలో లేదు, కొంత సింహాల జనాభా పెరిగినాబీ అది గతంతో పోలిస్తే మెరుగ్గా ఉంటుందే తప్ప, గొప్ప సంఖ్యగా మాత్రం నిలవడం లేదు.

గత పది సంవత్సరాలలో, భారతదేశంలో జీవ వైవిధ్యం కొన్ని ప్రాంతాలలో తగ్గింది. అటవీ విస్తీర్ణం తగ్గుదల, నివాస ప్రాంతాల నాశనం, మరియు వాతావరణ మార్పులు ఇందుకు కారణాలు. అయితే, ప్రభుత్వ చర్యల ద్వారా కొన్ని ప్రాంతాలలో జీవ వైవిధ్యం మెరుగుపడింది. సంరక్షిత ప్రాంతాల విస్తరణ ద్వారా, వన్యప్రాణులకు సురక్షిత నివాస స్థలాలు అందించబడుతున్నాయి. చిరుతపులుల పునరావాసం వంటి కార్యక్రమాలు, జీవ వైవిధ్యాన్ని మెరుగుపరచడంలో సహకరించాయి. స్థానిక సమాజాలను సంరక్షణ చర్యల్లో భాగస్వామ్యం చేయడం, జీవ వైవిధ్య పరిరక్షణకు అది కూడా దోహదపడింది. ఇదంతా ప్రతి దేశంలోనూ జరిగే సహజ పరిణామమే. కాని పర్యావరణ పరిరక్షణకు భారత ప్రభుత్వం కట్టుబడి, సాధ్యమైనంత వరకు కూడా పర్యావరణాన్ని,వన్య ప్రాణులను కాపాడటానికి నిధులు సమకూరుస్తూ, వివిధ ప్రాజెక్ట్స్ ద్వారా హరిత, కాలుష్య రహిత దేశం కోసం కృషి చేస్తున్నదన్నది ఎవరూ కాదనలేని సత్యం.

ఇకపోతే ప్రపంచానికే సూపర్ పవర్ గా ఉన్న అమెరికా తీసుకునే నిర్ణయాలు యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తూ ఉన్నాయి. ముఖ్యంగా ట్రంప్ అధ్యక్షుడిగా వచ్చాక ప్రతి విషయంలోనూ అమెరికా ఒక్కటే లాభ పడేలా, ఇప్పటివరకు అమెరికాతో స్నేహంగా ఉన్న దేశాల గురించి కూడా పట్టించుకోకుండా ఒక నియంతృత్వ చట్రంలో ట్రంప్ నిర్ణయాలు తీసుకుంటూ ఉండటం వివాదస్పదమవుతునే ఉంది. ఇక ఇప్పుడు తాజాగా 2025 జనవరిలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పారిస్ వాతావరణ ఒప్పందం నుండి అమెరికాను మరలా వైదొలగించారు। ఇది అమెరికా రెండోసారి ఒప్పందం నుండి బయటకు రావడం. ట్రంప్ ప్రకారం, స్వచ్ఛ ఇంధనం ఖరీదైనదని, శిలాజ ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఎనర్జీ ఎమర్జెన్సీని ప్రకటించి,బయటకు వచ్చారు. అమెరికా పారిస్ ఒప్పందం నుండి వైదొలగడం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికా ప్రపంచంలో అత్యధిక హరిత వాయువులను విడుదల చేసే దేశాలలో ఒకటి. అలాంటి దేశం వాతావరణ ఒప్పందం నుండి బయటకు రావడం, ఇతర దేశాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికా పారిస్ ఒప్పందం నుండి వైదొలగడం వల్ల, పర్యావరణ పరిరక్షణకు అందించే ఆర్థిక సహాయం తగ్గిపోవచ్చు. ఇది అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పర్యావరణ పరిరక్షణ ప్రాజెక్టుల అమలుకు ఆటంకం కలిగించవచ్చు. అమెరికా వంటి ప్రధాన దేశం ఒప్పందం నుండి బయటకు రావడం, ఇతర దేశాల నిబద్ధతను కూడా ప్రభావితం చేయవచ్చు. ఇది గ్లోబల్ వార్మింగ్ నియంత్రణకు తీసుకునే చర్యలను బలహీనపరచే ప్రమాదం ఉంది. పారిస్ ఒప్పందం నుండి అమెరికా వైదొలగడం, గ్రీన్ టెక్నాలజీ మరియు పునరుత్పాదక ఇంధన రంగాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. ఇది గ్లోబల్ మార్కెట్లో గ్రీన్ టెక్నాలజీ అభివృద్ధిని మందగించవచ్చు.అయితే, ఇతర దేశాలు తమ వంతు బాధ్యతలను నిర్వర్తించి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండటం అవసరం. ఈ సందర్భంగా కొంత అమెరికా తీరు ఎలా ఉన్నాసరే భారత్ మాత్రం ముఖ్యంగా మోది నాయకత్వంలో పర్యావరణ పరిరక్షణ చర్యలు అనేకం చేపట్టింది.ఇందులో భాగంగా 2015లో, మోదీ నేతృత్వంలో భారత్ మరియు ఫ్రాన్స్ కలిసి ఐ ఎస్ ఏ ని ప్రారంభించాయి, ఇది సౌర శక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది. దేశవ్యాప్తంగా పరిశుభ్రతను ప్రోత్సహించేందుకు స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని భారతదేశం ప్రారంభించింది. నేషనల్ క్లీన్ ఎనర్జీ ఫండ్ ప్రాజెక్ట్ ద్వారా పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించేందుకు ఈ ఫండ్ ఏర్పాటు చేసింది. అలాగే భారత్ పారిస్ ఒప్పందానికి కట్టుబడి, తన ఉద్గారాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. ఇది ప్రపంచానికి పర్యావరణ పరిరక్షణలో భారత్ నిబద్ధతను చూపిస్తుంది. సౌర, పవన శక్తి వంటి పునరుత్పాదక ఇంధనాల వినియోగాన్ని ఎక్కువగా ప్రోత్సహించడం ద్వారా, భారత్ తన కార్బన్ ఉద్గారాలను తగ్గించుకోవచ్చు. ఇతర దేశాలతో కలిసి పర్యావరణ పరిరక్షణలో సహకరించడం ద్వారా కూడా భారత్ , గ్లోబల్ వార్మింగ్ నియంత్రణ దిశగా పని చేయవచ్చు. ప్రజల్లో పర్యావరణ అవగాహన పెంపు ద్వారా, పర్యావరణ పరిరక్షణ చర్యలు కూడా ముమ్మరం చేయాలి. ఇప్పటికే ఈ దిశగా భారత్ పని చేస్తున్నప్పటికీ,అమెరికా ప్రతికూల కార్యాచరణ వల్ల ఇంకా కట్టుదిట్టమైన చర్యలతోబీ మిగిలిన దేశాలను కూడా కలుపుకుని సమిష్టిగా జీవ వైవిధ్య, పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం కూడా ఉంది.

# వల్గర్ వరల్డ్ వైపు కంటెంట్ క్రియేటర్స్!

- తల్లిదండ్రుల మధ్య సంబంధంపై నా మాటల జుగుప్స
- యువత పయనం ఆకాశం వైపా అధఃపాతాళానికా?
- నిస్సిగ్గు కరంగా అసభ్యకరమైన పోస్టులుతో భలే హుషారు
- నియంత్రణ లేని యూట్యూబ్ ఛానల్స్ దో యువత ప్రభావం
- డార్క్ కామెడీ మాటున అసభ్య వినోదాన్ని చూపించడం ఏమాత్రం సమంజసం



తేజస్వి
హైదరాబాద్

డిజిటల్ మీడియా వ్యాప్తి చెందిన తర్వాత ఎవరు ఏం మాట్లాడుతున్నారో,ఎలాంటి కంటెంట్ పోస్ట్ చేస్తున్నారో అన్న అంశంపై సరైన నియంత్రణ లేకుండా పోయిందనడానికి నిదర్శనమే వీడియో జర్నలిస్ట్ రన్వీర్ అల్హాబాదియా ఉదంతం. ఇండియా హాజ్ గాట్ టాలెంట్ అనే షో లో చాలా హాస్యాస్పదంగా తల్లిదండ్రుల మధ్య ఉండే సంబంధం గురించి జుగుప్స కలిగించే విధంగా మాట్లాడాడు. ఇది దేశవ్యాప్తంగా చాలా పెద్ద సంచలనంగానే మారింది. ఇప్పుడు సుప్రీం కోర్టు అతనికి కఠిన శిక్ష విధించకుండానే మందలించి వదిలేసినా, ఎంతోమందికి ఆదర్శంగా ఉన్న ఈ యువకుడు ఇలా మారడానికి కారణాలు ఏంటి? ఫిట్నెస్ వీడియోలతో మొదలు పెట్టి విస్తృతంగా ఎన్నో అంశాల మీద వీడియోలు చేస్తూ, నిజంగానే మంచి సమాచారం అందించే యూట్యూబర్ గా గుర్తింపు తెచ్చుకుని, తర్వాత దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన వ్యక్తుల ఇంటర్వ్యూలు కూడా చేసిన రన్వీర్ ప్రధాన 2024 లో మంత్రి మోది నుండి నేషనల్ క్రియేటర్ పురస్కారాన్ని కూడా పొందాడు. ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన ఈ కుర్రాడు ఎందుకు తన డిసేన్సి గీతను దాటి అసభ్యకరమైన విషయాల గురించి మాట్లాడాడు? నేటి యువతను యూట్యూబ్ గుర్తింపు నిజంగా ఆకాశంలోకి తీసుకువెళ్తుందా లేక అధఃపాతాళానికి తోసేస్తుందా?

'%×ట ఎశీబ ఖుత్ శీ ⅄వర్‌తీశీఎ ఖఅఎ అఫ్‌అశీఅ ఒఫ్‌ప్రశీబ్ ఖుతీ ఘువ ఖఎఐబశ్రీవతీఎ శీతీ అబఎఙ్ఎ ఎశీఎఎశీఅ అఙ్ ప్రవ ఎశీబఅస్రవతీ స్రవఅవతీఖ్‌అశీఅ%' అని సలాహుద్దిన్ అన్నారు. ఇది నియంత్రణ లేని యూట్యూబ్ ఛానల్స్ ఎలా యువత మీద ప్రభావం చూపిస్తుంది అన్నదానికి ఇప్పుడు ప్రత్యక్ష నిదర్శనంగా మారింది. యూట్యూబ్ లో మిలియన్ల ఫాలోవర్స్ ఉండటం ఒక ప్రత్యేక సక్సెస్ ను ఇస్తుంది. ముఖ్యంగా తర్వాత ఆ పేరును,ఫాలోవర్స్ ను పెంచుకోవ దానికి యూట్యూబర్స్ తమ మార్గం తప్పి డార్క్ కామెడి పేరుతో కొంత వల్గర్ కంటెంట్ ను చేస్తున్నారు.బీర్ బైసెప్స్ పేరుతో ఒక ఛానల్ ,తన పేరుతో ఇంకో ఛానల్ నడుపుతున్న రన్వీర్ కు రెండు ఛానళ్ళకు మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. అతను ఏదో పొరపాటున నోరు జారి అలా మాట్లాడలేదు, అలా మాట్లాడి ఒక సంస్కార రేఖను చెరిపేసి మాట్లాడితే ఇంకా క్రేజ్ పెరుగుతుంది అనుకుని మాట్లాడి ఉన్నట్టే అనిపించింది. ఫాలోవర్స్ పెరిగాక అతని కంటెంట్ లో కూడా నాణ్యత తగ్గింది.

ఈ తరహా కంటెంట్ యువత మానసిక ఆరోగ్యాన్ని, నైతిక విలువలను, సమాజపు భావజాలాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. హాస్యాన్ని ఉపయోగించి తీవ్రమైన లేదా వివాదాస్పదమైన విషయాలను చర్చించడం, మరణం, హింస, మానసిక ఆరోగ్యం, లైంగిక అంశాలను హాస్యపూర్వకంగా చూపించడం, ఇవన్నీ ఈ డార్క్ కామెడి కిందికి వస్తాయి. సాంఘికంగా వెటకారంగా అనిపించినా, కొంతమంది ప్రేక్షకుల మనోభావాలను దెబ్బతీయగలదు. అనవసరమైన అశ్లీల పదజాలం, ఇబ్బందికరమైన భావోద్వేగాల ప్రదర్శన, లైంగిక సున్నిత అంశాలను హాస్యంగా మార్చి చూపించడం.ఇవి అసభ్య అంశాల కింద వస్తాయి.

డార్క్ కామెడీలో అధికంగా హింస, మరణం వంటి అంశాలను చర్చించడం వల్ల, యువత దానిని సాధారణంగా భావించే అవకాశం ఉంటుంది. అసభ్య కంటెంట్ చూసి, వారు తప్పుడు ప్రవర్తనను అంగీకరించే ప్రమాదం ఉంది. అధికంగా నెగటివ్ థీమ్స్తో కూడిన వీడియోలు యువతను నిరాశకు గురిచేయవచ్చు. అసభ్యత ఎక్కువగా ఉండే వీడియోలు చూసే యువత, వాటిని సాంఘికంగా అంగీకరించదగినదిగా భావించవచ్చు.నైతికత తగ్గిపోవడంతో, కుటుంబం, సమాజం, వ్యక్తిగత సంబంధాల విలువలు తగ్గిపోతాయి.సమాజంలో పరస్పర గౌరవ భావన తగ్గి, అసభ్య భాష మరియు ప్రవర్తన పెరుగుతుంది. డార్క్ కామెడీ మరియు అసభ్య వినోదాన్ని చూడటం వల్ల, యువత ఇతరులతో సహజంగా మెలగడాన్ని కోల్పోవచ్చు.వారి మాటతీరు, ప్రవర్తన నేరుగా ఈ వీడియోల ప్రభావంలో ఉండే ప్రమాదం ఉంది.పరస్పర సంబంధాల్లో అపార్థాలు, వివాదాలు పెరిగే అవకాశం ఉంది. అసభ్య వీడియోలు చూస్తూ అలవాటుపడితే, యువతలో లైంగిక భావజాలాన్ని సాధారణంగా భావించే అవకాశం ఉంది. ఈ అసభ్యత నేరుగా అశ్లీలతకు దారి తీసే ప్రమాదం ఉంది.తప్పుడు అర్థాలతో కూడిన జోకులు, కామెంట్లు యువతలో సంస్కారం తగ్గిపోవడానికి కారణమవుతాయి.

ఈ రణవీర్ నేపథ్యంలో యూట్యూబ్ కంటెంట్ పట్ల ఉండాల్సిన నియంత్రణ గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇందులో భాగంగా వీక్షకులకు వయసు పరిమితి విధించాలి. అసభ్య కంటెంట్ను 18 ఏళ్లకు పైబడి ఉన్నవారికి మాత్రమే పరిమితం చేయాలి.కంటెంట్ మోడరేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలి. పిల్లలు, యువత ఎలాంటి కంటెంట్ చూస్తున్నారో తల్లిదండ్రులు తెలుసుకోవాలి.తల్లిదండ్రుల మార్గదర్శకత్వంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలి.

డార్క్ కామెడీ చేసే వ్యక్తులు హాస్యాన్ని సమాజానికి హాని కలిగించకుండా రూపొందించాలి.అసభ్య పదజాలం, అనైతికమైన విషయాలు హద్దుల్లో ఉండేలా నిబంధనలు అవసరం. విద్యా సంస్థలు, ప్రభుత్వ సంస్థలు ఈ సమస్యపై అవగాహన కల్పించాలి.యువతకు సాంఘిక బాధ్యత, నిజమైన విలువలపై దృష్టిని పెంచే కార్యక్రమాలు చేపట్టాలి.

యూట్యూబ్ డార్క్ కామెడీ మరియు అసభ్యత ద్వారా యువత మనోభావాలు మారుతున్నాయి. ఇది వారిపై భవిష్యత్తులో తీవ్రమైన ప్రభావాలను చూపే ప్రమాదం ఉంది. కాబట్టి, సమాజం, తల్లిదండ్రులు, మరియు యూట్యూబ్ సంస్థ కలసి ఈ సమస్యను అరికట్టాలి. సమాజంలో హాస్యం, వినోదం మితిమీరకుండా, సమతుల్యతగా ఉండేలా చూడటం చాలా ముఖ్యం.

ఈ సమాజంలో యువత సక్సెస్ కి గుర్తింపే నిర్వచనంగా పెట్టుకుంటున్న తరుణంలో ఆ గుర్తింపుకి ఒక 'సెలబ్రిటీ ట్యాగ్' కూడా తగిలించుకుంటున్న సమయంలో ఈ విజువల్ మీడియా యువతకు ఒక వ్యసనంగా మారకముందే జాగ్రత్త పడాలి. నిజానికి ఇదో విషవలయం. మొదట ఎంతో మంచి కంటెంట్ చేయాలన్న ఉద్దేశ్యంతో యూట్యూబ్ చానల్స్ మొదలుపెట్టే ఎందరో తర్వాత వ్యూస్ కోసం,ఫాలోవర్స్ కోసం దిగజారిపోవడం జరుగుతుంది. యూట్యూబ్ మోడరేషన్ బలంగా ఉండకపోవడం వల్లబీ అపరిమిత స్వేచ్ఛ ఉండటం వల్లే ఇలాంటి అనర్థాలు సహజంగా కూడా మారిపోయే ప్రమాదం వైపు పయనిస్తూ ఉన్నాయి.

డిజిటల్ ఎరా లో మంచి,చెడు ఎవరూ ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా వ్యూస్ ఎక్కువ వచ్చేవే మంచి కంటెంట్ గా భావించుకుంటూ, స్వీయ పరిశీలన లేకుండా బీ నైతికతకు %-%భావ ప్రకటన స్వేచ్ఛకు మధ్య గీతను చెరిపేస్తున్న యూట్యూబర్స్ కి విచక్షణ ఉండటమే ఈ సమస్యకు పరిష్కారం. రణవీర్ ఉదంతం నిజంగానే ఏమైనా మార్పు డిజిటల్ మీడియా మార్పు తెస్తుందో లేదో వేచి చూడాల్సిందే.

# ఇస్రో - నాసా సంయుక్త ఆధ్వర్యంలో ఖరీదైన ఉపగ్రహ ప్రయోగం

- త్వరలో భారత ప్రయోగ వాహనంలో అంతరిక్షంలోకి 'నిసార్' ఉపగ్రహం
- ప్రకృతి వైపరీత్యాల భూమి సమతౌల్యం పై నిశిత అధ్యయనం
- భూకంపాలు, అటవీ నిర్మూలన, హిమానీనదాల కదలిక గుర్తింపు
- ఇస్రో విజయపరంపర మరింత ముందుకు సాగుతోంది
- అంతరిక్ష అనువర్తనాల కోసం నాసా మార్గదర్శకత్వం వహించిన సాంకేతికత పరిజ్ఞానం

యేచన్ చంద్ర శేఖర్
8885050822

ప్రపంచంలో అగ్రరాజ్యంగా ప్రసిద్ధ పొందిన అమెరికాలో చావులు ఎప్పుడైనా, ఎక్కడైనా జరగొచ్చని తాజా సంఘటనలు రుజువు చేస్తున్నాయి. నాలుగు డబ్బులు వెనుకేసుకోవాలని, ఉన్నత చదువులు చదివి భాగ్యవంతులుగా తయారుకావాలని కోటి ఆశలతో అమెరికా వెళ్తున్న వారిని కిరాతకులు కాటికి పంపిస్తున్నారు. ఏళ్ళ నుంచి చోటుచేసుకుంటున్న ఇటువంటి దుర్ఘటనలు ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ ఘటనల్లో బలయ్యే వారు అధికంగా భారతీయులు ఉండడం మరింత విషాదానికి గురిచేస్తోంది. ఎన్నో ఆశలతో అమెరికా వెళ్తున్న వారి ప్రణాళికలు, అంచనాలు అన్నీ ఊహల వద్ద నిలిచిపోతున్నాయి. ఒక్క అమెరికాయే కాదు... ఆస్ట్రేలియా, చైనా వంటి ఇతర దేశాల్లోనూ భారతీయులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

అమెరికాలో తాజాగా ఆర్కాన్సాస్ రాష్ట్రంలోని జోన్స్‌బోరోలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకున్న తుపాకీ కాల్పుల్లో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. మరికొందరు తీవ్రగాయాలపాలయ్యారు. అయితే, మృతుల వివరాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కొద్ది రోజుల కిందట భారతీయ నృత్యకళాకారుడు అమర్‌నాథ్ ఘోష్ హత్యకు గురయ్యాడు. ఈయన కూచిపూడి, భరతనాట్య నృత్యకారుడు. తన డ్యాన్స్‌ను ప్రదర్శించడానికి పశ్చిమ బెంగాల్‌లోని బీర్భూమ్ జిల్లా నుండి అమెరికా వెళ్ళాడు. ఘోష్‌పై సెయింట్ లూయిస్ అకాడమీ, సెంట్రల్ వెస్ట్ ఎండ్ పరిసర ప్రాంతాల సరిహద్దు సమీపంలో కాల్పులు జరిగాయి. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లిదండ్రులు లేని అమర్‌నాథ్ సూరి పట్టణంలోని సుభాస్ పల్లిలో నివాసం ఉండేవాడు. అమర్‌నాథ్ ఘోష్ తల్లి మూడేళ్ళ కిందట మరణించింది. చిన్నతనంలోనే తండ్రి చనిపోయాడు.

భారత సంతతికి చెందిన ప్రవీణ్ రావూజీ భాయ్ పటేల్ కస్టమర్ కాల్పులకు బలయ్యాడు. పటేల్ అలబామ రాష్ట్రంలో మోటెల్(రోడ్డ పక్కన ఉన్న చిన్న హొటల్) యజమాని. అలాగే, భారత సంతతికి చెందిన సమీర్ కామత్ అనే 23 ఏళ్ల విద్యార్థి హత్యకు గురయ్యాడు. సమీర్ ఇండియానా రాష్ట్రంలోని పర్డ్యూ యూనివర్సిటీలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ పూర్తి చేశాడు. అతడికి అమెరికా పౌరసత్వం కూడా ఉంది. ప్రస్తుతం పీహెచ్‌డీ చేస్తున్నాడు. 2025లో తన పీహెచ్‌డీ పూర్తవ్వాల్సి ఉంది. ఇంతలోనే యూనివర్సిటీ సమీపంలో శవమై కనిపించాడు. ఆందోళన కలిగించే అంశమేమంటే, ఈ ఏడాదిలో అమెరికాలో భారతీయ విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం ఇది వరుసగా ఐదోసారి! ఇంకా... పర్డ్యూ వర్సిటీలో అనుమానాస్పద స్థితిలో భారతీయ విద్యార్థి మరణించడం ఇది రెండో ఘటన. నీల్ ఆచార్య అనే విద్యార్థి మృతదేహం యూనివర్సిటీ ప్రాంగణంలో పోలీసులు గుర్తించారు. నీల్ కనిపించడం లేదని తల్లి ఫిర్యాదు చేసిన కొన్ని గంటల్లోనే అతని మృతదేహాన్ని లభించింది. అంతకు ముందు వారం ఓహియో ప్రాంతంలో భారత సంతతికి చెందిన 19 ఏళ్ల శ్రేయస్ రెడ్డి ఇదే విధంగా మరణించాడు. జార్జియాలోని లిథోనియాలో హర్యానాకు చెందిన వివేక్ సైనీ అనే భారతీయ విద్యార్థిని ఓ వ్యక్తి సుత్తితో కొట్టి దారుణంగా చంపాడు. నిజానికి అక్కడి వారికి ఇతర దేశాలు, మరీ ముఖ్యంగా భారతీయులపై అక్కసు రోజు రోజుకు పెరుగుతోంది. ప్రతిభలో రాణించి, అక్కడి ఉద్యోగాలు, విద్యాలయాల్లో సీట్లు కైవసం చేసుకోవడమే ఇందుకు కారణంగా నిపుణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయ విద్యార్థులు మాల్ కి వెళ్లాలన్న, షాపింగ్ చేయాలన్న భయపడుతున్నారు.

అమెరికాలో తుపాకీ సంస్కృతి అంటువ్యాధిలా వ్యాపిస్తోందని నిపుణులు వ్యాఖ్యనిస్తున్నారు. ఇది అక్కడి వారి జీవితంలో ఒక భాగమైపోయిందన్న విమర్శలూ లేకపోలేదు. కొన్ని సంఘటనలను పరిశీలిద్దాం...

- వర్జీనియా న్యూపోర్ట్ న్యూస్‌లోని తన పాఠశాలలోకి వెళ్ళిన ఆరేళ్ల బాలుడు... 9ఎంఎం హ్యాండ్‌గన్‌తో తనకు నచ్చని టీచర్‌ని కాల్చివేశాడు.
- లాస్ ఏంజిల్స్ సమీపంలోని మాంటెరీ పార్క్‌లోని ఒక డ్యాన్స్ హాల్‌లో సబ్‌మెషిన్ గన్ ఉపయోగించి ఒక వ్యక్తి 11 మందిని చంపాడు.
- ఉత్తర కాలిఫోర్నియా పట్టణంలోని హాఫ్ మూన్ బేలోని పుట్టగొడుగుల వ్యవసాయ క్షేత్రంలో మొత్తం ఏడుగురిపై కాల్పులు జరిగాయి. అందరూ మరణించారు.

ఇలా చెప్పుకుంటూ పోతే సంఘటనలు కోకొల్లలు. తుపాకీ సంస్కృతి అమెరికా చరిత్రలో లోతుగా పాతుకుపోయింది. శతాబ్దాల కిందట ప్రత్యర్థులను తుది ముట్టించడానికి తుపాకీని వినియోగించేవారు. ఈ స్థితి... చివరికి ఆ దేశంలో ఉన్న పౌరులను బలితీసుకునే స్థాయికి పెరిగింది. తుపాకీల వినియోగంపై నిబంధనలు మారినా ఫలితాలు శూన్యం. ఇదిలావుండగా, పొలిటీఫాక్ట్ పరిశోధన ప్రకారం... 1968 - 2011 మధ్య అమెరికాలో సుమారు 1.4 మిలియన్ల తుపాకీ మరణాలు సంభవించాయి. ఎఫ్‌బీఐ లెక్కల ప్రకారం... 2000-2020 మధ్య కాలంలో 345 సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఫలితంగా 1,024 కంటే ఎక్కువ మంది మృతి చెందారు. 1,828 మంది గాయపడ్డారు. 2017లో లాస్ వెగాస్‌లో జరిగిన ఇటువంటి ఘోరమైన దాడిలో 50 మందికి పైగా మరణించగా, 500 మంది గాయపడ్డారు.

50 ఏళ్ల కిందట అమెరికాలో తొమ్మిది కోట్ల తుపాకులు ఉన్నట్టు సమాచారం. 2011 లెక్కల ప్రకారం.. 88 కోట్లకు పైగానే ఉన్నాయి. అంతేకాకుండా ఎక్కువశాతం మరణాలు గన్ కాల్చడం వల్లే జరుగుతున్నాయని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అయితే ఈ గన్ కల్చర్ ను అమెరికా ఎందుకు ఆపలేదన్న ప్రశ్న సర్వత్రా ఉత్పన్నమవుతోంది. అంతేకాకుండా దీనిని కొనసాగించడానికి కొందరు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని అంటున్నారు. 2018లో ప్రపంచ వ్యాప్తంగా 3.9 కోట్ల తుపాకులు ఉన్నాయని స్విట్జర్లాండ్లోని స్మాల్ అర్మ్స్ అనే సంస్థ నిర్వహించిన సర్వేలో తెలిపింది. ఇందులో అమెరికాలోనే ప్రతి వందమంది పౌరుల్లో 120 తుపాకులు ఉన్నట్టు పేర్కొంది. అంటే ఇతర దేశాల్లో కంటే అమెరికాలోనే ఎక్కువ మంది తుపాకులు కలిగివున్నారన్నమాట! ఈ రెండేళ్లలో వీటి సంఖ్య మరింత పెరిగినట్టు తెలుస్తోంది. 2023 డిసెంబర్ ఆరోతేదీ నాటికి 12 సామూహిక కాల్పులు జరిగాయి. 1972 నుంచి కొద్ది కాలం వరకు 37 నుంచి 47 శాతం మధ్య తుపాకుల వినియోగం ఉండగా, 2023 సంవత్సరం నాటికి దాదాపు 42 శాతం కుటుంబాల వద్ద కనీసం ఒక తుపాకీ ఉందని స్టాటిస్టా రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. ఇదిలావుండగా, అమెరికాలో గన్ కల్చర్ పెరిగిపోవడానికి నేషనల్ రైఫిల్ అసోసియేషన్ (ఎన్ఆర్ఏ) కారణమని తెలుస్తోంది. వీరు పెద్ద ఎత్తున డబ్బును కలిగి ఉన్నారని, రాజకీయ అండదండలతో గన్ మార్కెట్ ను విస్తృతం చేస్తున్నారని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటి వరకు జరిగింది చాలు... గన్ కల్చర్‌కి ఎండ్ కార్డ్ వేయండి అని సాక్షాత్తు అమెరికన్లే కోరుతుండడం ఇక్కడ గమనించాల్సిన అంశం.

న్యూఢిల్లీ, ముంబైల కంటే 2021-2022 విద్యా సంవత్సరంలో హైదరాబాద్ నుంచి ఎక్కువ మంది విద్యార్థులు అమెరికా వెళ్లారని ఓపెన్ డోర్స్ నివేదిక తెలిపింది. ఆ కాలంలో అమెరికాలో చేరిన 2.6 లక్షల మంది అంతర్జాతీయ విద్యార్థుల్లో 75,000 మంది భారతీయులే కాగా, వీరిలో 30 శాతం మంది హైదరాబాద్‌కు చెందినవారేనని నివేదిక పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరుకు చెందిన 24 ఏళ్ల సాయిష్ వీరాను ఓహియోలోని గ్యాస్ స్టేషన్‌లో తుపాకీతో కాల్చి, హత్య చేశారు. విద్యార్థులు చదువు కోసం డబ్బు సంపాదించడంలో తప్పు లేదు. కానీ, ప్రమాదకర వాతావరణంలో పనిచేయకూడదని అమెరికాలోని తెలుగు విద్యార్థుల సంక్షేమం కోసం పనిచేస్తున్న స్వతంత్ర సంస్థల్లో ఒకటైన అమెరికన్ తెలుగు అసోసియేషన్(ఏటీఏ) విద్యార్థులను హెచ్చరించింది. ఇదిలావుండగా, అమెరికాలో బతుకు అంత శ్రేయస్కరం కాదన్న వాదనలు మరింతగా బలపడుతున్నాయి.

# విద్యావంతులు వేసిన ఎంఎల్సీ ఎన్నికల్లో చెల్లని ఓట్లా ?

తెలంగాణ రాష్ట్రం లోని జరిగిన పట్టభద్రుల, టీచర్స్ ఎన్నికల్లో చెల్లని ఓట్లు ఎక్కువగా ఉండడం ఆందోళన కరమైన విషయం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటు కు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది.ముఖ్యంగా పట్టభద్రుల, టీచర్స్ శాసన మండలి ఎన్నికలలో విద్యావంతులు ముఖ్యంగా డిగ్రీ పూర్తి చేసిన వారు ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు అవుతారు.విద్యావంతులే చెల్లని ఓట్లు వేస్తే నిరక్షరాస్యులైన ప్రజల సంగతేమిటి? గతంలో అనేక ఎన్నికల్లో తక్కువ మెజారిటీ ఓట్లతో విజయం సాధించిన ఫలితాలు ఎన్నో ఉన్నాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్, కేంద్ర ఎన్నికల కమిషన్ , తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టర్లు ముఖ్యంగా ఎన్నికలు నిర్వహించిన జిల్లాల్లోని కలెక్టర్ లు ఓట్లు వేసే విధానం పై ఎంత అవగాహన కల్పించిన ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో నిర్లక్ష్య, నిర్లిప్తత ధోరణి చెల్లని ఓట్లకు దారి తీస్తుంది.కొంతమంది గ్రాడ్యుయేట్ లు, టీచర్స్ ఎన్నికల రోజు ఎన్నికల భూత్ కు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవడంలో శ్రద్ధ చూపలేదు.కొంతమంది వేల రూపాయల చేతులు మారి ఓట్లు వేసారని సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.ఓట్లు వేసిన వారిలో చెల్లని ఓట్లు వేస్తే ఫలితం లో దాని ప్రభావం ఎంతో ఉంటుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకొని వారికి ప్రభుత్వ పథకాలు అందకుండా ఉత్తర్వులు జారీ చేయాలి.పట్టభద్రుల, టీచర్స్ శాసన మండలి ఎన్నికలలో చెల్లని ఓట్లు వేసిన వారి డిగ్రీ రద్దు చేస్తామని ప్రకటించాలి.ఎన్నికల ముందు ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఎన్నికల అధికారులు ఓటు వేసే విధానం పై అవగాహన కల్పించాలి. తెలంగాణ రాష్ట్రం లోని పట్టభద్రుల, టీచర్స్ ఎం.ఎల్.సి.ఎన్నికలలో చెల్లని ఓట్లు ఎక్కువగా ఉండడంతో గెలుపోటములు పై ప్రభావం ఎంతో ఉంది.

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్., 9290826988

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## లార్జ్ క్యాప్ ఎన్ఎఫ్ఓను ఆవిష్కరించిన శామ్కో మ్యుచువల్ ఫండ్

ముంబై: లార్జ్-క్యాప్ స్టాక్స్లో వేయడంపై ప్రధానంగా దృష్టి పెట్టే ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్ "శామ్కో లార్జ్ క్యాప్ ఫండ్"ని సంబంధించిన న్యూ ఫండ్ ఆఫర్ను (ఎన్ఎఫ్ఓ) శామ్కో అసెట్ మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆవిష్కరించింది. 2025 మార్చి 5 నుంచి 2025 మార్చి 19 వరకు ఈ ఎన్ఎఫ్ఓ సబ్స్క్రిప్షన్ కోసం అందుబాటులో ఉంటుంది. అత్యంత నాణ్యమైన, వృద్ధి ఆధారిత అవకాశాలను గుర్తించేందుకు శామ్కోకు స్వంతమైన C.A.R.E. మొమెంటం వ్యూహాన్ని ఉపయోగించి, టాప్ 100 లార్జ్ క్యాప్ కంపెనీలతో వైవిధ్యమైన పోర్ట్ఫోలియోను నిర్మించడం ద్వారా దీర్ఘకాలికంగా పెట్టుబడుల వృద్ధి అవకాశాలను అందించడానికి ఈ ఫండ్ లక్ష్యం. "ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో భారత్లో మిడ్, స్మాల్ క్యాప్లతో పోలిస్తే లార్జ్ క్యాప్ స్టాక్స్ ధరలు ఆకర్షణీయమైన స్థాయిల్లో, పెట్టుబడులకు అనువైనవిగా కనిపిస్తున్నాయి. సుదీర్ఘ సమయం పాటు గణనీయంగా రాణించిన మిడ్, స్మాల్ క్యాప్ విభాగాల్లో వేల్యుయేషన్స్ అధిక స్థాయికి చేరుకున్నాయి. లార్జ్ క్యాప్ షేర్లు రిస్క్కి తగ్గట్లుగా మెరుగైన రాబడులు, స్థిరత్వాన్ని అందిస్తాయి. ఈ నేపథ్యంలో డైనమిక్ రిస్క్ నిర్వహణ, మిగతా వాటితో పోలిస్తే మెరుగైన వృద్ధి గతిని కనబర్చే స్టాక్స్పై ప్రధానంగా దృష్టి పెట్టే మొమెంటం ఆధారితమైన, క్రమ శిక్షణతో కూడుకున్న C.A.R.E. వ్యూహం ద్వారా ఈ అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా శామ్కో లార్జ్ క్యాప్ ఫండ్ను ఆవిష్కరించేందుకు ఇదే సరైన తరుణం. క్రమశిక్షణతో రిస్కులను అధిగమిస్తూ, వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా దీనితో ఇన్వెస్టర్లు ప్రయోజనం పొందగలరు" అని శామ్కో అసెట్ మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో విరాజ్ గాంధీ తెలిపారు.

## పోకో ఎం7 5జి వచ్చేసింది




హైదరాబాద్: భారతదేశంలోని ప్రముఖ పనితీరు ఆధారిత స్మార్ట్ఫోన్ బ్రాండ్, పోకో – తక్కువ ధరకు ఎక్కువ ఫీచర్లను డిమాండ్ చేసే వారి కోసం రూపొందించిన పవర్ ఫుల్ ఆఫర్ తో పోకో ఎం7 5జి ప్రారంభించింది.
అనూహ్యమైన ధర ?9,999 వద్ద, పోకో ఎం7 5 జి తన విభాగంలో 6.88" డిస్ప్లేతో పాటు అల్ట్రా-స్మూత్ 120Hz అడాప్టివ్ రిఫ్రెష్ రేట్ను అందించే ఏకైక స్మార్ట్ఫోన్గా నిలుస్తుంది. మీరు సినిమాలు చూడటం, గేమింగ్ పోకో ఎం7 5జి ను ప్రత్యేక ప్రారంభ ధరపై పొందండి! 6జిబి + 128GB వేరియంట్ను కేవలం ?9,999కి మరియు 8 జిబి + 128జిబి వేరియంట్ను ?10,999కి కొనుగోలు చేయండి - ఇది మొదటి రోజు అమ్మకానికి మాత్రమే ప్రత్యేకమైన ఆఫర్. ప్రత్యేక ధరలు మాత్రమే మొదటి రోజు అందుబాటులో ఉంటాయి. POCO M7 5G అమ్మకం మార్చి 7న, మధ్యాహ్నం 12 గంటలకు ప్రత్యేకంగా Flipkartలో ప్రారంభమవుతుంది.
బడ్జెట్ను అధిగమించకుండా, పెద్ద స్క్రీన్తో వీక్షణ అనుభవాన్ని మరింత మెరుగుపరుచుకునే అనుకూల-స్థాయి స్మార్ట్ఫోన్కు అప్గ్రేడ్ అయ్యేందుకు ఇది మీకు అద్భుతమైన అవకాశం.

## టాటా మోటార్స్ హైడ్రోజన్ ట్రక్ ట్రయల్స్




న్యూఢిల్లీ : 2070 నాటికి నికర-సున్నా ఉద్గారాలను సాధించాలనే భారతదేశ దార్శ నికత దిశగా ఒక మైలురాయి అభివృద్ధిలో, దేశంలో అతిపెద్ద వాణిజ్య వాహన తయారీదారు టాటా మోటార్స్, హైడ్రోజన్-శక్తితో నడిచే హెవీ-డ్యూటీ ట్రక్కుల మొట్టమొదటి ట్రయల్స్ ప్రారంభించింది. సుస్థిరమైన సుదూర కార్గో రవాణా వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచించే ఈ చారిత్రాత్మక ట్రయల్ను కేంద్ర రోడ్డు రవాణా & రహదారుల మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ, కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి జెండా ఊపి ప్రారంభించారు. టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ గిరీష్ వాఘ్, భారత ప్రభుత్వ, రెండు కంపెనీల నుండి ఇతర ప్రముఖ ప్రతినిధులు పాల్గొన్నారు.
ఈ ట్రయల్ను ప్రారంభించిన సందర్భంగా భారత ప్రభుత్వ రోడ్డు రవాణా, రహదారుల మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ మాట్లాడుతూ, "భవిష్యత్తు ఇంధనం హైడ్రోజన్. ఉద్గారాలను తగ్గించడం, ఇంధన స్వావలంబనను పెంచడం ద్వారా భారతదేశ రవాణా రంగ తీరుతెన్ను లను ఇది మార్చగలదు. దీనికి అంతటి అపారమైన సామర్థ్యం ఉంది. ఇటువంటి కార్యక్రమాలు హెవీ-డ్యూటీ ట్రక్కింగ్ లో సుస్థిర చలనశీలతకు మారడాన్ని వేగవంతం చేస్తాయి. సమర్థవంతమైన, తక్కువ-కార్బన్ భవిష్యత్తుకు మనల్ని చేరువ చేస్తాయి. హైడ్రో జన్-శక్తితో నడిచే గ్రీన్, స్మార్ట్ రవాణాను ప్రారంభించే దిశగా ఈ ముఖ్యమైన అడుగులో ముందున్నందుకు టాటా మోటార్స్ను అభినంది స్తున్నాను." అని అన్నారు.
"సుస్థిర, మరియు జీరో-కార్బన్ భవిష్యత్తుకు భారతదేశం పరివర్తన చెందడానికి హైడ్రోజన్ ఒక ముఖ్యమైన ఇంధనం" అని భారత ప్రభుత్వ నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి అన్నారు. "భారతదేశ రవాణా రంగాన్ని డీకార్బనైజ్ చేయ డంలో గ్రీన్ హైడ్రోజన్ సామర్థ్యాన్ని ప్రదర్శించడంలో ఈ ట్రయల్ ప్రారంభం ఒక ముఖ్యమైన ముందడుగు. జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్లో భాగమైన ఈ కార్యక్రమం ప్రపంచ శీతోష్ణస్థితి లక్ష్యాలకు దోహదపడుతూనే ఆవిష్కరణలను ముందుకు నడిపించడానికి, భారతదేశం ఇంధన స్వాతంత్ర్యాన్ని సాధించడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ మార్గదర్శక ప్రయత్నంలో నాయకత్వం వహించినందుకు టాటా మోటార్స్ను నేను అభినందిస్తున్నాను" అని ఆయన అన్నారు.

## హ్యుందాయ్ మోటార్ సిఈఓ ఉద్యోగుల భేటీ



గురుగ్రామ్: హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (HMIL) భారతదేశంలోని గురుగ్రామ్ లోని దాని ప్రధాన కార్యాలయంలో హ్యుందాయ్ మోటార్ కంపెనీ ప్రెసిడెంట్ సిఈఓ. జోస్ మునోజ్ తో ఒక ఆకర్షణీయమైన టౌన్ హాల్ సమావేశాన్ని నిర్వహించింది. టౌన్ హాల్ HMIL ఉద్యోగులకు మిస్టర్ మునోజ్ తో నేరుగా కనెక్ట్ అవ్వడానికి ఒక అమూల్యమైన అవకాశాన్ని అందించింది, వారు భవిష్యత్తు కోసం హ్యుందాయ్ యొక్క ప్రపంచ దృష్టిని చర్చించారు మరియు భారతదేశంలో హ్యుందాయ్ యొక్క వృద్ధి పథంలో వ్యూహాత్మక అంతర్దృష్టులను అందించారు.
హెచ్ఎంఎల్ యొక్క నిబద్ధతను బలోపేతం చేసింది, అదే సమయంలో విస్తృతమైన వ్యూహాత్మక లక్ష్యాలను, కొత్త అవకాశాలను అన్వేషిస్తుంది మరియు సహకారం, ఆవిష్కరణ మరియు శ్రేష్ఠత సంస్కృతిని పెంపొందించింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార వాతావరణంలో స్థిరమైన విజయాన్ని నిర్ధారించడానికి, హ్యుందాయ్ యొక్క కస్టమర్-సెంట్రిక్ ఫిలాసఫీ మరియు నాణ్యత మరియు కస్టమర్ కేర్ యొక్క అత్యున్నత ప్రమాణాలను సాధించడం యొక్క ప్రాముఖ్యతను కూడా అతను నొక్కి చెప్పాడు. అతను 'విక్షిత్ భారత్' నిర్మాణానికి చురుకుగా సహకరించడం ద్వారా భారతదేశం పట్ల హెచ్ఎంఎల్క్క నిబద్ధతకు హెచ్ఎంపి యొక్క తిరుగులేని మద్దతును బలపరిచాడు.
హ్యుందాయ్ మోటార్ కంపెనీ ప్రెసిడెంట్. జోస్ మునోజ్ మాట్లాడుతూ, "నిలకడగా రికార్డు పనితీరును సాధిస్తున్న స్టెల్లార్ HMIL బృందంతో గడపడం చాలా బాగుంది. హెచ్ ఎంఐఎల్ భారతదేశంలో రెండవ అతిపెద్ద ప్రయాణీకుల వాహన తయారీ సంస్థ, ఇది ముఖ్యమైన మరియు అభివృద్ధి చెందుతున్న మార్కెట్. అదే సమయంలో, హ్యుందాయ్ యొక్క ప్రపంచ కార్యకలాపాలలో భారతదేశం మూడవ అతిపెద్ద మార్కెట్హెచ్ఎంఐఎల్ ఐపిఓ భారతదేశంలో కొత్త ఉత్పత్తులు మరియు అదనపు ఉత్పత్తి సామర్థ్యంలో పెట్టుబడి పెట్టడానికి మరియు విస్తరించడానికి HMCకి సహాయపడింది. HMIL ప్రపంచ స్థాయి ఆటోమోటివ్ తయారీ మరియు ప్రాంతీయ ఎగుమతి కేంద్రంగా ఉద్భవించింది మరియు హ్యుందాయ్ యొక్క గ్లోబల్ విజన్లో అంతర్భాగంగా ఉంది అన్నారు.

## మరోసారి నష్టాల్లో సూచీలు.. నిఫ్టీ @ 22,119

### సెన్సెక్స్ 112 పాయింట్లు, నిఫ్టీ 5 పాయింట్లు చొప్పున నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం కూడా నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాల నేపథ్యంలో మన మార్కెట్లూ అదే ధోరణిలో కదలాడాయి. ముఖ్యంగా రిలయన్స్, ఐటీ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. దీంతో సెన్సెక్స్ 73వేల దిగువకు చేరింది. స్మాల్, మిడ్క్యాప్ స్టాక్స్ మాత్రం స్వల్పంగా లాభపడ్డాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాను ముందుగా ప్రకటించినట్లే చైనా, మెక్సికో, కెనడాపై టారిఫ్లను విధించడం మార్కెట్ సెంటిమెంట్ను దెబ్బతీసింది. దీనికి ప్రతిగా కొన్ని అమెరికా ఉత్పత్తులపై చైనా సైతం సుంకాల విధించడం వాణిజ్య యుద్ధ భయాలకు ఆజ్యం పోసింది.
సెన్సెక్స్ ఉదయం 72,817.34 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,085.94) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 72,633.54 - 73,033.18 మధ్య కదలాడింది. చివరికి 96 పాయింట్ల నష్టంతో 72,989.93 వద్ద ముగిసింది. నిఫ్టీ 36.65 పాయింట్ల నష్టంతో 22,082.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 5 పైసలు మేర బలపడి 87.27గా ఉంది.
సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫిన్సర్వ్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్టెల్ షేర్లు నష్టపోయాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జొమాటో, టీసీఎస్, అదానీ పోర్ట్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70.58 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర మళ్లీ 2,900 మార్కు దాటి 2925 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




## ఫెలోషిప్ కోసం టీచ్ ఫర్ ఇండియా 2025 తుది గడువు మార్చి 9, 2025




విద్యా సమానత్వాన్ని పెంపొందించేందుకు అంకితమైన, లాభాపేక్షలేని సంస్థ టీచ్ ఫర్ ఇండియా, తన 2025 ఫెలోషిప్ కోసం తుది గడువును ప్రకటించింది. ఆశావహులైన అభ్యర్థులు బాలల భవిష్యత్తుపై శాశ్వత ప్రభావాన్ని చూపే, రేపటి నాయకులను ప్రేరేపించే అవకాశం ఉంది. దరఖాస్తు చేసుకునేందుకు చివరి గడువు మార్చి 9, 2025.టీచ్ ఫర్ ఇండియా ఫెలోషిప్ అనేది రెండేళ్ల, పూర్తి సమయం, చెల్లింపు కార్యక్రమం. ఇది విస్తృత శ్రేణి నేపథ్యాలు, అనుభవాలకు చెందిన వ్యక్తులను ఒకచోట చేర్చుతుంది. దేశవ్యాప్తంగా 500 కన్నా ఎక్కువ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు మరియు 300 కన్నా ఎక్కువ కంపెనీల నుండి ఫెలోలను ఎంపిక చేస్తారు. ఫెలోషిప్ దరఖాస్తు ప్రక్రియ చాలా కఠినమైనది. భారతదేశంలోని తెలివైన, అత్యంత ఆశాజనకమైన వ్యక్తుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తుంది.
ఎంపికైన అనంతరం, సభ్యులు తక్కువ ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలలు లేదా ఇంగ్లీష్-మీడియం ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి సమయం బోధిస్తారు. అక్కడ వారు భారతదేశంలోని అసమానతల సవాళ్లను అధిగమిస్తూ, విద్యార్థులను మార్గనిర్దేశం చేయడంపై దృష్టి పెడతారు. ఈ కార్యక్రమం సభ్యులకు అమూల్యమైన నాయకత్వ శిక్షణను అందిస్తుంది. వ్యక్తిగత, వృత్తిపరమైన వృద్ధికి దోహదపడే సానుభూతి, చురుకుగా ఆలకించడం, సంబంధాల నిర్మాణం వంటి భావోద్వేగ మేధస్సు నైపుణ్యాలపై దృష్టి పెడుతుంది.
నేటి వరకు, 670కు పైగా ఫెలోలు 2024 కోహోర్ట్లో చేరారు. ఒక సాధారణ లక్ష్యం: విద్యతో మరింత కరుణ మరియు సమానమైన భారతదేశాన్ని నిర్మించడం అనే అంశంతో ఐక్యమయ్యారు. టీచ్ ఫర్ ఇండియా ఫెలోషిప్ను వేరు చేసే వాస్తవం ఎడ్యుకేషన్ లాండ్ స్కేప్ను గణనీయంగా పునర్నిర్మించేందుకు, అర్థవంతమైన మార్పును నడిపించడానికి ఒక ప్రత్యేక అవకాశం. మార్చి 9, 2025

## ఆరోగ్యకరమైన లక్ష్యాలను పునర్నిర్వచించే మిల్లెట్లు

సమతుల్య మరియు స్థిరమైన జీవనశైలిని సాధించడం చాలా మందికి తొలి ప్రాధాన్యతగా ఉంటుంది. ఇప్పుడు అందుబాటులో అనేక ఆహార ప్రత్యామ్నాయాలు ఉన్నప్పటికీ, మిల్లెట్లు ఆరోగ్యం మెరుగుపరచడానికి వైవిధ్యమైన మరియు పోషకాలు అధికంగా ఉండే ఎంపికగా నిలుస్తున్నాయి. ఈ సహజసిద్ధమైన గ్లూటెన్ రహిత ధాన్యాలు ప్రోటీన్, ఫైబర్ మరియు కాల్షియం వంటి ముఖ్యమైన పోషకాలు నిండి ఉంటాయి, ఇవి రోజువారీ ఆహారంలో అమూల్యమైన జోడింపుగా నిలుస్తాయి. కీలకమైన పోషకాలను కలిగి లేనటువంటి శుద్ధి చేసిన ధాన్యాల మాదిరిగా కాకుండా, మిల్లెట్లు వాటి తృణధాన్యాల సమగ్రతను నిలుపుకుంటాయి, అనేక ప్రయోజనాలను అందిస్తాయి. వాటిలో అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది, ఆకలిని నియంత్రించడంలో సహాయపడతాయి మరియు రోజంతా స్థిరమైన శక్తి స్థాయిలను నిలబెట్టుకోవడంలో సహాయపడతాయి. అంతే కాకుండా, వాటి తక్కువ గ్లైసెమిక్ సూచిక వాటిని సమతుల్య రీతిలో రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి, స్పైక్లు లేదా క్రాష్లు లేకుండా స్థిరమైన రీతిలో శక్తిని అందించడానికి అద్భుతమైన ఎంపికగా నిలుపుతాయి. మీ భోజనంలో మిల్లెట్లను



చేర్చుకోవడం సులభం మరియు సంతృప్తికర రంగానూ ఉంటుంది. రుచి, సౌలభ్యాన్ని మిళితం చేసే పోషకమైన అల్పాహార ఎంపిక కోసం మిల్లెట్ ముస్లీ, గ్రానోలా లేదా ఓట్మీల్తో మీ రోజును ప్రారంభించండి. చిరు ధాన్యాలను సలాడ్లు, సూప్లలో లేదా సాంప్రదాయ వంటకాల్లో బియ్యం లేదా గోధుమలకు ప్రత్యామ్నాయంగా కూడా ఉపయోగించవచ్చు. వాటిని బేక్ చేసిన పదార్థాలకు కూడా విస్తరించి, ప్రాసెస్ చేసిన పదార్థాలకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు.

## బ్లూ స్టార్ రూమ్ ఏసీల 150 మోడల్స్ ప్రారంభం



బ్లూ స్టార్ లిమిటెడ్ రాబోయే వేసవి సీజన్ కోసం 'ఫ్లాగ్షిప్ ప్రీమియం' శ్రేణితో సహా 150 మోడల్స్ రూమ్ ఏసీ కొత్త సమగ్ర శ్రేణిని ఈరోజు ఆవిష్కరించింది. లైనప్లో ఇన్ వర్టర్, ఫిక్స్డ్ స్పీడ్ మరియు విండో ACలు ఉన్నాయి, అన్ని ధరల పాయింట్లలో ప్రతి వినియోగదారు సెగ్మెంట్ అవసరాలను పరిష్కరిస్తుంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో తీవ్రమైన వేసవి వేడి మరియు భారత దేశంలో విస్తరిస్తున్న మధ్యతరగతి ప్రజల పునర్వినియోగపరచలేని ఆదాయాల కారణంగా గది ఏసీల డిమాండ్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది. అదనంగా, టైర్ 3, 4 మరియు 5 మార్కెట్ లలో పెరుగుతున్న డిమాండ్తో పాటు రీప్లేస్ మెంట్ కొనుగోలుదారులు మరియు వారి ఇళ్లలో అదనపు గదుల కోసం ACలను కొనుగోలు చేసే వారి ద్వారా ఈ వృద్ధికి ఆజ్యం పోసింది. అంచనాల ప్రకారం, భారతదేశం యొక్క AC పరిశ్రమ ఆర్థిక ఏడాది 30 నాటికి రెట్టింపు అవుతుందని అంచనా వేయబడింది. పెరుగుతున్న ఈ డిమాండ్ను తీర్చడానికి, బ్లూ స్టార్ కొత్త, విభిన్నమైన మరియు అత్యుత్తమ-తరగతి ACలను పరిచయం చేయడానికి దాని తయారీ, R&D మరియు ఇన్నోవేషన్ సామర్థ్యాలను ఉపయోగించుకుంటూ అనేక ఉత్పత్తులను విడుదల చేసింది.

**2025 కోసం కొత్త శ్రేణి ఎయిర్ కండీషనర్లు**

కంపెనీ 3-స్టార్ మరియు 5-స్టార్ కేటగిరీలలో ఒక సమగ్ర శ్రేణి మోడళ్లను ప్రారంభించింది, తీవ్రమైన పరిస్థితుల్లో అధిక కూలింగ్ పనితీరును అందిస్తోంది. ఈ మోడల్లు 0.8 టీఆర్ నుండి 4 టీఆర్ వరకు వివిధ శీతలీకరణ సామర్థ్యాలలో అందుబాటులో ఉన్నాయి, ఆకర్షణీయమైన ధరలు రూ.28,990 నుండి ప్రారంభమవుతాయి.

## 7న లయన్స్ గేట్ ప్లేలో 'రివైండ్'




కాలం ఎవరి కోసం వేచి ఉండదు. లేదా అలా వేచి ఉండేలా చేస్తుందా? మార్చి 7న లయన్స్గేట్ ప్లేలో ప్రత్యేకంగా తెలుగు, హిందీ రెండింటిలోనూ ప్రసారం కానున్న, ఉత్కంఠ రేకెత్తించే తెలుగు సైన్స్ ఫిక్షన్ రొమాన్స్ 'రివైండ్'తో ప్రేమ, కోల్పోవడం, రెండవ అవకాశాలతో మరపురాని చక్కని భావోద్వేగాల ప్రయాణాన్ని ఆస్వాదించేందుకు సిద్ధంగా ఉండండి. క్రాస్వైర్ క్రియేషన్స్ నిర్మించిన కళ్యాణ్ చక్రవర్తి దర్శకత్వం వహించిన, సాయి రోనక్ మరియు అమృత చౌదరి నటించిన ఈ మనస్సును కదిలించే టైమ్ ట్రావెల్ అడ్వెంచర్ మనలో చాలా మంది ఆశ్చర్యపోయే ప్రశ్నను అన్వేషిస్తుంది: భవిష్యత్తును పరిష్కరించేందుకు మీరు నిజంగా గతాన్ని మార్చగలరా? ఈ ఆధునిక ప్రేమకథ కార్తీక్ (సాయి రోనక్) అనే యువ సాఫ్ట్వేర్ డెవలపర్, శాంతి (అమృత చౌదరి)తో మొదటి చూపులోనే ప్రేమలో పడతాడు.
చివరకు ఆమెను ఆకట్టుకుని, ఆమెతో ప్రేమలో పడేందుకు సిద్ధమైనప్పుడు, పరిస్థితులు ఒక్కసారిగా మలుపు తిరుగుతాయి. ఆమెను విధి బలి తీసుకుంటుంది. తమ కథను తిరిగి రాయాలని నిశ్చయించుకున్న కార్తీక్, ఒక కొత్త టెక్నాలజీని కనుగొంటాడు. అది వాస్తవాన్ని మార్చేందుకు అనుమతించే టైమ్ మెషిన్. తమ విధిని అతను మార్చగలడా అనే ఉత్కంఠతో, ఊహించని మలుపులు, గతంలో ఎక్కడా లేని ప్రేమకథతో, రివైండ్ మిమ్మల్ని మొదటి నుంచి చివరి వరకు మీరు ఎక్కడా మిస్ కాకుండా చూసేలా కట్టిపడేస్తుంది.
సినిమా, అందులోని తన పాత్ర గురించి సాయి రోనక్ మాట్లాడుతూ, "రివైండ్ నేను ఇంతకు ముందు చేసిన దానికన్నా భిన్నంగా ఉంటుంది. ఇది కేవలం థ్రిల్లర్ మాత్రమే కాదు, ప్రతి మలుపులోనూ మిమ్మల్ని లోతుగా ఆలోచించేలా చేసే పజిల్.
గతం, వర్తమానం, సరైనది మరియు తప్పుల మధ్య నిరంతరం నలిగిపోయే పాత్రను పోషించడం ఒక తీవ్రమైన అనుభవం. నేను ఇంతకు ముందు రొమాంటిక్ డ్రామాలు, ఫీల్-గుడ్ ఎంటర్టైనర్లు చేసాను. కానీ, ఈ పాత్ర నన్ను పూర్తిగా భిన్నమైన ప్రదేశంలోకి, మరింత లోతుగా, సంక్లిష్టంగా మరియు భావోద్వేగంతో నింపింది" అని వివరించారు.

## నమ్మకంతో పొదుపుకు ప్రోత్సాహం

SUNDARAM FINANCE
Enduring values. New age thinking.

సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, భారతదేశంలో అత్యంత విశ్వసనీయ NBFCలలో ఒకటి, డిజిటల్ డిపాజిట్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది, దీని ద్వారా పొదుపులను మరింత సులభంగా, సురక్షితంగా మరియు అందుబాటులో ఉండేలా చేస్తోంది. 70 సంవత్సరాలకు పైగా ట్రస్ట్ మరియు ఆర్థిక భద్రతకు ప్రతీకగా నిలిచిన సుందరం ఫైనాన్స్, లక్షకు పైగా డిపాజిటర్లతో బలమైన స్థావరాన్ని కలిగి ఉంది. మూడున్నర దశాబ్దాలుగా, సంస్థ డిపాజిట్ల విషయంలో ICRA మరియు క్రిసిల్ నుండి AAA రేటింగ్ను కలిగి ఉంది, ఇది అత్యున్నత స్థాయి భద్రత మరియు విశ్వసనీయతను నిర్ధారిస్తుంది. ఇప్పుడు, సుందరం ఫైనాన్స్తో డిపాజిట్ ఖాతా ప్రారంభించడం కేవలం ఒక క్లిక్ దూరంలో ఉంది! వినియోగదారులు సులభతరమైన, సురక్షితమైన డిజిటల్ ప్రక్రియ ద్వారా తమ డిపాజిట్లను పెట్టుబడి పెట్టవచ్చు, నిర్వహించవచ్చు మరియు మనశ్శాంతితో పాటు ఆకర్షణీయమైన రాబడిని ఆస్వాదించవచ్చు.
"సుందరం ఫైనాన్స్ తరతరాలుగా ఆర్థిక భద్రతలో విశ్వసనీయ భాగస్వామిగా కొనసాగుతోంది. మా డిజిటల్ డిపాజిట్ సదుపాయాన్ని ప్రారంభించడం ద్వారా, పెట్టుబడి ప్రక్రియను మరింత సులభతరం మరియు సమర్థవంతంగా మారుస్తున్నాము. వినియోగదారులు ఇప్పుడు కేవలం ఐదు సులభమైన దశల్లో తమ డిపాజిట్ను పూర్తి చేసి, తక్షణమే E-TDR పొందవచ్చు. పెట్టుబడిదారులు తమ ఆర్థిక భద్రతను మరింత బలోపేతం చేసేందుకు, వ్యక్తిగత డిపాజిటర్లకు నామినీని చేర్చుకోవాలని మేము ప్రోత్సహిస్తున్నాము. అదనంగా, డిపాజిటర్లు ఆటో-మెచ్యూరిటీ చెల్లింపు ఎంపికను కూడా చేసుకోవచ్చు. AAA రేటింగ్ మరియు దశాబ్దాల నమ్మకంతో, వినియోగదారులకు సంపూర్ణ మనశ్శాంతిని అందించేందుకు స్థిరమైన సేవా ప్రమాణాలను నిర్ధారించడమే మా లక్ష్యం" అని మిస్టర్. ధండాయుతాపాణి ఎస్, డిపాజిట్స్ హెడ్ తెలిపారు.

## డికెఎంఎస్ ఇండియా

### ఐఐటి హైదరాబాద్ బ్లడ్ స్టెమ్ సెల్ డొనేషన్ అవగాహన



హైదరాబాద్ – డికెఎంఎస్ ఫౌండేషన్ ఇండియా, బ్లడ్ క్యాన్సర్ మరియు బ్లడ్ డిజార్డర్స్ పై పోరాటానికి అంకితమైన లాభాపేక్షలేని సంస్థ, కాలేజీ ఫెస్ట్ ఎలాన్ & ఎన్ విజన్ 2025 సందర్భంగా ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (IIT హైదరాబాద్)తో కలిసి బ్లడ్ స్టెమ్ సెల్ అవగాహన మరియు డొనేషన్ డ్రైవ్ను విజయవంతంగా నిర్వహించింది. వార్షిక టెక్నో-కల్చరల్ ఫెస్టివల్ యొక్క 16వ ఎడిషన్లో DKMS ఫౌండేషన్ ఇండియా సాంఘిక సంక్షేమ భాగస్వామిగా ఉంది. రక్త క్యాన్సర్లు మరియు ఇతర ప్రాణాంతక రక్త సంబంధిత రుగ్మతలతో పోరాడటానికి భారతదేశంలో బలమైన రక్తపు మూలకణ దాత రిజిస్ట్రీని కలిగి ఉండవలసిన అవసరం గురించి యువతకు అవగాహన కల్పించడానికి మరియు ప్రేరేపించడానికి DKMS ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంది.
ఈ భాగస్వామ్యం ద్వారా, డ్రైవ్లో 350 మంది విద్యార్థులు సంభావ్య రక్త మూలకణ దాతలుగా నమోదు చేసుకోవడానికి ముందుకు వచ్చారు, ఈవెంట్ ప్రభావవంతంగా ఉంది. విద్యార్థుల భాగస్వామ్యం కీలకమైన ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయడంలో యువత శక్తిని పునరుద్ఘాటించింది.
ఎలాన్ & ఎన్విజన్ 2025 యొక్క ఓవరాల్ కోఆర్డినేటర్ మెహుల్ శ్రీవాస్తవ మాట్లాడుతూ డికెఎంఎస్ ఫౌండేషన్తో అనుబంధించడం ద్వారా మేము అవగాహన పెంచుకోగలిగాము, కానీ కొంత మార్పు తీసుకురావడానికి మరియు నిజమైన చర్య తీసుకునేలా విద్యార్థులను శక్తివంతం చేయగలిగాము. సంభావ్య రక్త స్టెమ్ సెల్ దాతగా నమోదు చేసుకోవడం వల్ల ఒక రోజు ఒక ప్రాణాన్ని రక్షించవచ్చునే వాస్తవం మా విద్యార్థి సంఘం మరియు తోటివారితో సమానంగా ప్రతిధ్వనించింది. అన్నారు.

## సామ్సంగ్ గెలాక్సీ ఏ56 5జి, గెలాక్సీ ఏ36 5జిల విడుదల




గురుగ్రామ్ 5: భారత దేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, ఈరోజు అద్భుతమైన మేధస్సుతో కూడిన గెలాక్సీ ఏ56 5 జి, మరియు గ గెలాక్సీ ఏ36 5జిల లను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది, సృజనాత్మకతను తిరిగి ఊహించుకోవడానికి అద్భుతమైన శోధన మరియు దృశ్య అనుభవాలను కలిగి ఉంది. పూర్తిగా కొత్త డిజైన్ భాషతో, కొత్త గెలాక్సీ A సిరీస్ స్మార్ట్ఫోన్లు మెరుగైన మన్నిక మరియు పనితీరును కలిగి ఉంటాయి, అలాగే బలమైన భద్రత మరియు గోప్యతా రక్షణను సైతం కలిగి ఉంటాయి.

## ఆటో కాంప్ పరిశ్రమ లక్ష్యం, 100 బిలియన డాలర్ల ఎగుమతులు




న్యూఢిల్లీ భారతదేశ ఆటో కాంపోనెంట్ పరిశ్రమ 100 బిలియన్ డాలర్ల ఎగుమతులను లక్ష్యంగా చేసుకుని గణనీయమైన పురోగతికి చేరువలో ఉంది, బోస్టన్ కన్సల్టింగ్ (గ్రూప్) తాజా నివేదిక ప్రకారం "ఎగుమతులను పునరుద్ధరించడం: ఆటో కాంపోనెంట్ పరిశ్రమ కోసం ఎగుమతి వృద్ధి యొక్క తదుపరి దశగా" చెప్పవచ్చు. ఈ ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించేందుకు సమగ్రమైన, బహుముఖ వ్యూహాన్ని నివేదిక అందజేస్తుంది. మొదట, క్లాసికల్ కాంపోనెంట్లను రెట్టింపు చేయడం ద్వారా, US మరియు యూరప్ మార్కెట్లపై దృష్టి సారించి నివేదికలో వివరించిన 11 ఉత్పత్తి కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా భారతదేశం ఇంక్రిమెంటల్ ఎగుమతుల్లో మరో $40–60 బిలియన్లను జోడించవచ్చు. ACMA ప్రెసిడెంట్ శ్రద్ధా సూరి మార్వా, భారతదేశ ఆటో కాంపోనెంట్ పరిశ్రమలో గణనీయమైన పురోగతిని నొక్కి చెప్పారు. "మేము సానుకూల వాణిజ్య సంతులనాన్ని మాత్రమే సాధించలేదు, కానీ ఆటో-నిర్దిష్ట వినియోగ సందర్భాలలో, మిగులు మరింత ఎక్కువగా ఉంటుంది, ఇది సుమారుగా $ – 1.5 Bnకి చేరుకుంటుంది. మేము ఈ వృద్ధి పథాన్ని కొనసాగించడానికి కట్టుబడి ఉన్నాము మరియు ముందున్న ఎగుమతులలో $100 బిలియన్ల ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించు కున్నామన్నారు.

## ఇండియాలో దక్షిణాఫ్రికా టూరిజం రోడ్షో 2025



భారతీయ మార్కెట్ పై తన నిబద్ధతను బలోపేతం చేస్తూ, రెయిన్బో నేషన్ కు ప్రయాణం మరియు పర్యాటకాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో దక్షిణాఫ్రికా టూరిజం దాని వార్షిక ఇండియా రోడ్ షో యొక్క 2025 ఎడిషన్ను సగర్వంగా అందజేస్తుంది. భారతీయ వాణిజ్య భాగస్వాములతో సన్నిహితంగా ఉండటానికి మరియు రెండు దేశాల మధ్య పర్యాటక సంబంధాలను బలోపేతం చేయడానికి ఈ చొరవ కీలక వేదికగా కొనసాగుతోంది. మార్చి 18 నుండి 20 వరకు. ఈ సందర్భంగా మంకోటీవా మాట్లాడుతూ, "భారత మార్కెట్లో మా ప్రయాణం అసాధారణమైనది కాదు. మా 2024 రోడ్షో 12,000 వాణిజ్య సమావేశాలకు దారితీసింది, 160,000 కంటే ఎక్కువ తక్షణ లీడ్లను సృష్టించింది- దక్షిణాఫ్రికాకు బలమైన డిమాండ్కు నిదర్శనం. 2024లో, భారతదేశం దక్షిణాఫ్రికాకు 75,541 మంది పర్యాటకుల రాకను నమోదు చేసింది, ఇది కోవిడ్-పూర్వ స్థాయిల నుండి 79% రికవరీని సూచిస్తుంది. బలమైన ఊపుతో, మేము 2025లో 16% రాకపోకల పెరుగుదలపై దృష్టి సారిస్తున్నాము. ఈ రోడ్షో ద్వారా, మేము భారతీయ ప్రయాణ వాణిజ్య భాగస్వాములతో పరస్పర చర్చను మరింతగా పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము, వారికి పర్యాటక వృద్ధిని వేగవంతం చేయడానికి అవసరమైన అంతర్దృష్టులు మరియు సాధనాలను సమకూర్చడం. అని అన్నారు.

# ఉక్రెయిన్ తర్వాత ఐరోపానే..!

● అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సరికొత్త వ్యూహం
● లాటిన్ అమెరికా దేశాలతో కూటమి ఏర్పాటుకు సన్నాహాలు
● ఈ నేపథ్యంలో ఐరోపాకు దూరంగా జరుగుతున్నారని ప్రచారం

వాషింగ్టన్ : ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా అధ్యక్షుడి ఓవల్ ఆఫీస్ లోనే వాగ్వాదానికి దిగడంపై ట్రంప్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాక జెలెన్ స్కీ ఐరోపా దేశాల వద్దకు వెళ్లడం.. అవి ఆయనకు మద్దతు ప్రకటించడం దీనికి ఆజ్యం పోసింది. ఈయూను కూడా దూరం పెట్టి కొత్త కూటమికి ఊపిరి పోయాలని నిర్ణయించినట్లు న్యూయార్క్ పోస్టు కథనం ప్రచురించింది. జెలెన్‌స్కీతో భేటీ తర్వాత వేగంగా పావులు కదుపుతున్నారు. తాజాగా ఆ దేశానికి సైనిక సాయం కట్ చేశారు. అదే సమయంలో లాటిన్ అమెరికా దేశాలతో బలమైన సంబంధాలను నెలకొల్పుకొని.. ఓ కూటమిని ఏర్పాటుచేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి సోమవారం (అమెరికా కాలమానం ప్రకారం) సమావేశం కానున్నట్లు ఆ పత్రిక పేర్కొంది. దీనిలో భాగంగానే జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్ట్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోలు ఉక్రెయిన్ బాధ్యతను ఐరోపా మిత్రదేశాలు తీసుకొనేటట్లు చేయడంపై చర్చించే అవకాశం ఉంది. ఐరోపా సంక్షోభాల నుంచి అమెరికా దృష్టి మళ్లించి.. లాటిన్ అమెరికా కూటమి ఏర్పాటుచేయడంపై దృష్టిపెట్టేలా చేయాలన్నది వీరి ప్రణాళికగా తెలుస్తోంది. దీనిలోభాగంగా ఎల్ సాల్వడోర్, వెనుజువెలా ప్రతిపక్ష నేత, అర్జెంటీనా అధ్యక్షుడు వారి దృష్టిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో సోమవారం అమెరికా జాతీయ భద్రతా సలహాదారు వాల్ట్ విలేకర్లతో మాట్లాడుతూ.. "ఐరోపా వాసులే ఐరోపా భద్రతకు నాయకత్వం వహించడాన్ని మేము స్వాగతిస్తాం. అమెరికా ప్రజల సహనానికి ఓ హద్దు ఉంటుంది. వారి సంపదకు ఓ పరిమితి ఉంటుంది. ఇక వారి ఆయుధ సంపదేమీ అపరిమితం కాదు. ఇక మాట్లాడాల్సిన సమయం ఆసన్నమైంది" అని కొంత కఠవుగానే పేర్కొన్నారు. ఇక మాస్కో-కీవ్ మధ్య శాంతి ఒడంబడిక చాలా దూరంలో ఉంది అని చేసిన వ్యాఖ్యలపై కూడా ట్రంప్ సోమవారం ట్రూత్ సోషల్లో స్పందించారు. "ఇది జెలెన్ స్కీ చేసిన చెత్త ప్రకటన. దీనిని అమెరికా ఎక్కువ కాలం సహించదు. వాషింగ్టన్, ఐరోపా మద్దతున్నంతకాలం ఈ వ్యక్తి అక్కడ శాంతి ఉండాలని కోరుకోడు. ఈ సమావేశాల్లో ఐరోపా అతడికి మద్దతుగా ఉందని పేర్కొన్నారు. కానీ, అమెరికా లేకుండా వారు ఏమీ చేయలేరు" అని పేర్కొన్నారు.



# భారత పారిశ్రామిక వృద్ధికి ఎంఎస్ఎంఈ రంగం వెన్నెముక

● ప్రపంచం ప్రస్తుతం రాజకీయ అనిశ్చితిని ఎదుర్కొంటోంది ● 10 ఏళ్లలో సంస్కరణలు, ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకత, సమ్మిళిత వృద్ధికి నిబద్ధత ● స్థిరత్వం మరియు సంస్కరణల హామీ పరిశ్రమలో కొత్త విశ్వాసం ● జన్ విశ్వాస్ 2.0 బిల్లుపై తమ సర్కారు పనిచేస్తోంది ● బడ్జెట్ అనంతర వెబినార్లను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్సు ● ప్రసంగించిన ప్రధానమంత్రి మోడీ



న్యూఢిల్లీ: దేశ వృద్ధికి ఇంజిన్గా ఎంఎస్ఎంఈ బీ తయారీ, ఎగుమతులు మరియు అణుశక్తి మిషన్లుబీ నియంత్రణ, పెట్టుబడి మరియు వ్యాపారాన్ని సులభతరం చేయడం సంస్కరణలపై వెబినార్లు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా బడ్జెట్ అనంతర వెబినార్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ, తయారీ మరియు ఎగుమతిపై బడ్జెట్ అనంతర వెబినార్లు చాలా ముఖ్యమైనవని వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్ ప్రభుత్వ మూడవ పదవీకాలంలో మొదటి పూర్తి బడ్జెట్ అని ప్రస్తావిస్తూ, ఈ బడ్జెట్లో అత్యంత ముఖ్యమైన అంశం దాని అమలు అని, ఇది అంచనాలను మించిందని ఆయన నొక్కి చెప్పారు. అనేక రంగాలలో, ప్రభుత్వం నిపుణులు ఊహించిన దానికంటే మించి చర్యలు తీసుకుందని మోదీ ఎత్తి చూపారు. ఈ బడ్జెట్లో తయారీ మరియు ఎగుమతికి సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారని కూడా ఆయన హైలైట్ చేశారు. దేశం దశాబ్ద కాలంగా స్థిరమైన ప్రభుత్వ విధానాలను గురించి మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలలో భారతదేశం సంస్కరణలు, ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకత మరియు సమ్మిళిత వృద్ధికి నిబద్ధతను చూపించిందని ప్రధానమంత్రి హైలైట్ చేశారు. స్థిరత్వం మరియు సంస్కరణల హామీ పరిశ్రమలో కొత్త విశ్వాసాన్ని తెచ్చిందని ఆయన నొక్కి చెప్పారు. తయారీ మరియు ఎగుమతిలో ప్రతి వాటాదారునికి రాబోయే సంవత్సరాల్లో ఈ స్థిరత్వం కొనసాగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ధైర్యమైన చర్యలు తీసుకోవడానికి మరియు దేశానికి తయారీ మరియు ఎగుమతి కోసం కొత్త మార్గాలను తెరవడానికి వాటాదారులను ప్రోత్సహిస్తూ, ప్రపంచంలోని ప్రతి దేశం భారతదేశంతో తన ఆర్థిక భాగ స్వామ్యాన్ని బలోపేతం చేసుకోవాలని కోరుకుంటున్నట్లు మోదీ హైలైట్ చేశారు. ఈ భాగస్వామ్యం యొక్క పూర్తి ప్రయోజనాన్ని తయారీ రంగం తీసుకోవాలని ఆయన కోరారు.

"ఏ దేశ అభివృద్ధికి అయినా స్థిరమైన విధానం మరియు మెరుగైన వ్యాపార వాతావరణం చాలా ముఖ్యమైనవి" అని ప్రధానమంత్రి అన్నారు, కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వం జన్ విశ్వాస్ చట్టాన్ని ప్రవేశపెట్టి, సమ్మతిని తగ్గించడానికి ప్రయత్నాలు చేసిందని ఆయన ఎత్తి చూపారు. వ్యాపార సౌలభ్యాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిలో 40,000 కంటే ఎక్కువ సమ్మతిని తొలగించారని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాయామం కొనసాగాలని నొక్కి చెబుతూ, ప్రభుత్వం సరళీకృత ఆదాయపు పన్ను నిబంధనలను ప్రవేశపెట్టిందని మరియు జన్‌విశ్వాస్ 2.0 బిల్లుపై పనిచేస్తోందని మోదీ పేర్కొన్నారు. ఆర్థికే తర రంగంలో నిబంధనలను సమీక్షించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేశా మని, వాటిని ఆధునికంగా, సరళంగా, ప్రజలకు అనుకూలంగా మరియు నమ్మకంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ వ్యాయామంలో పరిశ్రమ యొక్క ముఖ్యమైన పాత్రను ఆయన హైలైట్ చేశారు. పరిష్కరించడానికి ఎక్కువ సమయం పట్టే సమస్యలను గుర్తించాలని, ప్రక్రియలను సరళీకృతం చేయడానికి మార్గాలను సూచించాలని మరియు వేగవంతమైన మరియు మెరుగైన ఫలితాలను సాధించడానికి సాంకేతి కతను ఎక్కడ ఉపయోగించవచ్చో మార్గనిర్దేశం చేయాలని ఆయన వాటాదా రులను ప్రోత్సహించారు. "ప్రపంచం ప్రస్తుతం రాజకీయ అనిశ్చితిని ఎదుర్కొంటోంది మరియు మొత్తం ప్రపంచం భారతదేశాన్ని వృద్ధి కేంద్రంగా చూస్తోంది" అని శ్రీ మోదీ అన్నారు, కోవిడ్ సంక్షోభ సమయంలో, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించినప్పుడు, భారతదేశం ప్రపంచ వృద్ధిని వేగవంతం చేసిందని ఆయన అన్నారు. ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడం మరియు సంస్కరణలను వేగవంతం చేయడం ద్వారా ఇది సాధించబడిందని ఆయన అన్నారు. ఈ ప్రయత్నాలు ఆర్థిక వ్యవస్థపై కోవిడ్ ప్రభావాన్ని తగ్గించాయని, భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా మారడానికి సహాయపడిందని ఆయన నొక్కి చెప్పారు.

"భారతదేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు వృద్ధి ఇంజిన్గా మిగిలిపోయింది మరియు సవాలుతో కూడిన పరిస్థితులలో దాని స్థితిస్థాపకతను నిరూపించుకుంది" అని ఆయన అన్నారు. సరఫరా గొలుసు లో అంతరాయాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తాయని, ప్రపంచానికి అధిక-నాణ్యత ఉత్పత్తులను ఉత్పత్తి చేసే మరియు నమ్మకమైన సరఫరాను నిర్ధారించే నమ్మకమైన భాగస్వాములు అవసరమని ఎత్తి చూపుతూ, భారతదేశం ఈ అవసరాన్ని తీర్చగలదని, దేశానికి ఒక ముఖ్య మైన అవకాశాన్ని అందిస్తుందని మోదీ నొక్కి చెప్పారు. పరిశ్రమ కేవలం ప్రేక్షకులుగా ఉండకూడదని, చురుకుగా వారి పాత్రను వెతకాలని మరియు అవకాశాలను సృష్టించుకోవాలని ఆయన కోరారు. దేశం స్నేహపూర్వక విధానాలను కలిగి ఉన్నందున మరియు ప్రభుత్వం పరిశ్రమతో భుజం భుజం కలిపి నిలబడటం వలన గతంతో పోలిస్తే నేడు ఇది సులభం అని ఆయన ఎత్తి చూపారు. ప్రపంచ సరఫరా గొలుసులో అవకాశాలను వెతకడంలో మరియు సవాళ్లను స్వీకరించడంలో బలమైన సంకల్పం, నిష్పాక్షికత కోసం ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. ప్రతి పరిశ్రమ సమిష్టిగా ఒక అడుగు ముందుకు వేస్తే, వారు గణనీయమైన పురోగతిని సాధించగలరని ఆయన నొక్కి చెప్పారు.

## వంతారాలో పులి పిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని మోదీ



అహ్మదాబాద్: గుజరాత్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ (PM Modi) రిలయన్స్ నిర్వహిస్తున్న వన్యప్రాణుల పునరావాసం, సంరక్షణ కేంద్రమైన వంతారాను మంగళవారం ప్రారం భించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ కుటుంబ సమేతంగా మోదీకి స్వాగతం పలికారు. అనంతరం అనంత్ అంబానీతో కలిసి ప్రధాని మోదీ వంతారా మొత్తం కలియదిరిగారు. వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో పునరావాసం పొందుతున్న వివిధ రకాల జంతువులతో ప్రధాని సరదాగా గడిపారు. పులి, సింహం పిల్లలతో కాసేపు ఆడుకున్నారు. సింహాల పిల్లలకు, జిరాఫీలకు ఆహారం అందించారు. అలాగే, జంతువుల కోసం ఏర్పాటు చేసిన ఎమ్మార్ఐ, సీటీ స్కాన్, ఐసీయూ వంటి సదుపాయాలు కలిగిన పశువైద్య వన్యప్రాణుల ఆసుపత్రిని వీక్షించారు.

## యుద్ధ విమానాల తయారీలోకి ప్రైవేటు రంగం

### డిఫెన్స్ ప్యానెల్ క్లియరెన్స్



న్యూఢిల్లీ: భారత్లో యుద్ధ విమానాల తయారీలోకి ప్రైవేటు రంగం కూడా అడుగుపెట్టేందుకు మార్గం మరింత సుగమం అయింది. తాజాగా దీనికి సంబంధించి డిఫెన్స్ ఎంపవర్మెంట్ కమిటీ ఈ మేరకు పలు సూచనలు చేసింది. తేలికపాటి యుద్ధవిమానం తేజస్ ఉత్పత్తిని వేగవంతం చేసేందుకు ఐదుగురు సభ్యుల కమిటీని ఇటీవల నియమించిన విషయం తెలిసిందే. ఇది తాజాగా రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్కు నివేదిక సమర్పించింది. తాజాగా ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ.. రక్షణ మంత్రి ఈ సూచనల అమలును దశలవారీగా చేపట్టాని తెలిపారని పేర్కొన్నారు. వాయుసేన చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ కొన్ని నెలల నుంచి భారత్లో తేజస్ ఉత్పత్తి, డెలివరీల్లో జాప్యంపై బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. ఓ పక్క వాయుసేన ఆపరేషనల్ స్క్వాడ్రన్ల సంఖ్య పడిపోతుండటంపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కమిటీకి రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ అధ్యక్షతవహించారు. తాజాగా ఇది స్వల్పకాల, మధ్యకాల, దీర్ఘకాలంలో తీసుకోవాల్సిన చర్యలతో తేజస్ తయారీల్లోని సమస్యలను అధిగమించవచ్చని పేర్కొంది. ముఖ్యంగా ప్రైవేటు రంగాన్ని భాగస్వామిని చేయడంతో ఈ సమస్యలను అధిగమించవచ్చని పేర్కొంది. వాయుసేన వచ్చే 20 ఏళ్లలో వివిధ వేరియంట్లకు చెందిన దాదాపు 350 తేజస్ విమానాలను వినియోగించాలని భావిస్తోంది. కానీ, అమెరికా నుంచి ఇంజిన్ల రాకలో జాప్యం, మందకొడి ఉత్పత్తి వంటి కారణాలతో ప్రణాళిక అమల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకొంది.

## మహారాష్ట్ర మంత్రి ధనంజయ్ ముండే రాజీనామా

### బీడ్ సర్పంచ్ హత్య కేసులో ఆరోపణలు



బీడ్ : మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో సర్పంచ్ దారుణ హత్య వ్యవహారం రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ధనంజయ్ ముండే తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. సర్పంచ్ సంతోష్ దేశ్‌ముఖ్ హత్య కేసులో ఆయనపై ఆరోపణలు రావడంతో మంత్రి పదవికి రాజీనామా చేయాలని ధనంజయ్ ముండేను సీఎం దేవేంద్ర ఫడణవీస్ ఆదేశించినట్లు సమాచారం. దీంతో ఆయన తన రాజీనామాను సమర్పించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

దీనిపై ఫడణవీస్ మాట్లాడుతూ ముండే రాజీనామాను తాను ఆమోదించి.. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్కు పంపానని మీడియాకు తెలిపారు.

ఎన్సీపీ అజిత్ పవార్ వర్గంలో కీలకనేత అయిన ధనంజయ్ ముండే సొంత జిల్లా బీడ్‌లో మసాజోగ్ గ్రామ సర్పంచి సంతోష్ దేశ్‌ముఖ్‌ను కిడ్నాప్ చేసి ఆ తర్వాత చిత్రహింసలకు గురిచేసి చంపిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ హత్యోదంతానికి సంబంధించిన కేసులో మంత్రి సన్నిహితుడు వాల్మిక్ కరాడ్‌ను పోలీసులు అరెస్టు చేశా రు. దీంతో ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేశాయి.

మరోవైపు, మంత్రి ధనంజయ్ ముండేకు గట్టి మద్దతు ఇస్తున్న ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్‌కు, మంత్రికి వ్యతిరేకంగా ఉన్న ఆధారాలను తాను సమర్పించినట్లు సామాజిక కార్యకర్త అంజలి దమానియా పేర్కొనడంతో మంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్లు మళ్లీ మొదలయ్యాయి. ఎన్సీపీ (శరద్ పవార్) కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుప్రియా సూలే సైతం ధనంజయ్ ముండే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ నేపథ్యంలో ఇటీవల ధనంజయ్ మాట్లాడుతూ.. తనను మంత్రి పదవికి రాజీనామా చేయాలని సీఎం దేవేంద్ర ఫడణవీస్ లేదా డిప్యూటీ సీఎం అజిత్ పవార్ చెప్తే వెంటనే రాజీనామా చేస్తానన్నారు.

# రాష్ట్రాల వైఫల్యం వల్లే పెరిగిన ఔషధ ధరలు

● సామాన్యులకు అందుబాటులో లేకుండాపోయాయి ● రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే ప్రైవేటు ఆస్పత్రులకు ప్రోత్సాహకం ● తమ ఫార్మసీల నుంచే ఔషధాలు కొనుగోలు చేయాలని వత్తుళ్లు ● పొంత బంధుగణంకు సంబంధించిప మందులే అమ్మకాలు ● తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింసిన సుప్రీం కోర్టు



దిల్లీ: అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫల మయ్యాయని సుప్రీం కోర్టు) ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే ప్రైవేటు ఆస్పత్రులకు ప్రోత్సాహకంగా మారిందని వ్యాఖ్యా నించింది. ప్రైవేటు ఆస్పత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో కూడిన మందులను కొనుగోలు చేయిస్తున్నాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్పై తాజాగా సుప్రీంలో విచారణ జరిగింది. తమ ఫార్మసీల నుంచే ఔషధాలు కొనుగోలు చేయాలని రోగులను బలవంతం చేయకుండా ప్రైవేటు ఆసుపత్రులకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. నియంత్రణ చర్యలు తీసుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, దానివల్ల రోగులు దోపిడీకి గురవు తున్నారని పేర్కొన్నారు. పిటిషనర్ వాదనతో సుప్రీం ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే చోట తక్కువ ధరకు లభిస్తున్నప్పుడు, దానిని తమ ఫార్మసీలోనే కొనుగోలు చేయాలని ప్రైవేటు ఆసుపత్రులు బలవంతం చేయకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ముఖ్యంగా సమాజం లోని పేద వర్గాలకు ప్రాణాధార ఔషధాలు అందుబాటు ధరల్లో లభించడం కష్టమై పోయిందని వ్యాఖ్యానిం చింది. పౌరులు ఈ రకమైన దోపిడీకీ గురికాకుం డా రక్షించేందుకు తగిన మార్గ దర్శకాలు రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది.

**ప్రాథమిక హక్కులు వడ్డించిన విస్తరి కాదు**

ఇదే విషయమై గతంలో సుప్రీంకోర్టు రాష్ట్రాలకు నోటీసులు ఇచ్చింది. వాటికి ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బిహార్, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి. కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ధరల నియంత్రణ ఆదేశాలపైనే తాము ఆధారపడతామని పేర్కొన్నాయి. అత్యవ సర ఔషధాలు అందుబాటు రేటులో లభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలను నిర్ణయిం చినట్లు తెలిపాయి. ఆసుపత్రిలోని ఫార్మసీలోని మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏదీ లేదని కేంద్రం కోర్టుకు సమాధానమచ్చింది.

# అమెరికా-చైనా టారిఫ్ వార్

● డ్రాగన్ ప్రతీకార సుంకాలు
● చైనా ఉత్పత్తులపై అమెరికా 20 శాతం సుంకాలు
● అగ్రరాజ్య ఉత్పత్తులపై సుంకాలు విధింపు

బీజింగ్: టారిఫ్లను రెట్టింపు చేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాకు షాక్ ఇవ్వగా.. తాజాగా డ్రాగన్ గట్టి బదులిచ్చింది. యూఎస్ నుంచి దిగుమతి అవుతోన్న వస్తువులపై 10 నుంచి 15 శాతం ప్రతీకార సుంకాలు విధించింది. సోయాబీన్, పోర్క్, ఇతర ఉత్పత్తులపై 10 శాతం, చికెన్, మొక్కజొన్న, పత్తి వంటి ఉత్పత్తులపై 15 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించింది. మార్చి 10 నుంచి అవి అమల్లోకి వస్తాయని చైనా ఆర్థిక మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇదిలా ఉంటే.. ఇప్పటికే చైనా ఉత్పత్తులపై 10 శాతం సుంకాలు విధించిన ట్రంప్.. ప్రస్తుతం దానిని 20 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. ఈమేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ఆయన సంతకం చేశారు. ఫెంటనిల్ డ్రగ్స్ అక్రమరవాణాను అడ్డుకో వడంలో బీజింగ్ విఫలమ వడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని అధ్యక్షుడు తెలిపారు. అందుకే టారిఫ్‌లను రెట్టింపు చేస్తు న్నట్లు వెల్లడించారు. కెనడా, మెక్సికో దిగు మతులపై 25 శాతం సుంకాల విషయంలో ఎలాంటి మార్పు లేదని ట్రంప్ వెల్లడించారు. మార్చి 4 (అమెరికా కాలమానం ప్రకారం) నుంచి అవి యథావిధిగా అమల్లోకి వస్తాయని స్పష్టంచేశారు. దీనికి ప్రతిగా ట్రూడో కూడా అగ్రరాజ్యంపై సుంకాలు విధించారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ఆల్కహాల్, పండ్లు సహా 107 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై తాము కూడా 25% సుంకం విధిస్తున్నట్లు వెల్లడించారు. ఇవి కూడా మంగళవారం నుంచే అమల్లోకి వస్తున్నట్లు తెలిపారు. ట్రంప్ సుంకాల దెబ్బకు అమెరికా మార్కెట్లు కుదేలయ్యాయి. ఈ ప్రభావం ఆసియా-పసిఫిక్, ఆస్ట్రేలియా మార్కెట్ల పైనా పడింది.



# సింగరేణి - ఆర్‌వీయూఎన్‌ఎల్ ఆధ్వర్యంలో 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు

● 1500 మెగావాట్ల సోలార్, 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు ● రాజస్థాన్ విద్యుత్ సంస్థ తో కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసేందుకు చరిత్రాత్మక ఒప్పందం ● రాష్ట్ర ప్రభుత్వం చొరవతో జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు ● రాజస్థాన్ ముఖ్య మంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు ● చరిత్రాత్మక ఒప్పందం, సింగరేణి విస్తరణలో గొప్ప ముందడుగు ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ● పరస్పర సహకారంతో మరిన్ని ప్రాజెక్టులు ● రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ ● ఇతర రాష్ట్రాల్లో భారీ ప్రాజెక్టుతో జాతీయ స్థాయి కంపెనీగా సింగరేణికి గుర్తింపు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో మరో గొప్ప వ్యాపార విస్తరణకు నాంది పడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోని విద్యుత్ సంస్థతో కలిసి సంయుక్తంగా 3100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందడుగు వేసింది. రాజస్థాన్ లోని జైపూర్ లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాజస్థాన్ ఇంధన శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సమక్షంలో సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ అధికారులు ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పం దం ఒక చరిత్రాత్మక ఘట్టమని, త్వరలోనే ఇది కార్యాచరణలోకి వస్తోందని, సింగరేణి వ్యాపార విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం ఇది ఎంతగానో దోహదం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అపార బొగ్గు నిల్వలతో థర్మల్ విద్యుత్కు నిలయంగా.. రాజస్థాన్ రాష్ట్రం సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా దేశంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాయన్నారు. పురోగతి పంథాలో సాగుతున్న ఈ రెండు రాష్ట్రాలు తమ భౌగోళిక పరిస్థితులను అవకాశాలుగా మలచుకోవడానికి పరస్పర సహకారంతో ముందుకు రావడంతో దేశ ఇంధన రంగంలో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టినట్లు అయిందన్నారు. తెలంగాణ - రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందన్నారు. ఇరు సంస్థలు జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నాయని, పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలకు ఈ ఒప్పందం ఎంతో దోహదపడనున్నదని పేర్కొ న్నారు. ముఖ్యంగా వినియోగదారులకు చవకైనా విద్యుత్ను అందించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజస్థాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ రాష్ట్ర విద్యుత్తు శాఖ కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో మాత్రమే ఇటువంటి ఒప్పందాలు చేసుకొందని, ఇప్పుడు దక్షిణాదిలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాక థర్మల్, సోలార్ విద్యుత్ రంగాలలో అనుభవం ఉన్న సింగరేణితో ఒప్పందం కుదరడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. సింగరేణికి గల అనుభవం రీత్యా ఒప్పందంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులతో పాటు రానున్న కాలంలో మరిన్ని కొత్త ప్రాజెక్టులు కూడా సింగరేణితో కలిసి పని చేయడానికి తమ రాష్ట్ర విద్యుత్ శాఖ సానుకూలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషన్ చీఫ్ సెక్రటరీ అలోక్, తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ శ్రీకృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్ శ్రీ డి.సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఒప్పంద వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈ ఒప్పందం ప్రకారం 1,600 మెగావాట్ల (2x800మె.వా) థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతోపాటు 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. మొత్తం పెట్టుబడిలో సింగరేణి సంస్థ 74 శాతం వాటాను, రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 26 శాతం వాటాను చెల్లించనున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం తన వాటా కింద చెల్లించాల్సిన 26 శాతం ధనాన్ని సోలార్, మరియు థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన స్థలాలు, మౌలిక సదుపాయాల రూపంలో కాగా, సింగరేణి తన వాటాగా అంగీకరించిన 74 శాతాన్ని ధన రూపంలో చెల్లించనుంది. ప్లాంట్ల ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని అన్ని రకాల అనుమతులతో సింగరేణికి ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించనున్నది. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి డిస్కములతో ఒప్పందాలు (పీపీఏ) తదితర అంశాలను రాజస్థాన్ ప్రభుత్వ విద్యుత్ శాఖ వారు చేపట్టనున్నారు. పరస్పర అవగాహనతో లాభదాయకంగా ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తారు. ఒక్కసారిగా మారిపోనున్న సింగరేణి ముఖచిత్రం సింగరేణి సంస్థ ఇప్పటివరకు కేవలం తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై తన బొగ్గు ఉత్పత్తి మరియు థర్మల్, సోలార్ రంగాలలో అడుగు పెట్టి విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది.

ప్రస్తుతం 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఏర్పాటు చేయగా అదే ప్రదేశంలో మరో 800 మెగా వాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. అలాగే ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2026 నాటికి 450 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి బొగ్గు సంస్థల్లో నెట్ జీరో కంపెనీగా నిలవాలని ప్రణాళికా బద్ధంగా ముందుకుపోతుంది. వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ వద్ద ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్రాజెక్టును చేపట్టింది. ఇది మరో 30 రోజుల్లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఇదే ప్రాంతంలో 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగిస్తుంది.

ఇదిలా ఉండగా ఈరోజు రాజస్థాన్ ప్రభుత్వంతో చేసుకుంటున్న 3,100 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక ప్రాజెక్టుల ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలవనుంది. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో, సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఈ ఒప్పందం కోసం గత ఏడాదికాలంగా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయన రాజస్థాన్ రాష్ట్రాన్ని సందర్శించి సోలార్ ప్లాంట్లకు అనువైన ప్రదేశాలను అన్వేషించి రావడం జరిగింది. సింగరేణి సంస్థకు పటిష్టమైన ఆర్థిక పునాది, భవిష్యత్తును కల్పించడం కోసం ఈ ఒప్పందం కీలకంగా మారనుంది.

## రక్షణ బడ్జెట్‌ను భారీగా పెంచనున్న చైనా..!

● గతేడాది 232 బిలియన్ డాలర్ల మేర రక్షణ బడ్జెట్‌ను ప్రకటించిన చైనా ● ఈ సారి దీన్ని మరింత పెంచేందుకు సిద్ధం



బీజింగ్: చైనా తన రక్షణ బడ్జెట్‌ను భారీగా పెంచే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చింది. గతేడాది 232 బిలియన్ డాలర్ల మేర రక్షణ బడ్జెట్ ను ప్రకటించిన డ్రాగన్.. ఈ సారి దీన్ని మరింత పెంచేందుకు సిద్ధమైంది. శక్తి సామర్థ్యాల ద్వారానే శాంతి, సార్వభౌ మత్వాన్ని కాపాడు కోవచ్చని చైనా అభిప్రాయపడింది. ప్రధాని లీ కియాంగ్ ప్రధాన బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న వేళ రక్షణ బడ్జెట్ పెంపు సమాచారం బయటకు వచ్చింది. చైనా తన సైనిక సామర్థ్యాలను బలోపేతం చేసే పనిలో నిమగ్నమైంది. ఎయిర్ క్రాఫ్టుల తయారీ, అత్యాధునిక సాంకేతిక కలిగిన యుద్ధ నౌకల నిర్మాణంతో సాయుధ దళాలను ఆధునీకరించే పనిలో పడింది. ఇందుకోసం ఏటా భారీగా ఖర్చు పెడుతోంది. గతేడాది 232 బిలియన్ డాలర్లతో రక్షణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 7.2శాతం ఎక్కువ. ఈ రక్షణ వ్యయంపై నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి స్పందిస్తూ.. బలమైన శక్తితోనే శాంతిని పరిరక్షించుకోవచ్చని అభిప్రాయపడ్డారు.

## ట్రంప్ రష్యా గూఢచారి 'క్రస్నోవ్' అంట..?

● ప్రచారంలోకి వస్తున్న కుట్రకోణాలు..!
● రష్యాతో ఉక్రెయిన్ శాంతి ఒప్పందం చేసుకొనేలా ఒత్తిడి
● అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై పుతిన్ ఏజెంట్ అంటూ కథనాలు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టాక మరోసారి రష్యాతో సంబంధాలపై రకరకాల ప్రచారాలు మొదలయ్యాయి. ఆయన తాజాగా ఉక్రెయిన్ యుద్ధాన్ని వేగంగా ముగించడం కోసం పుతిన్తో చర్చలు జరపడం.. జెలెన్‌స్కీపై ఒత్తిడి పెంచడం వంటివి చోటు చేసుకొన్నాయి. ఈ నేపథ్యంలో గత వారం నుంచి పలు మీడియా సంస్థల్లో ట్రంప్ ఒకప్పుడు కేజీబీ గూఢచారి అని ఓ మాజీ సోవియట్ అధికారి పోస్టును ఉటంకిస్తూ వార్తలు రాస్తున్నాయి. ఇలా ప్రచారంలో ఉన్నవాటిని ప్రస్తావిస్తూ మిర్రర్ పత్రిక ఓ కథనం ప్రచురించింది. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో పుతిన్ ను విమర్శించేందుకు ఆయన అంగీకరించకపోవడం, ఐరోపా మిత్రదేశాలను దూరం చేసుకోవడం వంటివి ఈ ప్రచారాలకు ఆజ్యం పోస్తున్నాయి.

**1980ల్లో కేజీబీ నియమించుకొందా..?:** 1980ల్లో వ్యాపారవేత్తగా ఉన్న సమయంలో కేజీబీ ట్రంప్‌ను తన ఏజెంటుగా నియమించినట్టు గతంలో సోవియట్ ఇంటెలిజెన్స్ అధిపతిగా చేసిన అల్నూర్ ముస్సాయేవ్ సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. 1987లో ట్రంప్ను నియమించుకొన్నట్లు పేర్కొన్నాడు. అల్నూర్ దీనికి ఎటువంటి ఆధారాలు చూపించలేదు. సోవియట్ విచ్ఛిన్నం తర్వాత ఆయన కజకిస్థాన్లో పనిచేశారు. ఇక ట్రంప్ కోడ్నేమ్ 'క్రస్నోవ్'గా పేర్కొన్నారు. ట్రంప్నకు సంబంధించిన కీలక సమాచారం గుప్పిట పెట్టుకొని రష్యా పావులు కదుపుతోందన్నది దీని సారాంశం. ట్రంప్నకు మగువలు, ఆర్థిక సహకారం వంటి కారణాలతో పుతిన్ ఆయన్ను గుప్పిట పెట్టుకొని ఉండొచ్చని కూడా ప్రచారం జరుగుతోంది. అసలు పుతిన్ మంచి వ్యక్తి అనుకొని దానిని ఆయన ముందుకు తీసుకెళుతున్నట్లు భావిస్తున్నారు.

**జెలెన్‌స్కీపై ద్వేషంతో..:** 2020 ఎన్నికల్లో సాయం చేయనందుకు ట్రంప్ ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీని ద్వేషిస్తున్నారని చెబుతున్నారు. నాడు బైడెన్ కుమారుడు హంటర్ కు ఉక్రెయిన్లో ఉన్న వ్యాపారాలపై దర్యాప్తు చేయాలని ట్రంప్ కోరిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారాన్ని ఆయన లాయర్ రూడీ గులియానీ నడిపించిన విషయం తెలిసిందే. అనంతరం ట్రంప్ ఫోన్కాల్ బయటకు రావడంతో ఈ వ్యవహారం వివాదాస్పదంగా మారిన విషయం తెలిసందే.

**ట్రంప్‌నకు రష్యన్ సంపన్నుల సాయం..?:** డొనాల్డ్ ట్రంప్‌నకు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో రష్యా కుబేరులు, వ్యాపారవేత్తలు, మాఫియా సాయం చేసి ఉండొచ్చని ఓ మాజీ ఇంటెలిజెన్స్ అధికారి పేర్కొన్నట్లు మిర్రర్ పత్రిక పేర్కొంది. దీంతో ఆయన్ను బెదిరించి, బుజ్జగించి ఇలా చేయిస్తోందనే ఊహాగానాలూ ఉన్నాయి. ఇలాంటి కుట్రకోణాలపై కథనాలు దాదాపు వారం రోజులుగా పశ్చిమ దేశాల పత్రికల్లో వస్తున్నాయి. ఇప్పటికే డెమొక్రటిక్ పార్టీకి చెందిన బెర్నీ శాండర్స్ వంటి నేతలు వీటిని బలపర్చేలా ప్రకటనలు కూడా విడుదల చేయడం మొదలుపెట్టారు. అమెరికా రాజకీయాల్లో ప్రత్యర్థులను రష్యా ఏజెంట్లని చెప్పడం ఇదే తొలిసారి కాదు. గతంలో తులసీ గబార్డ్ కూడా ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొన్నారు.

# ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య విజయంపై హర్షం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గెలుపొందిన మల్కా కొమురయ్య విజయం అభినందనీయమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. ప్రముఖ విద్యావేత్త, సామాజికవేత్త మల్క కొమురయ్య ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాలకు, తెలంగాణ ప్రజలకు బీజేపీ విజయానికి కృషిచేసిన కార్యకర్తలకు, ప్రతిఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఏ ఆకాంక్షల కోసమైతే, ఉపాధ్యాయులు బీజేపీని గెలిపించారో వాటి సాధనకు బీజేపీ కృషిచేస్తుందన్నారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దగ్గరకు వస్తున్న తరుణంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఏమయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి చెప్పేదొకటి చేసేదొకటి అన్న విధంగా వ్యవహరిస్తుందన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన తీరు మార్చుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఏ ఎన్నిక జరిగిన రాష్ట్రంలో బిజెపి గెలుపొందడం ఖాయమని అన్నారు.

## వ్యవస్థకు మీడియా నాలుగో స్తంభం

# ప్రజా అవసరాల కోసం పనిచేయాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ మార్చి 4, 2025న గయానా, నేపాల్, శ్రీలంక, టాంజానియా మరియు సురినామ్ నుండి విచ్చేసిన 26 మంది మీడియా నిపుణుల కోసం రెండు వారాల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది. భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఐటీఈసీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడుతోన్న ఈ శిక్షణా కార్యక్రమం మార్చి 15, 2015న ముగుస్తుంది. డాక్టర్ శశాంక్ గోయెల్, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డైరెక్టర్ జనరల్, డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ – ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, జర్నలిజం మీడియా సంబంధాలు కేవలం వృత్తులు మాత్రమే కాదని అన్నారు. ఇవి అన్ని ప్రజాస్వామ్య సమాజాలకు మూల స్తంభాలు. ప్రజల గొంతుకగా పనిచేస్తాయి. అధికారాన్ని బాధ్యతాయుతంగా నడిపిస్తాయి, సమాచార ఆధారిత నిర్ణయాలను సులభతరం చేస్తాయి. పాలనలో పారదర్శకతను ప్రోత్సహిస్తాయని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ శశాంక్ గోయల్ మాట్లాడుతూ, గయానా, నేపాల్, శ్రీలంక, టాంజానియా సురినామ్ దేశాల సాంస్కృతిక వారసత్వం దృష్ట్యా వేగంగా అభివృద్ధి చెందుతున్న మీడియా రంగంలో, వారి మీడియా నిపుణుల నైపుణ్యాలు, పరిజ్ఞానాన్ని నిరంతరం సుసంపన్నం చేయడం, వైవిధ్యపరచడం అవసరమని అన్నారు. ఈ దేశాలు ఆర్థిక అభివృద్ధి, ప్రపంచ సమాజంలో ఏకీకరణ దిశగా తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నప్పుడు, స్వేచ్ఛాయుతమైన, బాధ్యతాయుతమైన పత్రికా వ్యవస్థ ప్రజాస్వామ్యాన్ని పెంపొందించడంలో, సామాజిక–ఆర్థిక పురోగతిని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది అని ఆయన అభిప్రాయపడ్డారు. డాక్టర్ శశాంక్ గోయల్ గతంలో సాంప్రదాయ మీడియా -- అంటే వార్తాపత్రికలు, రేడియో, టెలివిజన్ -- ప్రపంచవ్యాప్తంగా ప్రజా సమాచార ప్రసారాలలో గణనీయమైన ప్రభావం చూపాయని అన్నారు. అయితే, సోషల్ మీడియా ఆవిర్భావం – దాని వేగం మరియు ప్రజలకు చేరువతో– మీడియా ప్రపంచంలో గొప్ప మార్పును తీసుకొచ్చిందని అభిప్రాయపడ్డారు. అంతేగాక, కృత్రిమ మేధస్సు వార్తా పరిశ్రమలో విప్లవాత్మక మార్పులను తెస్తోంది. వేగంగా మారుతున్న పరిస్థితుల్లో, మీడియా నిపుణులు ఖచ్చితత్వం, నిష్పక్షపాతం, నైతిక ప్రవర్తన సూత్రాలను అనుసరించడం ద్వారా సత్యాన్వేషణలో తమ బాధ్యతను నిర్వర్తించాలి అని ప్రకటిస్తూ, సాంప్రదాయ మీడియా మరియు నూతన మీడియా శక్తిని పౌరులకు దగ్గర కావడానికి ఉపయోగించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ శశాంక్ గోయల్ గ్లోబలైజేషన్ తరంగం ప్రపంచాన్ని ఒక గ్లోబల్ గ్రామంగా మార్చిందని, మీడియా నిపుణులు తమ దృక్పథాన్ని విస్తృతం చేయడం, వివిధ సమస్యలను సరైన దృష్టికోణంలో అర్థం చేసుకోవడం ప్రపంచ ఉత్తమ పద్ధతుల నుండి సమాచారం తీసుకొని సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం ఇప్పుడు అవసరమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కోర్సు మాన్యువల్ను విడుదల చేశారు.
డాక్టర్ మాధవి రావులపాటి, కోర్సు డైరెక్టర్, ఈ శిక్షణా కార్యక్రమం కేవలం తరగతి గదికి మాత్రమే పరిమితం కాదని ఇందులో, ఇతర విషయాలతో పాటు, ప్రముఖ మీడియా హౌస్లకు మాత్రమే కాకుండా హైదరాబాద్, వరంగల్, నాగార్జునసాగర్ డ్యామ్ వంటి చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలకు క్షేత్ర సందర్శనలు కూడా ఉంటాయి. మీడియా నిపుణులకు జర్నలిజం మీడియాకు సంబంధించిన సమస్యలను వాటి నిజమైన సంపూర్ణ సందర్భంలో అర్థం చేసుకునే సుసంపన్న అవకాశాన్ని అందిస్తుంది అని పేర్కొన్నారు. ఆమె సభకు స్వాగతం పలికి, కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీఐ ఫ్యాక్టరీని తుక్కుగా అమ్మేందుకు కుట్ర

- ఆదిలాబాద్ ఆయువుపట్టను బీజేపీ అమ్మేస్తుంది
- సిర్పూర్ పేపర్ మిల్లును కేసీఆర్ తెరిపించి నడిపిస్తున్నారు
- మోడీ తలుచుకుంటే ఆదిలాబాద్ సిసిఐ తెరుచుకోదా?
- తెలంగాణ ప్రయోజనాలంటే బీజేపీకి పట్టింపు లేదంటూ కేటీఆర్ వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: ఆదిలాబాద్లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫ్యాక్టరీని తుక్కు కింద అమ్మేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సిద్ధం కావడం దుర్మార్గమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ అన్నారు. సీసీఐని పునఃప్రారంభిస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి, ఓట్లు దండుకున్న బీజేపీ, ఇప్పుడు ఆ సంస్థను స్క్రాప్ కింద అమ్మాలనుకోవడం ప్రజలను వంచించడమే అని ఆయన విమర్శించారు. బీజేపీ అంటే నమ్మకం కాదు అమ్మకం అంటూ పేర్కొన్నారు. సీసీఐ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు, వారి ఆర్తనాదాలు కేంద్ర ప్రభుత్వానికి వినిపించడం లేదా అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల టౌన్షిప్, 48 మిలియన్ టన్నుల లైమ్స్టోన్ నిల్వలతో సకల వనరులు కలిగిన ఈ సంస్థను అంగడి సరుకుగా మార్చిన పాపం మోడీ ప్రభుత్వానిదని ఆయన మండిపడ్డారు. సిసిఐ కి చెందిన ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్క కట్టి ఆన్లైన్లో అమ్మడానికి టెండర్లు పిలవడం బీజేపీ ప్రభుత్వ దగుల్బాజీ తనానికి నిదర్శనమని మండి పడ్డారు. నిర్మాణ రంగంలో సిమెంట్కు ఉన్న డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని సీసీఐని పునఃప్రారంభించి కార్మికులను ఆదుకోవాలని పదుల సార్లు కేంద్ర మంత్రులను తమ ప్రభుత్వం కోరినా, కనీసం వారు కనికరించకపోవడం ఆదిలాబాద్ ప్రజలకు వెన్నుపోటు పొడవడమే అన్నారు.

## జనసేన ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

- తెలంగాణ నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలి
- భవిష్యత్తులో తెలంగాణలో జనసేన విస్తరించడమే లక్ష్యం
- ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల్లోకి
- జనసేన ఆవిర్భావ వేడుకల తర్వాత కార్యాచరణ
- ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం
- జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, జనసేన రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ లోని పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం నుండి జిల్లాల నాయకులు, నియోజకవర్గం నేతలు పార్టీ కార్యకర్తలు తరలి రావాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేమూరి శంకర్ గౌడ్ కోరారు. దీనిలో భాగంగా మంగళవారం హైదరాబాదులో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి లోని వైష్ణవి గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. 14వ తేదీన జనసేన నేతలు భారీ ఎత్తున తరలివచ్చి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ హోదాలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న పార్టీ ఆవిర్భావ సభ ఇది అని చిత్రాడ సభ వేదికగా పార్టీకి సంబంధించిన పలు అంశాలను అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడిస్తారని ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి జనసేన ప్రతినిధులు పిఠాపురంలో జరిగే జనసేన వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. జనసేన పార్టీని మరింత




బలోపేతం చేసేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచన మేరకు తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీని బలోపేతం చేసేందుకు పవన్ కళ్యాణ్ సూచనలు చేయనున్నారని వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు నాయకులు సైతం సిద్ధంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జనసేన ఇంచార్జ్ రాధారం రాజలింగం, ప్రచార కమిటీ కన్వీనర్ రామ్ తుల్లూరి, సంపత్ నాయక్, రామకృష్ణ, సతీష్ రెడ్డి, కొల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం కీలక ఆదేశాలు

- మార్చి 22 లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని ఆదేశం
- మార్చి 25న తదుపరి విచారణ..తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, రాష్ట్ర ప్రభుత్వం, ఈసీకి నోటీసులు జారీ

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం లకు నోటీసులు జారీచేసింది.
మార్చి 22 లోగా ఈ నోటీసులకు సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి 25కి వాయిదా వేసింది. బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై జస్టిస్ బి.ఆర్. గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ ధర్మాసనం ఈ కేసును విచారించగా.. ఈ సందర్భంగా జస్టిస్ బి.ఆర్. గవాయి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. రీజనబుల్ టైమ్ అంటే గడువు ముగిసే వరకు అనడమా? ప్రజాస్వామ్య విధానాలకు సరైన సమయం అవసరం. ఎంత సమయం కావాలో చెప్పండి. ఆపరేషన్ సక్సెస్, పేషంట్ డెడ్ అనే తీరు సరికాదు అంటూ వ్యాఖ్యానించారు. మరోవైపు, బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది ఆర్యామ సుందరం వాదనలు వినిపించారు. ఆయన తన వాదనలో గత ఏడాది బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఫిరాయించారని స్పీకర్కు ఫిర్యాదు చేశామని.. ఆ తర్వాత హైకోర్టులో విచారణ జరిగిందని తెలిపారు. అలాగే సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ రివర్స్ చేసిందని.. అది జరిగి ఏడాది పూర్తయిందని తెలుపుతూ, కేసు విచారణను కావాలని ఆలస్యం చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కేసులో బీఆర్ఎస్ తరఫున వాదిస్తున్న సీనియర్ కౌన్సిల్ ఆర్యామా సుందరం అనర్హతపై నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం చేయడం ఒక ఎత్తుగడగా మారిందని విమర్శించారు. న్యాయపరమైన సత్వర పరిష్కారం కోసం సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ కేసులో సుప్రీంకోర్టు జారీ చేసిన నోటీసులు, వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశం కానున్నాయి.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

## విద్యార్థుల కోసం హెల్ప్ లైన్ నెంబర్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసింది. మొదటి సంవత్సరం పరీక్షలు.. నేటి నుంచి అంటే.. మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9 లక్షల మందికిపైగా విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. వీరి కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు1,532 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసింది. మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈసారి కూడా ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని బోర్డు అధికారులు విద్యార్థులకు సూచించారు. ఇక నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్య.. విద్యార్థులకు ఓఎంఆర్ పత్రాన్ని అందజేస్తారు. వీటిని విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది.
విద్యార్థుల కోసం బోర్డు కీలక నిర్ణయాలు
ఈసారి ఇంటర్ హాల్టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీనిని స్కాన్ చేస్తే పరీక్షా కేంద్రం లొకేషన్ సులువుగా తెలుసుకోవచ్చు.
పరీక్షకు ఒక రోజు ముందు కేంద్రాన్ని పరిశీలిస్తే అన్ని విధాలా మంచిది.
ప్రశ్నపత్రంపై సీరియల్ నెంబరు ముద్రిస్తున్నారు. దీంతో ఏ నెంబర్ ఉన్న పేపర్.. ఏ విద్యార్థికి వెళ్తుందో సులువుగా తెలుస్తుంది. ఒకవేళ అది బయటకు వచ్చినా వెంటనే ఏ పరీక్షా కేంద్రం, ఏ విద్యార్థిదనే విషయాన్ని సులభంగా గుర్తించవచ్చు. ఈ పరీక్షల వేళ.. స్మార్ట్ వాచ్లతోపాటు అనలాగ్ వాచ్లను సైతం నిషేధిస్తున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ సారి పరీక్షల వేళ.. చేతి గడియారాలనూ కూడా అనుమతించడం లేదు.
ఇంటర్ బోర్డు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)ని ఏర్పాటు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోని సీసీ కెమెరాలను ఈ కేంద్రంతో అనుసంధానించారు. మొత్తం 75 మంది సిబ్బంది.. ఈ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించనున్నారు.
విద్యార్థుల పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఈ హెల్ప్లైన్ నెంబరు 92402 05555 ను సంప్రదించవచ్చునని బోర్డు కార్యాలయం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్లో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైనాయి. మార్చి 1వ తేదీ నుంచి మొదటి సంవత్సరం, మార్చి 3వ తేదీ నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమైనాయి. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు.. హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకొనేందుకు వాట్సప్ నెంబర్ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే

## అసెంబ్లీ స్పీకర్కు ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ

- నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు ఇప్పటివరకు సమాధానాలు లేవు
- సకాలంలో సమాధానాలు పొందడం శాసనసభ సభ్యుల హక్కు



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అసెంబ్లీ స్పీకర్కు లేఖ రాశారు. అసెంబ్లీ సమావేశాల్లో తాను అడిగిన ప్రశ్నలకు సంబంధించిన వివరాల విషయమై లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖలో నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు ఇప్పటివరకు సమాధానాలు రాలేదని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ బిజినెస్ రూల్స్ 52(1) ప్రకారం, శాసనసభ్యులు అడిగిన నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు రాతపూర్వక సమాధానాలను సభా టేబుల్పై అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఉందని హరీశ్ రావు లేఖలో గుర్తు చేశారు. అయితే, గడిచిన అసెంబ్లీ సమావేశాల్లో తాను అడిగిన ప్రశ్నలకు ఇప్పటివరకు సమాధానాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం, నియోజకవర్గం ప్రయోజనాల కోసం అసెంబ్లీలో ప్రశ్నలు అడగడం, వాటికి సకాలంలో సమాధానాలు పొందడం శాసనసభ సభ్యుల హక్కు అని ఆయన స్పష్టం చేశారు. తాను అడిగిన ప్రశ్నలకు వెంటనే సమాధానాలు ఇవ్వాలని, ఇందుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని హరీశ్ రావు స్పీకర్ను అభ్యర్థించారు.

## ఆస్ట్రేలియాపై గ్రాండ్ విక్టరీ..

# ఫైనల్కు టీమిండియా

- నాలుగు వికెట్ల తేడాతో విజయం
- టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఆసిస్
- 49.3 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 264 పరుగులు
- చక చకా వికెట్లు తీసిన భారత బౌలర్లు




ఛాంపియన్స్ ట్రోఫీ–2025( సెమీ ఫైనల్లో భాగంగా ఆస్ట్రేలియా పై టీమిండియా ఘన విజయం సాధించింది. ఆసిస్ నిర్దేశించిన 264 పరుగుల లక్ష్యాన్ని 48.1 ఓవర్లలో ఛేదించింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఆసిస్ 49.3 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 264 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో హెడ్(39), స్టీవ్ స్మిత్(73), లబుషేన్(29), కారీ(61) రాణించారు. కీలక బ్యాట్స్మెన్లు స్వల్ప స్కోరుకే పెవీలియన్ చేరడంతో తక్కువ స్కోరుకే పరిమితం అయ్యారు. ఇక భారత() బౌలర్లలో మహ్మద్ షమీ మూడు వికెట్లు, వరుణ చక్రవర్తి, రవీంద్ర జడేజా చెరో రెండు వికెట్లు, అక్షర్ పటేల్, హర్దిక్ పాండ్యా చెరో వికెట్ తీశారు.
ఇక 265 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా( బ్యాటర్లలో శుభ్మన్ గిల్(8) నిరాశపర్చినా.. రోహిత్ శర్మ(28) పర్లేదు అనిపించారు. ఆ తర్వాత విరాట్ కోహ్లీ(84), శ్రేయాస్ అయ్యర్(45)లు అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరి అనంతరం అక్షర్ పటేల్(27), కేఎల్ రాహుల్ (42), హర్దిక్ పాండ్యా(28) రాణించి జట్టుకు విజయాన్ని అందించారు. డూ ఆర్ డై మ్యాచ్ కావడంతో ఎవరూ లైట్ తీసుకోకుండా సమిష్టి ప్రదర్శన చేశారు. మొత్తంగా 48.1 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి.. నాలుగు వికెట్ల తేడాతో గెలుపొందారు. ఇక ఆస్ట్రేలియా బౌలర్లలో ఆడమ్ జంపా రెండు వికెట్లు తీయగా, కూపర్, నాథన్, బెన్ తలో వికెట్ తీశారు.
అంతకు ముందు ఈ తొలి సెమీఫైనల్ లో మొదటి బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు. మెల్లిమెల్లిగా భారీ స్కోరే చేసింది. ఈ మ్యాచ్ లో 49.3 ఓవర్స్ లో.. 264 పరుగులు చేసిన ఆస్ట్రేలియా ఆల్ అవుట్ అయింది. మొదట్లో బాగానే ప్రారంభించిన ఆస్ట్రేలియా ఆ తర్వాత స్కోర్ చేసే ప్రయత్నంలో వికెట్లు కోల్పోయింది. దీంతో 264 పరుగులు చేయగలిగింది. దుబాయ్ పిచ్ పైన ఇంతలా కొట్టిందంటే గొప్పే అని చెప్పుకోవచ్చు.
మొన్న 249 పరుగులకే టీమిండియా కట్టడి అయినప్పటికీ న్యూజిలాండ్ జట్టును ఓడించగలిగింది. కానీ టీమిండియా కంటే ఎక్కువగానే ఆస్ట్రేలియా స్కోర్ చేయడం జరిగింది. ఈ మ్యాచ్ లో 49.3 ఓవర్స్ లో.. 264 పరుగులు చేయడం జరిగింది ఆస్ట్రేలియా. ఇక ఈ మ్యాచ్ లో టీమిండియా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో ఆస్ట్రేలియా 300 క్రాస్ చేయలేకపోయింది. లేకపోతే 300 పరుగులు కాదు 350 కొట్టేవాళ్ళు. ఇండియాకు తలనొప్పిగా




మారిన ట్రావిస్ హెడ్ ను తొందరగానే అవుట్ చేశారు టీమిండియా ఆటగాళ్లు. ఈ మ్యాచ్ లో హెడ్ 33 బంతుల్లో 39 పరుగులు చేసి మంచి టచ్ లోకి వచ్చాడు. అప్పటికే అతనికి ఒక లైఫ్ కూడా వచ్చింది. ఈ తరుణంలోనే మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని బరిలోకి దింపాడు రోహిత్ శర్మ. ఇక వరుణ్ చక్రవర్తి దెబ్బకు గిల్ కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు హెడ్. అటు కూపర్ ను టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ డక్ అవుట్ చేయడం జరిగింది. రెండు తొందరగానే వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా. ఓ దశలో పుంజుకుంది. ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవెన్ స్మిత్ 73 పరుగులతో రఫ్ఫాడించాడు. అటు లబుషంగే కూడా 29 పరుగులు చేసి టచ్ లోకి వచ్చాడు. అయితే ఈ ఇద్దరిని టీమిండియా బౌలర్లు తొందరగానే అవుట్ చేశారు.



## ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలపై పోరాడుతాం

- ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం
- ప్రభుత్వ బడి పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తాం
- కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలో టిపిటిఎఫ్ను ఆదరించిన ఉపాధ్యాయ ,అధ్యాపకులకు ఉద్యమాభి వందనాలు టిపిటిఎఫ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:కరీంనగర్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో టిపిటిఎఫ్ ఆశయాలు,విధానాలతో ఏకీభవించి ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాలు బలపరిచిన టి పి టి ఎఫ్ అభ్యర్థి వై.అశోక్ కుమార్ గారి వైపు నిజాయితీగా నిలబడి మొదటి ప్రాధాన్యతా ఓట్లు వేసిన 2621 మంది ఉపాధ్యాయ అధ్యాపకులకు మరియు మద్దతుగా నిలిచిన ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలకు టిపిటిఎఫ్ పక్షాన ఉద్యమాభి వందనాలు తెలుపుతున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో విద్యారంగం సంక్షోభంలో ఉంది. పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో, భౌతిక వనరులను అభివృద్ధి పరచడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నది. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేటాయిస్తున్న నిధులను పరిశీలిస్తే విద్యారంగం పట్ల ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుంది. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య దొరుకుతుందనే నమ్మకం ప్రజల్లో లేకుండాపోయింది. దీని ఫలితంగా ప్రైవేటు,కార్పోరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉన్నాయి. విద్య మొత్తం ప్రభుత్వ ఆధీనంలో కొనసాగడానికి , విద్యార్థులకు నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందించుటకు, తరగతి గదిలో సమస్యలు లేని ఉపాధ్యాయుడిని నిలబెట్టుటకు, ఉపాధ్యాయుల మరియు విద్యారంగం పక్షాన నిలబడి టిపిటిఎఫ్ నిరంతరం పోరాడుతుందని తెలుపుతున్నాము. విద్యారంగంలో శరవేగంగా వస్తున్న ప్రైవేటీకరణ కార్పొరేటీకరణకు కు వ్యతిరేకంగా కలిసివచ్చే సంఘాలతో ఐక్య ఉద్యమాలను నిర్మిస్తాం. ప్రభుత్వం ఎన్నికలలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు, విద్యా రంగంలో కాంట్రాక్టు వ్యవస్థ రద్దు, కేజీబీవీ టీచర్లకు రెగ్యులరైజేషన్, పర్యవేక్షణ పోస్టులలో టీచర్లకు ప్రమోషన్లు తదితర సమస్యలతో పాటు మాడల్ స్కూల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్ల, విద్యార్థుల సమస్యల పరిష్కారానికై, పెండింగు బిల్లుల,డీఏ ల విడుదలకు, పీఆర్సీ అమలుకు మెజారిటీ ఉపాధ్యాయుల మద్దతును కూడగట్టి ఉద్యమిస్తాం.ఇప్పటివరకు టీచర్లు అనుభవిస్తున్న సౌలభ్యాలన్ని ఉద్యమాల ద్వారానే సాధించబడ్డాయనే వాస్తవాన్ని గ్రహించి, ఉపాధ్యాయ విద్యారంగ అపరిష్కృత సమస్యలకై ఉద్యమబాట పట్టాలని కోరారు.

## తెలుగుదేశంపై దుష్ప్రచారం తగదు



**టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్**

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః తెలుగుదేశం పార్టీ పై దుష్ప్రచారం చేయడం తగదని ఆ పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో ఐపీఎస్ అధికారి సీఐడీ చీఫ్ పి.వి సునీల్ కుమార్ ను తన విధుల నుండి సస్పెండ్ చేసిన విషయం తెల్సిందే. ఐతే అది పాలన యంత్రాగం తీసుకొన్న నిర్ణయమే గాని అది తెలుగు దేశం పార్టీ చేసిందనడం సరికాదన్నారు. ముఖ్యంగా కొందరు రాజకీయ లబ్ధి కోసం. ఆ. అధికారి కీ కులం కార్డు తొడిగి తమ రాజకీయ లబ్ధి కోసమే ఈ చవకబారు ప్రకటనలతో తెలుగు దేశం పార్టీ కీ అపఖ్యాతి అంటించాలని చూస్తున్నారని ఈసందర్భంగా దశరథ్ పేర్కొన్నారు. వివిధ సందర్భాలలోగతంలో తన పలుకుబడితో బడుగు బలహీనవర్గాలకు చెందిన అనేక మందిని వేధించిన సంఘటనలో సునీల్ కుమార్ ఒకరని పేర్కొన్నారు. ముఖ్యంగా గతంలో బలహీన వర్గాలకు చెందిన అనేక మంది వ్యక్తులపై అధికారం ఉందికదా అని చెప్పి ఇష్టా రాజ్యాంగా పోలీస్ వ్యవస్థల్ని భ్రష్టుపట్టించి కేవలం దళితులను టార్గెట్ చేసింది ఈ సునీల్ కుమార్ కాదా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని దశరథ్ హెచ్చరించారు.

# 'రాబిన్‌హుడ్'లో గుర్తుపెట్టుకునే క్యారెక్టర్ చేశాను



హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై నిర్మిస్తోంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ విలేకరుల సమావేశంలో రాబిన్‌హుడ్ విశేషాలు పంచుకున్నారు.

**రాబిన్‌హుడ్ జర్నీ ఎలా అనిపించింది ?**

సినిమా ఇండస్ట్రీకి వచ్చి 48 ఏళ్ళు అయ్యింది. రాబిన్‌హుడ్ చేశాక యాక్టర్‌గా నామీద నాకు కాన్ఫిడెన్స్ లెవల్ పెరిగింది. రాబిన్‌హుడ్ చూసాక నేను హీరోగా చేసిన ఎంటర్‌టైనింగ్ సినిమాలు, ఆనాటి రోజులు ఆడియన్స్‌కి గుర్తుకు వస్తాయి. క్యారెక్టర్, పెర్ఫార్మెన్స్ పరంగా సినిమా చాలా ఎంటర్‌టైనింగ్‌గా వుంటుంది. దర్శకుడు వెంకీ అద్భుతంగా రాశాడు, తీశాడు. నేను హీరోగా నటించిన పాత రోజులు మళ్ళీ గుర్తుకు వచ్చాయి. ఈ సినిమా, క్యారెక్టర్ పట్ల చాలా హ్యాపీగా వుంది.

**రాబిన్‌హుడ్‌లో మీకు, నితిన్‌కి మధ్య కెమిస్ట్రీ ఎలా వుంటుంది ?**

ఇందులో ఇండియాలోనే హయ్యస్ట్ సెక్యూరిటీ ఏజెన్సీ నాది. నా ఏజెన్సీలో పని చేయడానికి హీరో వస్తాడు. ఇంత కంటే కథ చెప్పకూడదు(నవ్వుతూ) ఈ కాంబినేషన్‌లో చాలా అద్భుతంగా వుంటుంది. ఇందులో నా టైమింగ్ నితిన్ ఫాలో అవ్వాలి, నితిన్ టైమింగ్ నేను ఫాలో అవ్వాలి. క్యారెక్టర్స్ అలా డిజైన్ చేయబడ్డాయి. మేము ఇద్దరం వెన్నెల కిశోర్‌కి దొరక్కూడదు. సినిమా చూసినప్పుడు భలే గమ్మత్తుగా వుంటుంది. ఇలాంటి ఎంటర్ టైనింగ్ సినిమా చేసి చాలా కాలమైయింది. రాబిన్‌హుడ్ ఆడియన్స్ కి మంచి ఫీస్ట్. జులాయి దగ్గర నుంచి వందకోట్ల దాటిన కమర్షియల్ సినిమాలు చాలా చేశాను. నితిన్ కి రాబిన్‌హుడ్ సినిమాతో స్టేచర్ మారబోతోంది.

**డైరెక్టర్ వెంకీ కుడుముల గురించి?**

వెంకీ కుడుముల చాలా బిగ్ డైరెక్టర్ అవుతారు. ఈ మధ్య కాలంలో వన్ అఫ్ ది బెస్ట్ క్యారెక్టర్ రాబిన్‌హుడ్ లో చేశాను. డైరెక్టర్ వెంకీ స్పెషల్‌గా ఈ క్యారెక్టర్‌ని నా గురించి రాసుకున్నారు. వర్క్ చేస్తున్నప్పుడే చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన సినిమా ఇది. వెంకీ, త్రివిక్రమ్ దగ్గర అసిస్టెంట్‌గా చేశారు. ఆయన లక్షణాలు అన్నీ వచ్చాయి. డైలాగ్‌లో మంచి పంచ్ వుంటుంది. తను కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. జులాయి తర్వాత సన్నాఫ్ సత్యమూర్తి, నాన్నకు ప్రేమతో, శ్రీమంతుడు, ఓ బేబీ, ఎఫ్2 చిత్రాల్లో నా పాత్రలని ఎలా అయితే గుర్తు పెట్టుకున్నారో.. రాబిన్‌హుడ్ లో చేసిన క్యారెక్టర్ కూడా నేను గ్యారెంటీగా గుర్తు పెట్టుకునే క్యారెక్టర్ అవుతుంది.

# 'మహారాణి' సీజన్ 4.. టీజర్ విడుదల

మన ఓటీటీ మాధ్యమాల్లో అత్యంత ప్రేక్షకాదరణ పొందిన వెబ్ సిరీస్‌ల్లో ఒకటి 'మహారాణి'. అందరి మనసుల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న ఈ సిరీస్ నుంచి నాలుగో సీజన్ త్వరలోనే స్ట్రీమింగ్ కానుంది. ప్రముఖ నటి హ్యూమా ఖురేషి ప్రధాన పాత్రలో నటించిన ఈ సిరీస్ సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుండటం మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ 'మహారాణి' సీజన్ 4కు సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. చదువు రాని ఓ గృహిణి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన రాణి భారతి (హ్యూమా ఖురేషి) జీవిత ప్రయాణాన్ని తెలియజేసే సిరీస్ ఇది. ఈ వ్యవస్థలో ఆమెకు ఎదురైన సవాళ్లు, అధికారంలో ఉన్న ఇబ్బందులు, కుట్రలు, రాజకీయ వైరుధ్యాలు ఇందులో మనం చూడొచ్చు. ప్రేక్షకాదరణ పొందిన గత మూడు సీజన్స్ తరహాలోనే నాలుగో సీజన్ కూడా మరింత గ్రిప్పింగ్ ప్రేక్షకులను మెప్పించనుంది. టీజర్‌ను గమనిస్తే ఎంతో ఆసక్తికరంగా ఉంది. ఎలాంటి భయం లేకుండా ఉండే ముఖ్యమంత్రి రాణి భారతిగా హ్యూమా ఖురేషి తన రాష్ట్ర ప్రజలను కాపాడుకోవటానికి ఎంత దూరమైనా వెళ్లే పవర్‌ఫుల్ పాత్రలో అలరించబో తున్నారు. టీజర్ చాలా గ్రిప్పింగ్‌గా ఉంటూ రానున్న సీజన్ 4పై అంచనాలను మరింతగా పెంచుతోంది.



# "నారి" కంటెంట్, పాటలు సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి

ఇటీవల రమణ గోగుల పాడిన 'గుండెలోన ఏదో గట్టి ఇసప్పుడైనదే' పాట యూత్ ఆడియెన్స్‌కు బాగా నచ్చింది. మిలియన్స్ వ్యూస్ సాధిస్తూ సూపర్ హిట్ అయ్యింది. ఈ క్రమంలోనే సింగర్ సునీత పాడిన హవాయి హవాయి హవాయి పాట కూడా ఆకట్టుకుంటోంది . యూత్ కి బాగా నచ్చే విధంగా ఈ సాంగ్ ఉండటం విశేషం. స్కూల్ గర్ల్ నిత్యశ్రీ వీడియోతో సంచలనం క్రియేట్ చేసిన నారి సినిమా ఇంకెన్ని అద్భుతాలు క్రియేట్ చేస్తుందో చూడాలి. ఈ నెల 7 &8 తేదీల్లో నారి సినిమా చూసే కపుల్స్ కోసం టికెట్స్ పై వన్ ఫ్లస్ వన్ ఆఫర్ ప్రకటించారు. 7వ తేదీన, 8వ తేదీన అన్ని షోస్‌కు ఈ ఆఫర్ వర్తించనుంది. అందరూ తమ టికెట్స్ సమీపంలోని థియేటర్లలో మరియు బుక్ మై షో ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు ఆమని, వికాస్ వశిష్ఠ, మౌనిక రెడ్డి, ప్రగతి, సునయన, కేదార్ శంకర్, ప్రమోదినీ, తదితరులు కీలక పాత్రల్లో నటించిన సినిమా "నారి". మహిళల్ని గౌరవించాలి, ఆడిపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి, ఇప్పుడున్న సామాజిక పరిస్థితుల్లో 13-20 ఏళ్ల పిల్లలు ప్రమాదంలో ఉన్నారనే విషయాన్నిచెబుతూ దర్శకుడు సూర్య వంటిపల్లి ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రొడ్యూసర్ శ్రీమతి శశి వంటి పల్లి నిర్మించారు. "నారి" సినిమా మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 7న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.





# 7న రాక్షస

కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం రాక్షస. ఈ చిత్రం మార్చి 7న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ అదేరోజు విడుదలవుతోంది. కంచి కామాక్షి కోల్ కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. వేణు ఉన్ని సంగీతం అందించగా, "కాంతారా", "విరూపాక్ష" లాంటి థ్రిల్లర్స్‌కు సూపర్ హిట్ సంగీతం అందించిన అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి సౌండ్ ట్రాక్స్ , బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అందించారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. తాజాగా ఈ మూవీ టైటిల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. సినిమా కాన్సెప్ట్ ను తెలియజేసేలా సాగిన ఈ పాట అందర్నీ ఆకట్టుకుంటుంది. వేణు ఉన్ని కంపోజ్ చేసిన పాటకు, అజనీష్ లోక్ నాథ్ అందించిన సౌండ్ ట్రాక్స్, బ్యాగ్రౌండ్ స్కోర్ హైలైట్ గా నిలుస్తున్నాయి. "మాయలో మాయకి చిక్కినాక.. దారిలో కానరాక చొచ్చుకెళ్లాక.. రూపమే అదృశ్యం అయ్యాక.. నా నీడే వెచ్చగా తగిలాక.. వెళ్లే దారిలో..తిరిగే సుడిగుండంలా మొత్తం అంతా మాయే.. కలయో నిజమో అసలేమీ తెలియదే.. భయంతో గట్టిగా పిలిచే నువ్వెవరే..రా రా రాక్షస" అంటూ సాగిన పాటకు ప్రేమ్ బి ఎస్ అర్థవంతమైన లిరిక్స్ ను అందించగా, సాయి చరణ్ వాయిస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ట్రైలరే ఇలా ఉంటే సినిమా ఇంకెంత అద్భుతంగా ఉంటుందో



కోలీవుడ్ ఇండస్ట్రీలో మ్యూజిక్ డైరెక్టర్‌గా, నటుడిగా, నిర్మాతగా రాణిస్తున్న యంగ్ హీరో జీవీ ప్రకాష్ కుమార్. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన తాజాగా "కింగ్స్టన్" మూవీతో థియేటర్లలోకి రావడానికి సిద్ధమవుతున్నారు. ఫస్ట్ సీ అడ్వెంచర్ ఫ్యాంటసీ మూవీగా రూపొందుతున్న ఈ మూవీలో 'బ్యాచిలర్' తరువాత మరోసారి దివ్యభారతి, జీవీ ప్రకాష్ జంటగా కనిపించబోతున్నారు. ఈ మూవీకి కమల్ ప్రకాష్ దర్శకత్వం వహించగా, జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్ గా, నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి రిలీజ్ అయిన ట్రైలర్ సినిమా అంచనాలను అమాంతం పెంచింది. తమిళ, తెలుగు భాషల్లో మార్చ్ 7న రిలీజ్ చేయబోతున్నారు. గంగ ఎంటర్‌టైన్ మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి తెలుగులో సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో "కింగ్స్టన్" ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించారు. ఈ వేడుకకు హీరో నితిన్, డైరెక్టర్ వెంకీ కుడుముల, మరో డైరెక్టర్ వెంకీ అట్లూరి, మైత్రి మూవీ మేకర్స్ రవిశంకర్ గెస్ట్ లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో నితిన్ మాట్లాడుతూ 'కింగ్‌స్టన్' ట్రైలర్ స్టన్నింగ్ గా ఉంది. విజువల్స్ ఫెంటాస్టిక్ గా ఉన్నాయి. ఇలాంటి స్పెక్టాకులర్ విజువల్స్ అందించినందుకు డైరెక్టర్ కమల్ కు అభినందనలు. ట్రైలరే ఇలా ఉంటే, ఇంకా సినిమా ఎలా ఉంటుందో అనే ఆతృత పెరిగింది. నేను ఈ మూవీ కోసం ఈగర్ గా వెయిట్ చేస్తున్నాను. 'కింగ్‌స్టన్' మూవీ మార్చ్ 7న రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా ఖచ్చితంగా ప్రేక్షకులకు విజువల్ ఫీస్ట్ ఇస్తుందని నమ్ముతున్నాను. ఇది ఫస్ట్ సీ ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్. సినిమా ఖచ్చితంగా బాగుండాలని, బాగా ఆడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దివ్య మీరు తెలుగు చాలా బాగా మాట్లాడారు. మీలాంటి అమ్మాయిలు క్యూట్ క్యూట్ గా అలాంటి తప్పులు చేస్తే మాలాంటి అబ్బాయిలకి బాగా నచ్చుతుంది. మీ ఎఫర్ట్స్ కి మెచ్చుకోవాలి. నాకు బాగా క్లోజ్, ఫ్యామిలీ ఫ్రెండ్ అయిన మహేశ్వర్ రెడ్డి ఈ మూవీని తీసుకున్నారు. ఈ సినిమా మంచి హిట్ అయ్యి, ఆయనకు బాగా డబ్బులు రావాలని కోరుకుంటున్నాను.

# మ్యాజికల్ ఎంటర్‌టైనర్ 'టుక్ టుక్'



వైవిధ్యమైన సినిమాలకు, న్యూ కాన్సెప్ట్‌లకు, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలకు తెలుగులో ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అలాంటి చిత్రాలను చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా అఖండ విజయాన్ని అందిస్తుంటారు మన తెలుగు ప్రేక్షకులు. ఇప్పుడు ఈ కోవలోనే ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'టుక్ టుక్'. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు మేకర్స్. మంగళవారం ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సందర్భంగా శాన్వీ మేఘన మాట్లాడుతూ '' పుష్పక విమానం తరువాత నేను చేసిన ఆటో ఎంటర్‌టైనర్ టుక్ టుక్. టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ఈ సినిమాలో సూపర్ నేచురల్, మ్యాజికల్ పవర్ ఎలిమెంట్స్ ఉన్నాయి. ఈ సినిమాలో ఉన్న చాలా సర్‌ప్రైజెస్ ఎంజాయ్ చేయడానికి అందరూ ఈ సినిమాను థియేటర్‌లో చూడాలి" అన్నారు. రోషన్ మాట్లాడుతూ ''టీజర్ అందరికి నచ్చిందని అనుకుంటున్నాను. ముగ్గురు యువకుల ప్రయాణం. వాళ్ల జీవితంలో వచ్చిన మ్యాజికల్ ఎలిమెంట్స్‌ను ఎలా ఫేస్ చేశాడో ఈ సినిమా చూసి తెలుసుకోవాలి. తప్పకుండా ఈ సినిమా అందరి హృదయాలకు హత్తుకుంటుందనే నమ్మకం ఉంది' అన్నారు.

# మార్చి 7న 'రా రాజా'ని సక్సెస్ చేయాలి



మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది మామూలు సాహసం కాదు. ఆర్టిస్టుల్ని చూపించకుండా కేవలం కథ, కథనాల మీదే నడిచే సినిమా ఇది. శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. ఇలాంటి అద్భుతమైన ప్రయోగం చేసి మెప్పించేందుకు రెడీ అయింది 'రా రాజా' టీం. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని మార్చి 7న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో.. దర్శకుడు బి. శివ ప్రసాద్ మాట్లాడుతూ .. 'నిర్మాతగా సినిమాలు చేస్తున్న టైంలో నా మైండ్‌లోకి వచ్చిన పాయింట్‌ను కథగా మార్చాను. అలా అనుకోకుండానే నేను దర్శకుడిగా మారిపోయాను. ఈ సినిమా చాలా బాగా వచ్చింది. ఇప్పటి వరకు చూసిన వారంతా మెచ్చుకున్నారు. ఈ చిత్రం మార్చి 7న రాబోతోంది.అందరూ చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

# 'కాట్టలన్' ఫస్ట్ లుక్ రిలీజ్



పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ "మార్కో" విజయం తర్వాత క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షెరీఫ్ మొహమ్మద్ నిర్మించిన న్యూ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. ఆంటోనీ వర్గీస్ (పెపె) నటించిన ఈ చిత్రం వైలెన్స్ తో నిండిన మరో ఇంటెన్స్ థ్రిల్లర్ అని పోస్టర్ సూచిస్తుంది. వర్షం కురుస్తుండగా, పడిపోయిన శవాలు, ఏనుగు దంతాల మధ్య పెపే నిలబడి ఉన్నట్లు పోస్టర్‌లో కనిపిస్తోంది. ఈ చిత్రానికి పాల్ జార్జ్ దర్శకత్వం వహించారు. పాన్-ఇండియన్ చిత్రం "మార్కో" మాదిరిగానే కాట్టలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ హై హ్యాలిటీ విజువల్స్‌ను అందిస్తుంది. తొలి చిత్రంతోనే ఆకట్టుకున్న క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, దాని రెండవ చిత్రం కోసం భారీ అంచనాలను పెంచుతుంది. పోస్టర్ ఫాంట్ డిజైన్ కూడా ఆకట్టుకుంటుంది. గొడ్డలి, దంతాల వెనుక దాగి ఉన్న టైటిల్ ఫాంట్, సినీ అభిమానులు డీకోడ్ చేయడానికి అనేక అంశాలను కలిగి ఉంది. జైలర్, లియో, జవాన్, కూలి వంటి సినిమాలకు టైటిల్ డిజైన్లపై పనిచేసిన ఐడెంట్ ల్యాబ్స్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది.

# స్ట్రీమింగ్‌కి రెడీ అయిన 'హోం టౌన్' వెబ్ సిరీస్



ఆహా సబ్ స్క్రైబర్స్ కోసం వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హోంటౌన్. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సైరమ్, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి హోం టౌన్ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. హోం టౌన్ వెబ్ సిరీస్ లో ప్రసాద్ పాత్రలో రాజీవ్ కనకాల తన పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనున్నారు. ఈ వెబ్ సిరీస్ ను నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఈ సిరీస్‌కు సినిమాటోగ్రాఫర్‌గా దేవ్ దీప్ గాంధీ కుండు పనిచేయగా.. సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందించారు.

# మన చిన్న సాయం చిన్నారులకు పెద్ద సంతోషాన్ని ఇస్తుంది



మార్చి5 వరలక్ష్మీ శరత్ కుమార్ బర్త్ డే. ఈ సందర్భంగా కుటుంబంతో కలసి హైదరాబాద్‌లోని లెప్రా సొసైటీ ఆర్ఫా నేజ్‌కి వెళ్లి చిన్నారులతో సమయాన్ని గడిపి, వారికి గిఫ్ట్స్ అందించారు. అనంతరం భర్త నికోలయ్ సచ్‌దేవ్‌తో కలసి ఆర్ఫనేజ్‌కి డొనేషన్ అందజేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ వరలక్ష్మీశరత్‌కుమార్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నా ప్రతి బర్త్ డేకి నావంతు సాయంగా సోషల్ సర్విస్ చేస్తాను. చెన్నై నుంచి మొత్తంగా హైదరాబాద్ షిఫ్ట్ అయ్యాను కాబట్టి ఈసారి హైదరాబాద్ లో ఏదైనా మంచి కార్యక్రమం చేయాలని అనుకున్నాను. ఈ ఆర్ఫనేజ్ లో చాలామంది ఆడబిడ్డలు వున్నారు. ఈ బ్రాంచ్ లో 62 మంది చిన్నారులు వున్నారు. వాళ్ళ కోసం మన తరపున చిన్న సాయం చేయొచ్చు. చాలా మందికి ఈ ఆర్ఫనేజ్ గురించి తెలీదు. సెలబ్రిటీ వస్తే ఆర్ఫనేజ్‌కి ఒక గుర్తింపు వస్తుందని ఆశ, దీని గురించి జనాలుకి తెలుస్తుందనే మంచి ఉద్దేశంతో వచ్చిన మీడియా వారికి ధన్యవాదాలు. మీడియా సపోర్ట్ వలన ఈ ఆర్ఫనేజ్ గురించి జనాలకు తెలుస్తుంది. దయచేసి అందరూ హెల్పింగ్ హ్యాండ్స్ అందించండి. గౌతంకి థాంక్ యూ. ఆయన ప్రతిసారి చాలా సపోర్ట్ ఇస్తారు. మాకు సేవ్ శక్తి అనే ఎన్జీవో వుంది. దానికి సపోర్ట్ చేశారు. మీ అందరికీ కుదిరినప్పుడు వచ్చి ఈ చిన్నారులని కలవండి. హెల్ప్ చేయండి. రేపు నా బర్త్ డే. ఈ చిన్నారులతో కలవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మా వంతుగా ఒక డొనేషన్ ఇచ్చాం. ఇది చిన్నదే. అయితే ఈ చిన్న సాయం కూడా వారికి పెద్ద సంతోషాన్ని ఇస్తుంది. అందరూ కలసి ఈ చిన్నారులకు హెల్ప్ చేయండి. థాంక్ యూ'అన్నారు.

# ఆస్కార్ 2025లో తళుక్కుమన్న 'ఎం4ఎం'



'ఎం4ఎం' మూవీ హీరోయిన్ జో శర్మకు అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల వేడుకలో పాల్గొనే అరుదైన అవకాశం లభించింది. ఈ అద్భుతమైన వేడుకలో భాగ మవ్వడం ఎంతో ఆనందంగా ఉందని, ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాత హాలీవుడ్ పాప్ సింగర్, నటి అరియానా గ్రాండేను దగ్గరగా చూడటం అద్భుతమైన అనుభూతి అని జో శర్మ తన ఆస్కార్ అనుభవాలను వ్యక్తపరిచారు. "ఈ కలర్‌ఫుల్ ఈవెంట్‌ను సమీపంగా వీక్షించడం ఎంతో మధుర మైన అనుభూతి" అని జో శర్మ చెప్పుకొచ్చారు. అదేవిధంగా, ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'ఎం4ఎం' సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుం దని ప్రకటించారు. మోహన్ వడ్లపట్ల దర్శకత్వం వహించిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో విడుదలకు సిద్ధమైంది.

# '8 వసంతాలు'

## లవ్ మెలోడీ ' రిలీజ్



పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్-సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ 'అందమా అందమా'ను విడుదల చేసి మ్యూజిక్ జర్నీ ప్రారంభించారు. సోల్ ఫుల్ నెంబర్స్‌కి పాపులరైన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఒక అందమైన లవ్ మెలోడీని స్వరపరిచారు, ఇది ఒక యువకుడి మనసుని దోచుకున్న అమ్మాయి పట్ల అతని అనురాగాన్ని ప్రజెంట్ చేస్తోంది. విన్నవెంటనే కనెక్ట్ అయ్యే ఈ పాట ఆడియన్స్ ని కట్టిపడేసింది. మెలోడిక్ అకౌస్టిక్ గిటార్ సోల్ ఫుల్ టచ్ తీసుకొచ్చింది. ప్రతి వాయిద్యం లవ్ ఎమోషన్ డెప్త్ ప్రజెంట్ చేస్తోంది. వనమాలి రాసిన సాహిత్యం కవితాత్మకంగా వుంది. హేషమ్ అబ్దుల్ వహాబ్, ఆవాని మల్హార్‌తో కలసి మెస్మరైజింగ్‌గా ఈ పాటని ఆలపించారు. హను రెడ్డి, అనంతిక బ్యూటీఫుల్ కెమిస్ట్రీ షేర్ చేసుకున్నారు. విజువల్స్ పాటలానే ఆకట్టుకు న్నాయి. నవీన్ యెర్నేని,వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**